# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com ఎడిటర్:బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శుక్రవారం 18-8-2023 RNI No.52865/93·Postal No.HQ/SD/258/2021-2023 సంపుటి:30 సంచిక:13 పేజీలు:6 వెల:రూ.1/-


# దీపంలాంటి కేసీఆర్ ఉండగా.. పాపంలాంటి బీజేపీ.. శాపంలాంటి కాంగ్రెస్ ఎందుకు? : మంత్రి హరీశ్‌రావు



హైదరాబాద్, ఆగష్టు 17: బీజేపీ మోటార్లకు మీటర్లు పెట్టాలంటోందని, కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు వ్యవసాయానికి మూడు గంటల కరెంటు సరిపోతుందని అంటున్నారని మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. సీఎం కేసీఆర్ మాత్రం మూడు పంటలు సాగు చేయాలంటున్నారని, ఎవరు కావాలో ప్రజలే నిర్ణయించుకోవాలన్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు హరీశ్‌రావు ప్రారంభోత్సవం, భూమిపూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి మంచి పనులు చేశారన్నారు. ఇబ్రహీంపట్నంపై తనకు ప్రత్యేక ప్రేమ ఉందని, అందుకే అభివృద్ధి చేశారన్నారు. తొమ్మిదేళ్లలో సీఎం కేసీఆర్ అనేక కార్యక్రమాలను తీసుకొచ్చి విజయవంతంగా అమలు చేస్తున్నారన్నారు.

## తల్లుల కోసం న్యూట్రిషన్ కిట్లు..

తల్లులు బలంగా ఉండాలని న్యూట్రిషన్ కిట్స్ తీసుకువచ్చాం. నాడు ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీలు 30శాతం అయితే.. నేడు 72.8 శాతం జరుగుతున్నాయి. బిడ్డ కడుపులో పడ్డప్పటి నుంచి న్యూట్రిషన్ కిట్స్, బిడ్డ పుడితే కేసీఆర్ కిట్స్ ఇస్తున్నామన్నారు. మహిళల సమగ్ర ఆరోగ్య సంరక్షణ కోసం సీఎం కేసీఆర్ ఆరోగ్య మహిళ కార్యక్రమం ప్రారంభించారన్నారు. రాష్ట్రంలో 200 క్లినిక్స్ ఏర్పాటు చేసి, ప్రతి మంగళవారం మహిళల కోసమే పరీక్షలు, మందులు, చికిత్స అందిస్తున్నారని చెప్పారు. తల్లికి పాలు, కోడిగుడ్డుతో భోజనం పెట్టే ఆరోగ్య లక్ష్మి, ఉచితంగా గర్భిణులను ఆసుపత్రికి తీసుకువెళ్లే అమ్మ ఒడి వాహనాలు ప్రారంభించినట్లు చెప్పారు. మహిళలకు తాగునీటి కష్టాలు లేకుండా చేశారన్నారు. నాడు నీళ్ల కోసం కొట్లాట, కనీళ్ల తండాట్లలే నన్నారు. అలాగే వడ్డీ లేని రుణాలు, అభయహస్తం, బ్యాంకు లింకేజీ పెంచినట్లు చెప్పారు. వీఏవోలను నాటి ప్రభుత్వాలు గుర్తించలేదన్నారు. రెన్యువల్ ఆటోమేటిక్ చేయాలని, ఇన్సూరెన్స్ చేయాలని, వేతనం పెంచాలనే కోరికలను వారంలో పరిష్కరిస్తామన్నారు. వీరితో పాటు ఆర్పీల సమస్యలను సీఎం కేసీఆర్ పరిష్కరించాలని ఆదేశించారని, వారంలో ఉత్తర్వులు ఇస్తామన్నారు.

## ఇంటి యజమానురాలి పేరిటే గృహలక్ష్మి..

ప్రతి పేదింటి ఆడబిడ్డ పెళ్లికి రూ.లక్ష సీఎం కేసీఆర్ ఇస్తున్నారని, ఆ చెక్కులను తల్లికి ఇవ్వాలని సీఎం ఆదేశించారని హరీశ్‌రావు తెలిపారు. గృహలక్ష్మి ద్వారా ఇచ్చే డబ్బులు ఇంటి యజమానురాలిపైనే ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. ఏ కార్యక్రమం చేసిన సీఎం మహిళలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. మహిళలకు రూపాయి ఇస్తే ఇంటికి సద్వినియోగం చేస్తారని సీఎంకు నమ్మకం ఉందన్నారు. గతంలో రూ.200 ఉన్న పింఛన్‌ను ప్రస్తుతం రూ.2వేలకు పెంచారని, కల్యాణలక్ష్మి పథకంలో రూ.75వేల నుంచి రూ.లక్షకు పెంచిన విషయాన్ని గుర్తు చేశారు. రైతుల పంట రుణాలను మాఫీ చేస్తామని చెప్పి.. చేసి చూపించారన్నారు. కొందరు ఎన్నికల రాగానే అన్ని ఇస్తామంటున్నారని, ఓడ దాటే దాక ఓడ మల్లన్న.. ఓడ దాటాక బోడి మల్లన్న అన్నట్టు ప్రతిపక్షాలు చేస్తాయన్నారు.

## బెంగళూరులో నాలుగు గంటలే కరెంటు..

కాంగ్రెస్ కర్ణాటకలో గెలిచారని, అక్కడ రైతులకు 8 గంటల కరెంటు రావడం లేదని.. బెంగళూరులో నాలుగు గంటలే ఇస్తున్నారన్నారు. పరిశ్రమలకు కరెంటు కోత ఉందని, కాంగ్రెస్ పాలిత కర్ణాటకలో కరెంట్ పరిస్థితి అలా ఉంటే.. ఇక్కడి కాంగ్రెస్ లీడర్ రేవంత్ రెడ్డి రైతులకు మూడు గంటల కరెంటు చాలు అంటున్నాడని, మూడు గంటలు ఇస్తే.. మూడు ఎకరాలు పారుతాయని రేవంత్‌రెడ్డి అంటున్నాడని, బీజేపీ వాళ్లు బావులకాడ మీటర్లకు మోటార్లు పెట్టాలంటున్నారన్నారు. సీఎం కేసీఆర్ మాత్రం మూడు పంటలు సాగు చేయాలంటున్నారన్నారు. ఎవరు కావాలో ప్రజలే ఆలోచించుకోవాలని, రైతుల పాలిట నల్ల చట్టాలు తెచ్చి బీజేపీ పాపంగా మారితే.. మూడు గంటల కాంగ్రెస్ వాళ్లు శాపంగా మారన్నారు. దీపంలాంటి కేసీఆర్ ఉండగా.. పాపంలాంటి బీజేపీ.. శాపంలాంటి కాంగ్రెస్ ఎందుకు? అంటూ మంత్రి హరీశ్‌రావు ప్రశ్నించారు.

# మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయికి గవర్నర్ డా.తమిళిసై ఘనంగా నివాళి



హైదరాబాద్ ఆగష్టు 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి వర్ధంతి సందర్భంగా రాష్ట్ర గవర్నర్ డా. తమిళిసై సౌందరరాజన్, రాజ్‌భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంగార్భంగా ప్రధానిగా,విదేశాంగ మంత్రిగా గాందేయవాదిగా అటల్ బిహారీ వాజ్‌పేయి దేశానికి చేసిన సేవలను గవర్నర్ మననం చేసుకున్నారు.

# జూనియర్ కాలేజీల్లో మొదటి సంవత్సరం ప్రవేశ గడువు పొడిగింపు

హైదరాబాద్ ఆగష్టు 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ) : రాష్ట్రంలోని జూనియర్ కాలేజీల్లో మొదటి సంవత్సరం ప్రవేశ గడువును ఇంటర్ బోర్డు మరోసారి పొడిగించింది. షెడ్యూల్ ప్రకారం ఫస్టియర్ ప్రవేశాల గడువు ఆగస్టు 16తో ముగిసింది. అయితే ఇంకా చేరని వారికోసం గడువును ఈ నెల 31 వరకు పొడిగిస్తున్నట్లు ఇంటర్ బోర్డు వెల్లడించింది. అయితే ప్రైవేటు కళాశాలల్లో చేరేవారు ఆలస్య రుసుం కింద రూ.750 చెల్లించాలని, ప్రభుత్వ, ప్రభుత్వరంగ సంస్థల కాలేజీల్లో చేరేవారు మాత్రం ఎలాంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదని పేర్కొంది. ఇప్పటివరకు ప్రవేశాలు పొందని వారంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించింది.

# నడి సముద్రంలో గుండెపోటుకు గురైన చైనా దేశీయుడిని రక్షించిన భారతీయ తీర రక్షణ దళం

న్యూఢిల్లీ, ఆగష్టు 17:నడి సముద్రంలో గుండెపోటుకు గురైన చైనా జాతీయుడికి వైద్య సాయం అందించి, అతని ప్రాణాలను భారతీయ తీర రక్షణ దళం నిలబెట్టింది. ఈ నెల 16-17 తేదీల అర్ధరాత్రి సమయంలో ఈ ఘటన జరిగింది. అరేబియా సముద్రంలో, ముంబై తీరానికి 200 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఎంవీ డాంగ్ ఫాంగ్ కాన్ టాన్ నంబర్ 2 అనే పరిశోధన నౌకలో చైనా జాతీయుడు హఠాత్తుగా అస్వస్థతతకు గురయ్యాడు. వాతావరణం అనుకూలంగా లేకపోయినా, ఆ చిమ్మచీకటి సమయంలోనే భారతీయ తీర రక్షణ దళం బాధితుడి కోసం రంగంలోకి దిగింది.

చైనా నుంచి యుఏఈకి వెళుతున్న పరిశోధన నౌకలో ఉన్న సిబ్బందిలో, యిన్ వీగ్యాంగ్ అనే వ్యక్తికి గుండెపోటు వచ్చిందని, తక్షణ వైద్య సహాయం అవసరమని ముంబైలోని 'మారిటైమ్ రెస్క్యూ కో-ఆర్డినేషన్ సెంటర్'కు సమాచారం అందింది. భారతీయ సిబ్బంది వెంటనే ఆ నౌకలోని సిబ్బందితో మాట్లాడారు, అవసరమైన టెలిమెడిసిన్ సలహాలు అందించారు.రోగి అత్యవసర పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని, తదుపరి వైద్య సేవలను భారతీయ తీర రక్షణ దళం ప్రారంభించింది. రోగిని సీజీ ఏఎల్‌హెచ్ ఎంకే-ఎఎఎ ద్వారా ఆకాశమార్గాన తరలించింది, ఆ సమయంలోనే ప్రథమ చికిత్స అందించింది. తదుపరి వైద్య నిర్వహణ కోసం అతనిని నౌకలోని ప్రతినిధికి అప్పగించింది.

చీకటి సమయంలోనూ వేగంగా ఆపరేషన్ చేపట్టిన సీజీ ఏఎల్‌హెచ్, సీజీఏఎస్ డామన్, ఒక విదేశీ పౌరుడి ప్రాణాలను కాపాడాయి. ఈ సంఘటన, "మేం రక్షిస్తాం" అనే భారతీయ తీర రక్షణ దళం నిబద్ధతను మరోమారు చాటి చెప్పింది.

# మోడీ పథకాలకు కేసీఆరే ఆదర్శం..

హైదరాబాద్, ఆగష్టు 17:తెలంగాణలో కేసీఆర్ తీసుకువచ్చిన పథకాలను మోడీ సర్కార్ కాపీ కొడుతుందని తెలంగాణ ఫుడ్స్ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్ ఎద్దేవా చేశారు. అసలు మోడీ సర్కార్ కు సొంతంగా ఆలోచించే శక్తి లేదని రాష్ట్రాల్లో అమలవుతున్న పథకాలకు పేర్లు మార్చి కేంద్రంలో అమలు చేస్తున్నారని దుయ్యబట్టారు. తెలంగాణలో రైతులకు పెట్టుబడి సాయంగా రైతుబంధును కేసీఆర్ తీసుకువస్తే.. కేంద్రంలో కిసాన్ సమ్మాన్ యోజన అని తీసుకువచ్చారని వివరించారు. అంతేకాకుండా ఇంటింటికి తాగునీరు సరఫరా చేయడానికి మిషన్ భగీరథ పథకాన్ని విజయవంతం పూర్తిచేస్తే దాన్ని ఆదర్శంగా తీసుకుని కేంద్రంలోని బీజేపీ సర్కార్ హర్ ఘర్ జల్ అని ముందుకు వచ్చిందన్నారు.

ఇప్పుడు రాష్ట్రంలో అన్ని వర్గాల వారి అభ్యున్నతికి ఆర్థిక తోడ్పాటు అందించడానికి దళిత బంధు, బీసీ ఆర్థిక సాయం, మైనార్టీలకు సాయం చేస్తే దాన్ని కాపీ కొట్టిన మోడీ ఇప్పుడు పీఎం విశ్వకర్మ అంటున్నారని తెలిపారు. దేశానికి కేసీఆర్ లాంటి నాయకుడు కావాలనడానికి ఇదే నిదర్శనమన్నారు. తెలంగాణ ఏర్పాటైన 9ఏళ్లలో ఎంతో అభివృద్ధి జరిగిందని తెలిపారు.

# మూసీ పరిధిలోని పేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు: మంత్రి కేటీఆర్

హైదరాబాద్, ఆగష్టు 17: జీహెచ్ఎంసీ పరిధిలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ గురువారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా హైదరాబాద్ అభివృద్ధి అంశాలపై ఎమ్మెల్యేలతో కేటీఆర్ చర్చించారు. మూసీ పరిధిలోని పేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలని నిర్ణయించారు.మూసీ పరిధిలో ఆక్రమణలు తొలగించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఆక్రమణల తొలగింపులో ఇండ్లు కోల్పోయిన వారికి ప్రభుత్వం నిర్మించి ఇస్తున్న డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయించాలని ఎమ్మెల్యేలు ఏకగ్రీవంగా మంత్రికి వినతిపత్రం సమర్పించారు. సుమారు 10 వేల ఇండ్లను కేటాయించాలని ప్రజాప్రతినిధులు ప్రతిపాదించారు. ఈ క్రమంలో మూసీలో ఆక్రమణలు తొలగించాక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. ఇప్పటికే మూసీ ప్రాజెక్టు అభివృద్ధి పనులపై ప్రాథమిక విచారణ పూర్తయింది.

# ధరలు పెంచుడేమో బీజేపీ పని.. పేదలకు నిధులు పంచుడేమో కేసీఆర్ పని : మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్, ఆగష్టు 17:కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వంపై రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ధరలు పెంచుడేమో బీజేపీ పని.. పేదలకు నిధులు పంచుడేమో కేసీఆర్ పని అని హరీశ్‌రావు పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో 30 పడకల ఆస్పత్రిని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో కలిసి మంత్రి హరీశ్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో హరీశ్‌రావు ప్రసంగించారు.

సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం ఆరోగ్య తెలంగాణగా మారిందని హరీశ్‌రావు పేర్కొన్నారు. నాడు సర్కార్ దవాఖానాల్లో మందులు దొరకని పరిస్థితి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన కొత్తలో రాష్ట్రంలో 17 వేల పడకల ఉంటే.. ఈ రోజు 50 వేల పడకలు ఉన్నాయి. కేసీఆర్ మూడంతలు పెంచాడు. నాడు వైద్యాన్ని గాలికి వదిలేశారు. సీఎం కేసీఆర్ వైద్యం, విద్య ప్రతి ఒక్కరికి అందించాలనే సంకల్పంతో ఉన్నారు. సబిత నేతృత్వంలో విద్యా రంగాన్ని బలోపేతం చేస్తున్నాం. మన ఊరు ? మన బడి ప్రారంభించుకున్నాం. అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టాం అని మంత్రి తెలిపారు.

నాడు తెలంగాణలో మూడు మెడికల్ కాలేజీలు ఉండే.. ఉస్మానియా, గాంధీ, వరంగల్‌లో ఎంజీఎం అని హరీశ్‌రావు గుర్తు చేశారు. ఇవాళ కేసీఆర్ నాయకత్వంలో 33 జిల్లాలకు 33 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు వస్తున్నాయి. మహేశ్వరం నియోజకవర్గానికి మెడికల్ కాలేజీ మంజూరు చేశాం. ఎన్నికలు రాగానే ఢిల్లీలో టికెట్ ఫైనల్ కాగానే మన వద్దకు కొందరు వస్తారు.

ఎన్నికలు ఉన్నప్పుడు వచ్చే నాయకులు కొందరైతే.. ఎల్లవేళలా ప్రజల మధ్య ఉండే నాయకురాలు సబిత ఇంద్రారెడ్డి. ఓట్లు ఉన్నా లేకపోయినా నిత్యం ప్రజల మధ్య ఉంటుంది. నిరంతరం ప్రజల గురించి ఆలోచిస్తుంటారు. సబితా ఇంద్రారెడ్డి చొరవతో మహేశ్వరం నియోజకవర్గంలో 550 పడకల ఆస్పత్రి వస్తుంది. పెద్ద పెద్ద సర్జరీల నుంచి చిన్న చిన్న ఆపరేషన్ల దాకా ఇక్కడ జరుగుతాయి. అలాంటి మెడికల్ కాలేజీ వచ్చింది. వారం పది రోజుల్లో మెడికల్ కాలేజీకి శంకుస్థాపన చేయబోతున్నాం. నాగిరెడ్డిపేట వద్ద ఐటీ టవర్ తీసుకొచ్చేందుకు యత్నిస్తాం. కేటీఆర్ దృష్టికి తీసుకెళ్తాం. బైపాస్ రోడ్డు విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లి, త్వరలోనే మంజూరు చేయిస్తామని మంత్రి పేర్కొన్నారు.

## దేశమంతా తెలంగాణ వైపు చూస్తోంది..

భారతదేశం అంతా మన దిక్కు చూస్తోంది అని హరీశ్‌రావు తెలిపారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువులు మంచిగా చేసుకున్నాం. కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని కాపీ కొట్టింది. రైతుబంధును అమలు చేస్తే.. దాన్ని నకలు కొట్టి పీఎం కిసాన్ సమ్మన్ యోజన అని పెట్టుకున్నారు. మిషన్ భగీరథను కాపీ కొట్టి.. హర్ ఘర్ కో జల్ అని పెట్టి దేశమంతా అమలు చేస్తున్నారు.

ఇవాళ దేశమంతా తెలంగాణ వైపు చూస్తోంది. తెలంగాణ ఆచరిస్తుంది.. దేశం మొత్తం అనుసరిస్తది అని ఈ ప్రాంతానికి గొప్ప పేరు తెచ్చింది కేవలం కేసీఆర్ మాత్రమే అని మంత్రి స్పష్టం చేశారు.

### నేటి కందం - నేటికి అందం

కం॥ మూలకముల లోనొకటగు
హీలియమును మొదటగను-మహీ వలయమునన్
మేలుగ కనుగొన్న దినము
నాలోకన ఖగోళ వలయమున అతిమధురముగన్!!

(18-8-1868 హీలియం మొదటిసారి గుంటూరులో కనుగొనబడినది...)



-రాధశ్రీ
సెల్:9494481210

# నేటి నుండి 20వ తేది వరకు యువజన వ్యవహారాల శాఖ ఆధ్వర్యంలో జీ20 కింద వై20 సమ్మిట్

న్యూఢిల్లీ, ఆగష్టు 17:శ్రీ పంకజ్ కుమార్ సింగ్, డైరెక్టర్ (యువజన వ్యవహారాల శాఖ) ,శ్రీ ఎస్. రాజలింగం, జిల్లా మేజిస్ట్రేట్, వారణాసి; వై20 చైర్ అన్మోల్ సోవిట్ ఆగస్ట్ 16న వారణాసిలో జరిగిన వై20 కర్టెన్ రైజర్ లో మీడియాను ఉద్దేశించి ప్రసంగించారు.

డైరెక్టర్ (యువజన వ్యవహారాల శాఖ) శ్రీ పంకజ్ కుమార్ సింగ్ మీడియాతో మాట్లాడుతూ, జీ 20 ప్రెసిడెన్సీ కింద, యువజన వ్యవహారాల శాఖ, యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో 2023 ఆగస్టు 17 నుండి 20 వరకు యూత్ 20 సమ్మిట్-2023ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

వై20 సమ్మిట్‌లో ప్రముఖ నిపుణులు, నిర్ణయాధికారులు, జి20 దేశాలకు చెందిన జాతీయ మరియు అంతర్జాతీయ ప్రతినిధులు, నాలెడ్జ్ భాగస్వాములు (ఐఐఎం రాయ్‌పూర్), విద్యా భాగస్వాములు (విశ్వవిద్యాలయాలు/సంస్థలు) పాల్గొంటారని ఆయన చెప్పారు.

వారణాసిలో జరిగే వై20 సమ్మిట్ జీ 20 దేశాలకు చెందిన లబ్దిదారులు చర్చలు జరిపి, ఖరారు చేసిన వై20 కమ్యూనిక్‌పై సంతకం చేస్తుంది, ఇది గత కొన్ని నెలలుగా జరిగిన చర్చల ఫలితాల ఆధారంగా రూపొందించబడుతుంది.

ఈ వై20 కమ్యూనిక్ ఐదు గుర్తించబడిన ఇతివృత్తాలపై ఉమ్మడి విధానం యొక్క సారాంశాన్ని ప్రతిబింబిస్తుందని మరియు అత్యున్నత స్థాయిలో విధాన నిర్ణయాలు తీసుకునే వారు యువత వాణిని వినేలా చూస్తారని ఆయన అన్నారు.

వై20 సమ్మిట్ లో కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రి శ్రీ అనురాగ్ సింగ్ ఠాకూర్ మరియు కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల సహాయ మంత్రి శ్రీ నిసిత్ ప్రమాణిక్ మరియు శ్రీ. యోగి ఆదిత్యనాథ్, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి పాల్గొంటారు.

జీ 20 దేశాలు, అతిథి దేశాలు మరియు అంతర్జాతీయ సంస్థల నుండి దాదాపు 150 మంది ప్రతినిధులు వై20 యొక్క ఐదు గుర్తించబడిన థీమ్‌ల గురించి చర్చించనున్నారు. పరిశ్రమ 4.0, ఆవిష్కరణ మరియు 21వ శతాబ్దపు నైపుణ్యాలు, శాంతి నిర్మాణం మరియు సయోధ్య: యుద్ధం లేని యుగం, వాతావరణ మార్పులు మరియు విపత్తు రిస్క్ తగ్గింపు: సుస్థిరతని జీవిత శైలి గా మార్చడం, భాగస్వామ్య భవిష్యత్తు: ప్రజాస్వామ్యం మరియు పాలనలో యువత, ఆరోగ్యం, శ్రేయస్సు మరియు క్రీడలు: యువత కోసం ఎజెండా థీమ్‌ల పై చర్చించనున్నారు.

గౌహతిలో వై20 సమ్మిట్ ప్రారంభ సమావేశం, ప్రముఖ విద్యా సంస్థలలో నిర్వహించిన 14 యూత్-20 సంప్రదింపులు, లేహ్, లడఖ్‌లో ప్రీ సమ్మిట్, బ్రెయిన్‌స్టామింగ్ సెషన్‌లు, వై20 చౌపల్స్ మరియు దేశవ్యాప్తంగా నిర్వహించిన వివిధ జన్ భగీదారి ఈవెంట్‌ల ముగింపు కార్యక్రమం ఈ ప్రధాన వై20 సమ్మిట్. ఈ సమ్మిట్ ఇతర వాటాదారులతో సహకారం మరియు నెట్‌వర్కింగ్ కోసం అవకాశాలను అందించడం, యువకుల అభివృద్ధికి దోహదపడటం మరియు ప్రపంచ వేదికపై యూత్ ఎజెండాను చర్చించడం లక్ష్యంగా పెట్టుకుంది. యూత్20 అనేది జీ 20 యొక్క అధికారిక ఎంగేజ్‌మెంట్ గ్రూప్‌లలో ఒకటి. యూత్20 (వై20) ఎంగేజ్‌మెంట్ గ్రూప్, మెరుగైన భవిత కోసం ఆలోచనలపై దేశంలోని యువతను సంప్రదించడానికి మరియు ప్రణాళిక అమలు కోసం ఒక ఎజెండాను రూపొందించడానికి, భారతదేశవ్యాప్తంగా చర్చలు మరియు సంప్రదింపులను నిర్వహించింది. జీ20 ప్రాధాన్యతలపై యువత తమ దృక్కోణాలు మరియు ఆలోచనలను వ్యక్తీకరించడానికి వై20 ఒక వేదికగా నిరూపించబడింది.

# విజయవంతంగా కొనసాగుతోన్న చంద్రయాన్-3 మిషన్

-స్పేస్‌క్రాఫ్ట్ నుంచి సక్సెస్‌ఫుల్‌గా విడిపోయిన విక్రమ్ ల్యాండర్



హైదరాబాద్, ఆగష్టు 17: రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుకు క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్, బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్సీ డీ రాజేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. రాజేశ్వరరావును ప్రభుత్వం ఇటీవల క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్‌కు కలిసి ధన్యవాదాలు తెలిపి.. శాలువాతో సత్కరించారు. క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించినందుకు సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపిన క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్



హైదరాబాద్, ఆగష్టు 17: రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుకు క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్, బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్సీ డీ రాజేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. రాజేశ్వరరావును ప్రభుత్వం ఇటీవల క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్‌కు కలిసి ధన్యవాదాలు తెలిపి.. శాలువాతో సత్కరించారు. క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించినందుకు సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## దోమ కాటు వలన మరణించిన అమ్మాయికి వైద్యం నిర్వహించింది

ములుగు , ఆగష్టు 17: (నేటినిజం ప్రతినిధి): కన్నయ్ గూడెం పి హెచ్ సి, చిన్న బోయినపల్లి సబ్ సెంటర్ పరిధిలోని రాయబంధం గ్రామంలో గత నాలుగు రోజుల క్రితం సోమవారం రోజున సోడి రమేష్ గారి కూతురు 8 సంవత్సరాల వయసు గల అమ్మాయి సోడి అమృత దోమ కాటు వలన మరణించింది అన్న విషయం తెలుసుకున్న జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య గారు, స్థానిక పల్లె దావకాన వైద్యాధికారి డాక్టర్ అనిమిషా మరియు సిబ్బందితో వైద్య శిబిరము నిర్వహించడం జరిగింది మరియుఇన్చార్జి ఏఎంవో దుర్గారావు గారితో సహ తన వైద్య బృందాన్ని వెంటబెట్టుకొని గ్రామంలోని ప్రతి ఇంటి ఇంటిని సందర్శించి, లార్వా పెరుగుదల మరియు ఇంటి చుట్టూ పరిసరాల ను పర్యవేక్షించారు. ఈ క్రమంలో గ్రామంలోని వీధుల వెంట మరియు ఇంటి పరిసరాలలో చాలావరకు గడ్డి మొలిసి ఉండడం, మరియు వీధుల వెంట ఇండ్ల చుట్టూ ప్రక్కల నీరు నిలిచి ఉండడంతో, లార్వా వృద్ధి చెంది దోమలు పుట్టడాన్ని గమనించారు. వెంటనే గ్రామపంచాయతీ సిబ్బందిని పిలిపించి వీధుల వెంట బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. నీరు నిల్వ ఉన్నచోట టీమో పాస్ మందును పిచికారి చేయించారు.మరియు గ్రామంలో సోడి రాజు గారి కూతురు శాంతి 5 సంవత్సరాల పాపా, ఖట పాసిటివ్ ఉండటాన్ని గుర్తించి , రేపు ఉదయం పూట 108 అంబులెన్సు ద్వారా ములుగు జిల్లా ఆసుపత్రికి తీసుకువచ్చి మెరుగైన ట్రీట్మెంట్ పొందాలని ఆదేశిస్తూ ఫ్రూట్స్ తినిపించండని ఖర్చుల కొరకు 500 రూపాయలు పాపకి తండ్రికి అందించారు.

# ప్రపంచ ఆరోగ్య సంస్థ తొలిసారిగా గుజరాత్‌లోని గాంధీనగర్‌లో జీ-20 ఆరోగ్య శాఖల మంత్రుల సమావేశం

న్యూఢిల్లీ, ఆగష్టు 17:గుజరాత్‌లోని గాంధీనగర్‌లో జీ-20 ఆరోగ్య శాఖల మంత్రుల సమావేశంలో భాగంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ తొలిసారిగా సాంప్రదాయ వైద్య విధానంపై నిర్వహిస్తున్న అంతర్జాతీయ సదస్సు ఈరోజు ప్రారంభమైంది. సదస్సును కేంద్ర ఆయుష్ శాఖ మంత్రి శ్రీ సర్బానంద సోనోవాల్, గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ భూపేంద్ర భాయ్ పటేల్, ప్రపంచ ఆరోగ్య సంస్థ, డైరెక్టర్ జనరల్ డాక్టర్ టెడ్రోస్ అధనామ్ ఘెబ్రేయేసస్ తో కలిసి కేంద్ర ఆరోగ్య , కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ ప్రారంభించారు. ఆగస్టు 17 నుంచి 19 వరకు సదస్సు జరుగుతుంది. ప్రారంభ కార్యక్రమంలో ఆయుష్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ ముంజ్‌పరా మహేంద్రభాయ్ కాలుభాయ్, గుజరాత్ ఆరోగ్య మంత్రి శ్రీ రుషికేష్ పటేల్, భూటాన్ ఆరోగ్య మంత్రి శ్రీమతి లోన్‌పో దాషో డెచెన్ వాంగ్మో, బొలీవియా సంప్రదాయ వైద్యం జాతీయ డైరెక్టర్ శ్రీమతి వివియన్ టి. కమాచి హినో జోసా కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన డాక్టర్ మాండవీయ ప్రాచీన జ్ఞానం, ఆధునిక విజ్ఞాన శాస్త్రాన్ని మేళవించి 'ఒకే భూమి, ఒకే కుటుంబం, ఒక భవిష్యత్తు' అనే విధానం అమలు చేస్తూ ఆరోగ్య సంబంధిత సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు సమిష్టి కృషి జరగాలన్నారు. గుజరాత్ లో జరుగుతున్న అంతర్జాతీయ సదస్సు లక్ష్య సాధనకు ఉపకరిస్తుందన్నారు. జీ-20 ఆరోగ్య శాఖల మంత్రుల సమావేశంలో భాగంగా ఏర్పాటైన సదస్సును ఆయుష్ మంత్రిత్వ శాఖ సహకారంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్వహిస్తోంది.

"అందరికీ ఆరోగ్యం మరియు శ్రేయస్సు వైపు" అనే ఇతివృత్తంతో ఆగస్టు 17 నుంచి 18 వరకు జరిగే రెండు రోజుల శిఖరాగ్ర సమావేశం, ఒత్తిడితో కూడిన ఆరోగ్య సవాళ్లను పరిష్కరించడం, ప్రపంచ ఆరోగ్యం, స్థిరమైన అభివృద్ధి సాధించడంలో సాంప్రదాయ వైద్య విధానం పాత్ర,సమగ్ర వైద్య విధానాల పాత్రను చర్చిస్తుంది.

సదస్సులో మాట్లాడిన డాక్టర్ మాండవీయ 'సాంప్రదాయ, పరిపూర్ణమైన వైద్య రంగం అభివృద్ధికి సంబంధించి అంతర్జాతీయ సదస్సులో ఆలోచనల మార్పిడి, సహకారం, అంతర్జాతీయ భాగస్వామ్యం తదితర అంశాలపై చర్చలు జరుగుతాయి. శతాబ్దాలుగా, సాంప్రదాయ పరిపూరకరమైన వైద్యం వ్యక్తిగత, సమాజ ఆరోగ్యాన్ని ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషించింది. ఆధునిక కాలంలో కూడా సహజ, మూలికా ఆధారిత ఔషదాలు, సౌందర్య సాధనాల వినియోగం సాంప్రదాయ వైద్యం పద్ధతుల యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తుంది" అని అన్నారు.

సదస్సులో పాల్గొంటున్న ప్రతినిధులను ఆహ్వానించిన డాక్టర్ మాండవీయ " జాతిపిత మహాత్మా గాంధీ పేరును కలిగి ఉన్న గాంధీనగర్, ఈ ప్రతిష్టాత్మక శిఖరాగ్ర సమావేశానికి తగిన వేదికగా ఉంది భారతదేశం ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ వంటి దిగ్గజాలు జన్మస్థలం గుజరాత్ ఘనమైన చరిత్ర , సంస్కృతి కలిగి ఉన్న కూడిన గొప్ప భూమి. స్వాతంత్ర్యం తర్వాత జాతీయ సమైక్యత పట్ల సర్దార్ వల్లభాయ్ పటేల్ చూపిన అచంచలమైన స్ఫూర్తి, నిబద్ధత దేశంపై చెరగని ముద్ర వేసింది." అని అన్నారు.

గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో ప్రపంచ ఆరోగ్య సంస్థ నెలకొల్పిన గ్లోబల్ సెంటర్ ఫర్ ట్రెడిషనల్ మెడిసిన్ విజ్ఞాన కేంద్రంగా పనిచేస్తుందని డాక్టర్ మాండవీయ పేర్కొన్నారు. పనిచేస్తుంది, ప్రజలు,ప్రపంచం అభివృద్ధి కోసం ఆధునిక విజ్ఞానం తో పురాతన జ్ఞానాన్ని కేంద్రం ఏకీకృతం చేస్తుందన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకారంతో ప్రపంచవ్యాప్తంగా సాంప్రదాయ ఔషధం అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. శ్రీ సర్బానంద సోనోవాల్ మాట్లాడుతూ "సంప్రదాయ వైద్య విధానంపై మొట్టమొదటి సారిగా ఏర్పాటైన అంతర్జాతీయ సదస్సు ప్రాముఖ్యతను కలిగి ఉంది. ఆరోగ్య సంరక్షణ రంగంలో సరిహద్దులు దాటి ఆరోగ్య రంగం భవిష్యత్తు కోసం దేశాలను ఏకం చేస్తుంది. ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య సంరక్షణలో కొత్త శకానికి నాంది పలుకుతుంది" అని అన్నారు. సాంప్రదాయ ఔషధాలలో సహకారం, ఆవిష్కరణల కోసం అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి సార్వత్రిక ఆరోగ్యలక్ష్యాలను సాధించడంలో సాంప్రదాయ వైద్యాన్ని ఉపయోగించడానికి సదస్సు అవకాశం కల్పిస్తుందని ఆయన చెప్పారు.స్థానిక ప్రజలు, సంప్రదాయ వైద్య విధానాలకు అవినాభావ సంబంధం ఉందని శ్రీ సోనోవాల్ అన్నారు. "సాంస్కృతిక వైవిధ్యాన్ని గౌరవించడం, ప్రజలకు సాధికారత కల్పించడం, దేశ వారసత్వాన్ని ప్రపంచానికి పరిచయం చేయడం ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యం, సంక్షేమం మెరుగుపరచడంలో సంప్రదాయ వైద్యం కీలక పాత్ర పోషిస్తుంది." అని శ్రీ సోనోవాల్ అన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకం కింద సార్వత్రిక ఆరోగ్య రక్షణ మెరుగుపరచడానికి భారతదేశం చేస్తున్న ప్రయత్నాల పట్ల డాక్టర్ టెడ్రోస్ అధనామ్ ఘెబ్రేయేసస్ హర్షం వ్యక్తం చేశారు. సదస్సు ముందు రోజు ఆయన హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్‌ని సందర్శించి ప్రాథమిక ఆరోగ్య సేవల వివరాలు తెలుసుకున్నారు. భారతదేశం అమలు చేస్తున్న టెలిమెడిసిన్ ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. టెలిమెడిసిన్ వల్ల ఆరోగ్య సేవల పరిధి విస్తరించిందని , రోగులకు సమయం మరియు డబ్బు ఆదా అవుతుందని అన్నారు. సాంప్రదాయ ఔషధాలు పర్యావరణం మధ్య ఉన్న సంబంధాన్నిడాక్టర్. ఘెబ్రేయేసస్ వివరించారు. "సాంప్రదాయ వైద్యం మానవాళి అంత పురాతనమైనది, అన్ని దేశాలలోని ప్రజలు తమ జీవితంలో ఏదో ఒక సమయంలో సంప్రదాయ వైద్యం పద్ధతులు ఉపయోగించారు." అని డాక్టర్. ఘెబ్రేయేసస్ వ్యాఖ్యానించారు. జాతీయ ఆరోగ్య వ్యవస్థలో సాంప్రదాయ ఔషధాల వినియోగాన్ని ఏకీకృతంచేయడం, సైన్స్ ద్వారా సాంప్రదాయ ఔషధం శక్తిని బహిర్గతం చేయడానికి గుజరాత్ ప్రకటన అవకాశం కల్పిస్తుందని ఆయన అన్నారు.

వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్ డైరెక్టర్ జనరల్, డాక్టర్ న్గోజీ ఒకోంజో-ఇవేలా ఒక వీడియో సందేశంలో సాంప్రదాయ వైద్యం విరుద్ధం కాదని, ఆధునిక వైద్యానికి అనుబంధమని అన్నారు. . సాంప్రదాయ వైద్యంపై అవగాహనను విస్తృతం చేసేందుకు ఈ సదస్సు దోహదపడుతుందని, సదస్సులో లేవనెత్తిన సమస్యలకు సమిష్టి కృషి ద్వారా పరిష్కార మార్గాలు రూపొందించడానికి అవకాశం కలుగుతుందన్నారు.

గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ భూపేంద్ర భాయ్ పటేల్ మాట్లాడుతూ సాంప్రదాయ వైద్యంపై మొట్టమొదటి అన్తరాజతీయ సదస్సు నిర్వహించడం గుజరాత్‌కు ,భారతదేశానికి గర్వకారణమని అన్నారు. "అందరూ సంతోషంగాఉండాలి. , అందరూ వ్యాధి నుండి విముక్తిపొందాలి అన్న స్ఫూర్తితో భారతదేశం పనిచేస్తుందన్నారు.భూటాన్ ఆరోగ్య మంత్రి శ్రీమతి లోన్‌పో దాషో డెచెన్ వాంగ్మో, భూటాన్‌లో అమలు చేస్తున్న సోవా రిగ్పాకార్యక్రమాన్ని వివరించారు. తమ దేశంలో సాంప్రదాయ ఔషధాలు కేవలం వైద్యం చేసే వ్యవస్థగా మాత్రమే కాకుండా ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ నిర్మాణంలో కీలకంగా ఉన్నాయన్నారు. రెండు రోజుల పాటు జరిగే సదస్సులో ప్రపంచంలోని సాంప్రదాయ ఔషధ రంగానికి వివిధ కోణాలపై వివరణాత్మక చర్చలు జరుగుతాయి. సంప్రదాయ వైద్య వ్యవస్థల వినియోగంపై అవసరం, ప్రభావం, ఆవిష్కరణ, సమాచారం, ప్రపంచవ్యాప్తంగా సాంప్రదాయ ఔషధం విలువ, వైవిధ్యాన్ని ప్రదర్శించే ఒక ప్రత్యేక ప్రదర్శన కూడా నేడు శిఖరాగ్ర సమావేశంలో భాగంగాఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కేంద్ర ఆరోగ్య , కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ సుధాన్ష్ పంత్, ఆయుష్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ రాజేష్ కొటేచా, ప్రపంచ ఆరోగ్య సంస్థ యూరప్ రీజినల్ డైరెక్టర్ డాక్టర్ హన్స్ క్లూగే, ఆగ్నేయాసియా రీజినల్ డైరెక్టర్ డాక్టర్ పూనమ్ ఖేత్రపాల్ సింగ్ కూడా పాల్గొన్నారు. సదస్సులో ప్రపంచం వివిధ ప్రాంతాలకు చెందిన శాస్త్రవేత్తలు, సాంప్రదాయ వైద్య నిపుణులు, ఆరోగ్య కార్యకర్తలు, , ప్రజా సంఘాల సభ్యులు పాల్గొననున్నారు.

# సామాన్యుల జీవితాల్లో డిజిటలైజేషన్ ప్రభావం?!

ప్రపంచవ్యాప్తంగా 17 శాతం జనాభా 15 - 24 ఏండ్ల లోపు వయస్సుగల యువజనుల రూపంలో ఉన్నట్లు విశ్లేషణలు వివరిస్తున్నాయి. ప్రపంచ యువతలో 77 శాతం అసంఘటిత ఉపాధుల్లో నిమగ్నమై ఉన్నారు. పురుషుల కన్న మహిళా యువత అక్షరాస్యతలో 4 శాతం వెనుకబడి ఉన్నట్లు అంచనా. యువతలో 20 శాతం మంది మానసిక అనారోగ్య వలలో చిక్కుకున్నారని, 152 మిలియన్ల యువత దారిద్ర్య రేఖకు దిగువన మగ్గుతున్నారని తెలుస్తున్నది. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో 66.67 శాతం యువత ఆర్థికంగా బలహీనంగా ఉన్నారని, 126 మిలియన్ల యువత చదవడం/రాయడం చేయలేరని విశ్లేషణ చేస్తున్నారు. నేడు 30 ఏండ్ల లోపు యువ జనాభా 3 బిలియన్ల వరకు ఉందని, యువశక్తిని సన్మార్గంలో ఒడిసి పడితే ప్రపంచ మానవాళి సమస్యలన్నింటికి సత్వర పరిష్కారాలు లభించడం తప్పక సాధ్యమవుతుంది.

## జీవన సాఫల్యత కోసం యవ్వనమే ప్రధానం:

ప్రతి వ్యక్తి జీవితంలో యవ్వనం అత్యంత ప్రధానమైంది. యవ్వనంలో మనం నేర్చుకున్న విజ్ఞాన వివేకాలే మన భవిష్యత్తును నిర్ణయిస్తాయని మనకు తెలుసు. యవ్వనంలో క్రమశిక్షణ అలవర్చుకోవడం, విద్యార్జన ద్వారా ఉన్నతంగా ఎదగడం, వ్యక్తిగత మానసిక నైపుణ్యాలను నేర్చుకోవడం, ఆకర్షణీయ ఉద్యోగ ఉపాధుల కోసం శాస్త్ర సాంకేతిక నైపుణ్యాలు పొందడం, దేశాభివృద్ధిలో తమ వంతు కర్తవ్యాన్ని సమర్థవంతంగా నిర్వహించడం తప్పక జరగాలి. ప్రపంచవ్యాప్తంగా సగం మంది 6 - 13 ఏండ్ల బాలలు పేదరికంతో పాటు రీడింగ్, రైటింగ్, మ్యథ్స్, సైన్స్ అంశాల్లో కనీస అవగాహనకు దూరంగా ఉండడం గమనించారు. అంతర్జాతీయ వేదికగా యువత సమస్యలను చర్చించడం, పరిష్కార మార్గాలను అన్వేషించి సమాధానాలు వెతకడం, నాణ్యమైన విద్యను అందించడం, సమాజాభివృద్ధికి తోడ్పడడం, పర్యావరణ పరిరక్షణ అవశ్యకతను వివరించడం, సేవా స్ఫూర్తిని రగల్చడం లాంటి అనేక యువ హిత కార్యక్రమాలను నిర్వహించడం జరగాలి. అంతర్జాతీయ స్థాయిలో కార్యశాలలు, సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, నైపుణ్యాభివృద్ధి సదస్సులు, ఉన్నత స్థాయికి ఎదిగిన యువతను సన్మానించడం, యువ సాధికారతకు సంబంధించిన పలు అంశాలను సమర్థవంతంగా నిర్వహించవచ్చు.

## డిజిటల్ లిటరసీ:

వివిధ డిజిటల్ అంతర్జాల మాధ్యమ వేదికల్లో సమాచారాన్ని టైప్ చేయడం, సమాచారాన్ని అన్వేషించడం, సమాచారాన్ని మూల్యాంకనం చేయడం, సమాచారాన్ని వితరణ చేయడం లాంటి ఆధునిక యుగపు పరిజ్ఞానం కలిగిన పౌరులను 'డిజిటల్ లిటరేట్స్'గా వర్గీకరిస్తారు. ప్రపంచవ్యాప్తంగా 15-24 ఏండ్ల లోపు యువతలో 71 శాతం ఇంటర్నెట్ వాడుతున్నారని, డిజిటల్ అసమానతలతో 346 మిలియన్ల యువత (పేద అభివృద్ధి చెందిన దేశాలు) ఇంటర్నెట్‌కు దూరంగా ఉన్నారని తేలింది. ఇండియాలో 38 శాతం కుటుంబాలు (61 శాతం పట్టణ, 25 శాతం గ్రామీణ) డిజిటల్ లిటరసీ కలిగి ఉన్నారు. ప్రపంచవ్యాప్తంగా 120 దేశాల ఇంటర్నెట్ లిటరసీ జాబితాలో భారత ర్యాంకు 73గా విశ్లేషించారు. డిజిటల్ టెక్నాలజీతో ఉత్పత్తి, కార్యదక్షత, వనరుల నిర్వహణ, పారదర్శకత, అత్యున్నత ఖచ్చితత్వం, సంతృప్తికర సేవలు, జవాబుదారీతనం, ఇన్నొవేషన్, వేగంగా మార్కెటింగ్, ఆదాయవృద్ధి, సమకాలీనత లాంటి అనేక అభివృద్ధి సాధన ప్రయోజనాలు ఉన్నాయి.

## 4వ పారిశ్రామిక 'సైబర్' విప్లవ యుగంలో యువత:

ఆవిరి యంత్రాల రాకతో 1వ పారిశ్రామిక విప్లవం (1765), విద్యుత్/గ్యాస్/చమురు వనరుల వినియోగంతో 2వ పారిశ్రామిక విప్లవం(1870), ఎలక్ట్రానిక్స్/కంప్యూటర్లు/న్యూక్లియర్ ఎనర్జీల రాకతో 3వ పారిశ్రామిక కంప్యూటర్ విప్లవాలను(1969) దాటుతూ నేడు డిజిటల్ యుగపు ఆధునిక రూపంగా 4వ పారిశ్రామిక సైబర్ విప్లవ (కృత్రిమ మేధ, ఆటోమేషన్, బయోటెక్నాలజీ, ఐఓటి, రోబోటిక్స్ లాంటి) ఫలాలను అనుభవిస్తున్న అత్యాధునిక సమాజంలో మానవాళి శాస్త్రసాంకేతిక సునామీలో మునిగి తేలుతున్నారు. కరోనా విజృంభనతో 5వ డిజిటల్ (సూపర్ స్మార్ట్ సొసైటీ, ఆరోగ్యరంగంలో కృత్రిమ మేధ వినియోగం) రిమోట్ కంట్రోల్ విప్లవం రానుందని అంచనా వేస్తున్నారు. 'డిజిటల్ యుగ పౌరులు'గా నేటి యువతీయువకులకు వృత్తి, ఉద్యోగ, ఉపాధి, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా పలు రంగాల్లో అనంతమైన అవకాశాల నడుమ తీవ్ర సవాళ్ళు కూడా ఎదురవుతున్నాయి. కంప్యూటర్లతో ఇంటర్నెట్ అనుసంధాన మేలు కలయికతో కలియుగ తీరుతెన్నులు ఆసాంతం మారిపోయాయి.

### 1. యువత ముందు డిజిటల్ యుగపు సవాళ్ళు:

అంతర్జాల అయోమయ, మాయాజాల, కృత్రిమ వలలో చిక్కిన నేటి యువత తీవ్రమైన బహుమితీయ సవాళ్ళను, ప్రమాదకర పరిణామాలను ఎదుర్కోవలసి కూడా వస్తున్నది. డిజిటల్ యుగ యువత ఎదుర్కొంటున్న ముఖ్య సవాళ్ళలో సామాజిక(సోషియల్), భౌతిక(ఫిజికల్), మానసిక(సైకలాజికల్), నైతిక(మోరల్) అంశాలు అనేకం దాగి ఉన్నాయి. పలు ప్రపంచ దేశాల్లో పేదరికం, అసమానతలు, నిరుద్యోగం, అధిక జనాభా, సామాజిక ఆర్థిక సమస్యలు, ఆరోగ్య అవాంతరాలు, కనీస వనతులు కొరవడడం లాంటి సమస్యలు నేటికీ రాజ్యమేలుతున్నాయి.

### సామాజిక (సోషియల్) సవాళ్ళు:

చిరుప్రాయం నుంచే ఇంటర్నెట్ అద్భుత వలయంలో గంటల పాటు గడుపుతున్న డిజిటల్ కాలంలో ఏకాంతంలో కంప్యూటర్ గేమ్స్, సామాజిక మాధ్యమాల్లో విహారాలతో మానవ సంబంధాలు బలహీణ పడడం, నేత్ర జబ్బులు, అశ్లీల పోస్టుల పరిచయాలు, లైంగిక దురాలోచనలు, అత్యాచారాలు, సైబర్ బుల్లీయింగ్, అక్రమ మానవ రవాణలు, విచిత్ర ప్రవర్తనలు, బాలలపై అత్యాచారాలు, సామాజం నుంచి వెలి వేసిన భావన, అభ్యంతరకర ప్రవర్తన, కుటుంబాన్ని నిర్లక్ష్యం చేయడం, ఆత్మహత్య ధోరిణి, బాల కార్మికులు, వెట్టిచాకిరీ, చదువుపై ఏకాగ్రత లోపించడం, ఆటపాటలకు దూరం కావడం, వ్యక్తిత్వ వికాసం ఆగి/తరిగి పోవడం, కుటుంబ సంబంధాలు విచ్ఛిన్నం కావడం, సామాజిక ఘర్షనలు లాంటి అవలక్షణాలు కలుగుతాయి.

శారీరక (ఫిజికల్) సవాళ్ళు:

గంటల తరబడి అంతర్జాలాన్ని పట్టుకొని సోఫాలు/కుర్చీలు/బెడ్స్‌కు వేలాడడం వల్ల శారీరక వ్యాయామాలు లోపించడంతో బాల్యంలోనే స్థూలకాయ సమస్యలు, ఫాస్ట్ ఫుడ్స్ పట్ల వ్యామోహం, కదలిక లేని నిశ్చల జీవనశైలితో నేటి బాలలు, మానసిక ఒత్తిడి, నేర ప్రవృత్తి, ఆన్‌లైన్ మోసాలు, ఆత్మన్యూనత భావన, వ్యక్తిగత సమాచారాన్ని దాచి పెట్టడం లాంటి పలు తీవ్రమైన శారీరక మానసిక సవాళ్ళను ఎదుర్కొంటున్నారు. డిజిటల్ ఉపకరణాల వలలో చిక్కి దృష్టి, కీళ్ళు, కండరాలు, వెన్నెముక, ఒత్తిడి, చర్మ, శ్వాస, మానసిక, నిద్రలేమి సమస్యలకు దారి తీస్తున్నాయి.

### మానసిక (సైకలాజికల్) సవాళ్ళు:

డిజిటల్ వలయ దుష్ప్రభావంతో పిల్లల్లో పలు మానసిక సమస్యలు కనిపిస్తాయి. అసాంఘీక ప్రవర్తనలు, లైంగిక వికృతాలోచనలు, కులమత వివక్షలు, వికృత క్రీడలు, మహిళల పట్ల విపరీత ధోరిణి, మానసిక విపరీతాలు లాంటి అనేక సమస్యలు యువత భవితకు అడ్డుగా నిలుస్తున్నాయి.

### నైతిక, మతపర (మోరల్, రిలిజియస్) సవాళ్ళు:

సాంస్కృతిక, నైతిక, మతపరమైన విపరీత ప్రవర్తనలతో పాటు ఛాందస వాదనలు, మత విద్వేషాలు, రెచ్చగొట్టే ఉపన్యాసాలు, భావ కాలుష్యాలు, జాతి వర్ణ వర్గ వివక్షలు, అసహనం, తీవ్రవాద ఆలోచనలు, ఉగ్రవాద భావనలు, అశాంతి, అస్థిర సమాజం లాంటి సమస్యలు పిల్లల్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. అశ్లీల మాధ్యమాలు అరచేతిలో అందుబాటులో ఉన్నందున ఆల్కహాల్, డ్రగ్స్, స్మోకింగ్ కన్న అతి ప్రమాదకరమైన దుష్పరిణామాలైన లైంగిక హింసలు, మహిళ వేధింపులు, అత్యాచార హత్యలు లాంటి అనైతిక సమస్యలు పెరుగుతున్నాయి. స్మార్ట్ ఫోన్ రూపంలో నీలి వీడియోలు అందుబాటులోకి రావడంతో బాలికల్లో 33 శాతం, బాలల్లో 13 శాతం లైంగిక హింసకు గురికావడం జరిగినట్లు తేలింది.

### డిజిటల్ నైపుణ్య యువతకు అద్భుత అవకాశాలు:

విద్య, డిజిటల్ నైపుణ్యం, ఆశావహ దృక్పథం కలిగిన యువతకు డిజిటల్ ప్రపంచం రెడ్ కార్పెట్ వెల్‌కమ్ పలుకుతోంది. పుట్టుకతోనే ఇంటర్నెట్ అనుభవిస్తున్న పిల్లల్ని 'డిజిటల్ నేటివ్స్', ఇంటర్నెట్ వినియోగాన్ని నేర్చుకుంటున్న పెద్దల్ని 'డిజిటల్ ఇమ్మిగ్రాంట్స్'గా తరాలను వర్గీకరించాల్సి వస్తున్నది. డిజిటల్ ప్రపంచంలో విహరిస్తున్న నేటి బాలబాలికలు, యువతీయువకులు తీవ్రమైన సమస్యలతో సంసారం చేస్తూ శారీరక, మానసిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక, భావోద్వేగ రోగులుగా మిగిలి పోవడంతో ప్రపంచ మానవాళి భవిత ప్రశ్నార్థకం అవుతున్నది. డిజిటల్ విప్లవ సునామీతో యువతకు అనేక ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు దారులు తెరుచుకున్నాయి. ప్రభుత్వ, ప్రైవేట్, పౌర సమాజం సమన్వయంతో కదిలితే విద్య, సాంకేతిక, ఆరోగ్య, ప్రజా సేవలు, న్యాయ వ్యవస్థ, ఆర్థిక, సమాచార సంభాషణా టెక్నాలజీ, ఈ-వ్యాపార వాణిజ్య రంగాల్లో అసంఖ్యాకమైన డిజిటల్ రంగ అవకాశాలు అందుతున్నాయి.

### జిటలైజేషన్ ప్రయోజనాలు:

డిజిటలైజేషన్ పుణ్యాన కరోనా విపత్తులో ఆన్‌లైన్ విద్య, సమావేశాలు, వ్యాపార సేవలు నిరాటంకంగా అందడం మనకు తెలుసు. డిజిటల్ వేదికలుగా విద్య, శిక్షణ, ఉద్యోగ, వ్యాపార అవకాశాలు పలు రెట్లు పెరిగాయి. డిజిటలైజేషన్‌తో యువతలో శాస్త్రీయ అక్షరాస్యత, సృజనశీలత, విలక్షణ నవ్య ఆవిష్కరణలు, సంభాషనాచాతుర్యం, ఆకర్షనీయ ఉద్యోగాలు/వేతనాలు, విశ్వ కుగ్రామ భావనలు, క్రిటికల్ థింకింగ్, సమస్యల పరిష్కారం, జట్టు స్ఫూర్తి, విదేశీ భాషలు, ప్రజా సమస్యలకు తెలికైన సమాధానాలు, నేర్చుకోవాలనే తపన, సమాచార స్టోరేజ్, ఆటోమేషన్, ఎడిటింగ్, సామాజిక అనుసంధానం, పని తీరులో మార్పులు, డాటా ఎంట్రీ, సామాజిక మాధ్యమాల విప్లవం, క్షణాల్లో ఆలోచనల వినిమయం, గ్రీన్ వ్యవస్థలతో పర్యావరణ పరిరక్షణ, ఆన్‌లైన్ వస్తు విక్రయాలు, సామాజిక స్పృహ లాంటి ఆధునిక పరిజ్ఞానాలు పెరుగుతున్నాయి. అరచేతిలో స్మార్ట్‌ఫోన్‌తో ఏ సమస్యకైన క్షణాల్లో సరైన సమాధానం ఇవ్వగలిగిన గూగులమ్మ రాకతో మానవ జీవనశైలి పూర్తిగా మారి పోయింది.

ఆధునిక యువత మారుతున్న శాస్త్రసాంకేతికతలను ఆకలింపు చేసుకొని, క్రమం తప్పకుండా శాస్త్రసాంకేతికతలను ఒంటపట్టించుకొని, డిజిటల్ యుగంతో నిత్యం 'అప్‌డేట్' కావడానికి కృషి చేయని యెడల వెంటనే 'అవుట్‌డేట్' కావలసిన అగత్యం ఏర్పడుతుందని గుర్తుంచుకోవాలి.



- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

# కేంద్ర, రాష్ట్రాలు గ్యాస్, పెట్రోల్, డీజిల్ పైన ట్యాక్స్ ఎందుకు తగ్గించడం లేదు

హైదరాబాద్ ఆగష్టు 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: ప్రధాని మోదీపై తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నేత పొన్నాల లక్ష్మయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. పొన్నాల మీడియాతో మాట్లాడారు. "ఎర్రకోట ప్రసంగాన్ని ప్రధాని మోదీ రాజకీయాల కోసం వాడుకున్నారు. మణిపూర్‌లో శాంతి నెలకొంటుంది అంటున్న ప్రధాని పార్లమెంట్ సమావేశాల్లో మణిపూర్ అంశం ఎందుకు మాట్లాడలేదు. ప్రధాని.. మణిపూర్‌లో పర్యటించి ప్రజలకి విశ్వాసం కలిగించి ఉంటే బాగుండేది. ఏమి చేయలేదు కానీ ఎర్రకోట వేదికగా మణిపూర్ గురించి మోదీ మాట్లాడారు. ప్రధాని మోదీ, బీజేపీ నాయకులు ఎవరైనా మణిపూ ర్‌లో పర్యటించారా?, కోవిడ్ సమయ ంలో ప్రధాని ఏం చేశారు. గంట కొట్టారు.. దీపాలు పెట్టారు.. చప్పట్లు కొట్టారు. దానివల్ల కోవిడ్ ఏమైనా తగ్గిందా?. కోట్లాది మంది ప్రజలు పాదయాత్రలు, సైకిల్ యాత్రల ద్వా రా తమ గమ్య స్థలాలకు చేరుకున్నారు. కోవిడ్ సమయంలో వ్యాక్సిన్ గురించి మాట్లాడుతున్నారు తప్ప లక్షలాది మంది ప్రజల ఉద్యోగాలు కోల్పోయా రు. తమ పిల్లలతో సహా తమ స్వస్థలాలకు వెళ్లారు. కేంద్ర, రాష్ట్రాలు గ్యాస్, పెట్రోల్, డీజిల్ పైన ట్యాక్స్ ఎందుకు తగ్గించడం లేదు. దేశం జనా భాలో 90 శాతం మంది సామాన్య ప్రజలే జీఎస్టీ కడుతున్నారు. ఐదేళ్లలో రైతుల ఆదాయం రెట్టింపు.. 2 కోట్లు ఉద్యోగాలు..నల్ల ధనం లేకుండా చేస్తాం.. ఇల్లు.. విద్యుత్.. నీరు.. దేశ ంలో ప్రతి ఒక్కరికీ అందిస్తామని చెప్పారు. ఏమైనా నెరవేర్చరా?, 9 ఏళ్ల పాలనలో మహిళల రిజర్వేషన్ బిల్లు పెండింగ్‌లో ఉంది. బీజేపీకి అవ కాశ ం ఉన్నా ఎందుకు చేయడం లేదు. పార్టీ ఫిరాయింపుల చట్టం 9 ఏళ్లు నుంచి పెండింగ్‌లో ఉంది. 9 రాష్ట్రాల ప్రభుత్వాలను కూలగొట్టిన నీచ ప్రభు త్వం బీజేపీది." అని పొన్నాల ధ్వజమెత్తారు.

# కేసీఆర్ చేసింది రుణమాఫీ కాదు వడ్డీ మాఫీ మాత్రమే

యాదాద్రి భువనగిరి ఆగష్టు 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: కేసీఆర్ చేసింది రుణమాఫీ కాదు వడ్డీ మాఫీ మాత్రమే అని భువనగిరిలో ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి మండిపడ్డారు. ఔటర్ రింగ్ రోడ్డును కాంట్రాక్టర్లు అప్పగించి ఆ డబ్బులతో రుణమాఫీ చేశారని విరుచుకుపడ్డారు. ప్రతి పార్లమెంట్ పరిధిలో రెండు సీట్లు బీసీలకు ఖచ్చితంగా ఇవ్వాలని సోనియా గాంధీ రాహుల్ గాంధీ చెప్పారని అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ కేబినెట్‌లో ఎక్కువ మంది ఓసీలే ఉన్నారన్నారు. తనకు ఎంపీ, ఎమ్మెల్యే, మంత్రి, ముఖ్యమంత్రి పదవి అవసరం లేదని... పిల్లల బతుకు తెలంగాణ కావాలన్నారు. గుత్తా సుఖేందర్ రెడ్డి వియ్యంకుడికి గంధమల్ల రిజర్వాయర్ పనులు అప్పగించారని ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వ్యాఖ్యలు చేశారు.

# సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగుల డిఎస్సీ ముట్టడి

## -రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య తో సహ వేలాది లాది మంది అరెస్ట్

హైదరాబాద్ ఆగష్టు 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్);సమగ్ర శిక్షలో పనిచేస్తున్న 26వేలమంది కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, మినిమం టైం స్కేల్ వెంటనే అమలు చేయాలని పాఠశాల విద్యా కమిషనర్ కార్యాలయాన్ని వేలాది మంది ఉద్యోగుల సమగ్ర శిక్షా ఉద్యోగులు ముట్టడి చేశారు. ఈ ముట్టడికి తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగ జేఏసి ఛైర్మన్ నీల వెంకటేష్, సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగుల అధ్యక్షులు స్వరూప రాణి, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధిగా జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్య సభ సభ్యులు ఆర్. కృష్ణయ్య పాల్గొని సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యల గురించి ప్రసంగించడం జరిగింది. గుంపులు ? గుంపులుగా వేలాదిమంది రావడంతో పోలీసులను అదుపు తప్పింది. వెంటనే వచ్చిన వారిని వచ్చినట్లు ఆర్. కృష్ణయ్య తో సహ 2వేలమంది అరెస్ట్ చేసి వివిధ పోలీసు స్టేషన్ కు తరలించారు. రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర శిక్షా ప్రాజెక్టు నందు 26వేలమంది జిల్లా, మండల, స్కూల్ కాంప్లెక్స్ మరియు పాఠశాల స్థాయిలో పనిచేస్తున్న క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు, ఐఈఆర్పీలు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఎంఐఎస్ కో ఆర్డినేటర్స్, మేస్సెంజర్లు, పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లు, కేజీబీవి మరియు యుఆర్ఎస్ స్పెషల్ ఆఫీసర్లు, సిఆర్టీలు, పీఈటి, ఏఎన్ఎం, అకౌంటెంట్, కంప్యూటర్టీచర్లు, ఒకేషనల్ఇన్స్ట్రక్టర్స్, వంటమనుషులు, వాచ్మెన్లు, అటెండర్లు మరియు డిపిఓ స్థాయిలో ఎపిఓ, సిస్టమ్ ఎనలిస్ట్, డిఎల్ఎంఎ, డాటా ఎంట్రీ ఆపరేటర్లు, టెక్నికల్ పర్సన్,, ఆఫీస్ సబార్డినేటర్స్ గా వివిధ స్థాయిలో పనిచేస్తున్నారు. ఇతర రాష్ట్ర సమగ్ర శిక్ష ప్రాజెక్టుల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు సుప్రీ కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం( మినిమమ్) టైమ్ స్కేల్ను అమలుచేస్తున్నారు. కావున తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న సమగ్ర శిక్షా, కెజిబివి, యుఆర్ఎస్ కాంట్రాక్టు ఉద్యోగులకు మినిమమ్ టైమ్ స్కేలును అమలు చేసి ఉద్యోగాల క్రమబద్ధీకరణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ ముట్టడికి వేముల రామ కృష్ణ, అరవింద్, రాజ్ కుమార్, చంద్ర శేఖర్, అక్షయ్య గౌడ్, సతీశ్, సంతోష్, శ్రావణి, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్. కృష్ణయ్య అక్రమ అరెస్ట్ అప్రజాస్వామికం

## -తీవ్రంగా ఖండించిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపా అధ్యక్షులు గుజ్జ సత్యం

హైదరాబాద్ ఆగష్టు 17 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);పార్లమెంటు సభ్యుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య అక్రమ అరెస్ట్‌ను బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపా అధ్యక్షులు గుజ్జ సత్యం తీవ్రంగా ఖండించారు. సమగ్ర శిక్ష తదితర ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ముట్టడికి మద్దతు పలికిన ఆర్. కృష్ణయ్య తో పాటు నీకమంది బిసి నేతలను అక్రమంగా అరెస్ట్ చేయడం దారుణమన్నారు. కెసిఆర్ ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ ప్రకారం అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబంధించాలని, సుప్రీంకోర్టు ఆదేశాలైన సమాన పనికి సమాన వేతనం తీర్పును అమలు చేయాలని తదనుగుణ న్యాయమైన డిమాండ్ల సాధనకై రాష్ట్రవ్యాప్త 27వేల మంది ప్రజాస్వామ్యబద్ధంగా శాంతి యుతంగా విద్యాశాఖ కమిషనరేట్ వద్ద ధర్నా చేస్తుంటే ఆ డిమాండ్లపై కనీస చర్చకు కూడా సంబంధిత గణం ఆహ్వానించకుండా ప్రభుత్వ అధినేత ఆదేశాలకు అనుగుణంగా అరెస్టులు చేయడం అన్యాయమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలోని రికార్డ్ స్థాయిలో ఉద్యమాలు చేసిన చరిత్ర ఉన్న బీసీ సంక్షేమ సంఘానికి, ఆర్.కృష్ణయ్యకు ఇటువంటి నిర్బంధ సత్కారం ఈ ప్రభుత్వ ఘనత అని ఆయన హేళన చేశారు. ప్రోటోకాల్ నిబంధనలు మరిచి రాజ్యసభ ఛైర్మన్ అనుమతి లేకుండా అరెస్టు చేయడానికి సవాల్ చేస్తామని ఆయన తెలిపారు. రాజకీయేతర, నిఖార్సైన ప్రజా సంఘాలపై ప్రభుత్వ వైఖరి ఈ చర్యతో తేట తెల్లమైందని ఆయన తెలిపారు. ఆంధ్ర పాలకుల హయాంలో నక్సరెట్లు, మావోయిస్టులపై ఇటువంటి నిర్బంధము ఉండేదని ఆయన గుర్తు చేశారు. స్వపరిపాలనలో ప్రజా సంఘాలను ప్రలోభాలతో చీల్చే అలవాటుగా మార్చుకున్న కేసీఆర్ ప్రభుత్వం, ఇప్పుడు అధికారంతోనే నిరాశ నిస్పృహలతో ఇటువంటి చర్యలకు పూనుకుం టుందని తెలిపారు. ప్రభుత్వ ప్రోటోకాల్ నిబంధనల ఉల్లంఘన, ప్రభుత్వాలకు రాజ్యాంగం నిర్దేశించిన నిబంధనలు నిరవధికంగా ఉల్లంఘిస్తున్న నేపథ్యంలో తగు చర్యలకై కేంద్రాన్నిగుజ్జ సత్యం డిమాండ్ చేశారు.

# సీఎంఆర్ఎఫ్ పేదలకు ఓ వరం.. ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

నిజామాబాద్, ఆగష్టు 17:: సీఎంఆర్ఎఫ్ పేద ప్రజలకు ఓ వరమని టీఎస్ ఆర్టీసీ ఛైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ తెలిపారు. రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బాజిరెడ్డి గోవర్ధన్ సీఎంఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.

మహాలక్ష్మి నగర్ కు చెందిన వతులా బాయికి స్పైల్ సర్జరీ అయింది. దీంతో ఆమె ఎమ్మెల్యే ను సంప్రదించింది. గురువారం ఆయన లక్ష రూపాయల చెక్కును బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రేమ్ దాస్, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# వార్డు వాలంటీర్లు ప్రచారంపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు టీడీపీ ఫిర్యాదు

విజయవాడ ఆగష్టు 17 (ఎక్స్ ప్రెస్ న్యూ స్): సర్పంచ్ ఎన్నికల్లో వైసీపీ తరపున వార్డు వాలంటీర్లు యధేచ్చగా ప్రచారం చేస్తున్నారంటూ రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ఫిర్యాదు చేశారు."ప్యాపిలీ 2వ వార్డు ఎన్నికల్లో వాలంటీర్లు వైసీపీకి ప్రచారం చేస్తున్నారు. ఎన్నికల సంఘం ఆదేశాలను ఉల్లంఘిస్తున్నారు. ఇది కేవలం ఒక్క సంఘటన మాత్రమే కాదు. ఇటువంటివి రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నాయి. విజయనగరం జిల్లా, పెంటశ్రీరాంపురం సర్పంచ్ ఎన్నికల్లో సైతం గ్రామ వాలంటీర్లు, వీఆర్ఏ, కలెక్టరేట్‌లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింట్ ఉద్యోగులు వైసీపీకి ప్రచారం చేస్తున్నారు. అన్నమయ్య జిల్లా, లక్కిరెడ్డిపల్లె పంచాయతీలో సైతం వాలంటీర్లతో సహా అంగన్‌వాడీ, ఆశావర్కర్లు వైసీపీకి ప్రచారం చేస్తున్నారు. నిబంధనలకు అనుగుణంగా ఎన్నికలు నిర్వహించలేకపోవడం చూస్తుంటే అధికారుల వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. వాలంటీర్లు ఎన్నికల ప్రక్రియలో పాల్గొనకుండా తక్షణం ఆదేశాలు జారీ చేయండి. స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా జరగాలంటే మీరు తక్షణం చర్యలు తీసుకోండి." అని వర్ల రామయ్య అన్నారు.

# రైతు భరోసా కేంద్రాలు రైతులపాలిట శాపంగా మారాయి

## -జగన్ పిచ్చి నిర్ణయాలు అభివృద్ధికి ఆటంకం

## -6 నెలల్లో జగన్ ప్రభుత్వం పోతుంది: చంద్రబాబునాయుడు

డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ కోనసీమ ఆగష్టు 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: మండపేట మండలం ఏడిద గ్రామంలో రైతులతో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు రచ్చబండ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రచ్చబండ కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి పాలన తీరుపై మండిపడ్డారు."6 నెలల్లో జగన్ ప్రభుత్వం పోతుంది. నేను ఏడిద గ్రామం వచ్చిన వెంటనే వర్షం రావటం శుభసూచికం. కరోనా సమయంలో వ్యవస్థలన్ని మూలనపడ్డాయి.

రైతులు మాత్రం వ్యవసాయం ఆపలేదు. కాటన్ మహనీయుడు ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ నిర్మించారు. పోలవరం పూర్తయ్యి ఉంటే సాగునీరు, తాగునీరు పూర్తిస్థాయిలో అందేవి. జగన్ రివర్స్ పాలన సాగిస్తున్నారు. చివరి భూములకు నీళ్ళు వస్తున్నాయా. టీడీపీ పాలనలో రైతులకే అధికారం ఇచ్చాను. జగన్ అసమర్థ పాలన రైతుల పాలిట శాపంగా మారింది. జగన్ పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం పనిచేయకుండా చేశారు. చాగల్నాడు, పుష్కర ఎత్తిపోతల పథకాలు నిరుపయోగంగా మార్చేశారు. మళ్లీ మీరు ఓటు వేస్తే మేము అధికారంలోకి వస్తాం. దేశంలో రైతులపై సరాసరి అప్పు 75 వేలు అయితే.. ఏపీలో మాత్రం 2.40 లక్షల అప్పు ఉంది. రైతు భరోసా కేంద్రాలు రైతులపాలిట శాపంగా మారాయి. వైసీపీ పాలనలో ఒక్క రైతు కూడా ఆనందంగా లేడు." అని చంద్రబాబు అన్నారు."జగన్ పిచ్చి నిర్ణయాలు అభివృద్ధికి ఆటంకం. ధాన్యం కొనుగోలు చేయలేని జగన్ మూడు రాజధానులు కడతాడంట. కోనసీమ అందాల సీమ అంటూ ఎన్నో సినిమాలు తీశారు. కోనసీమలో కొబ్బరికి జగన్ మద్దతు ధర ఇవ్వటం లేదు. జగన్ ఆక్వాసాగును నిర్లక్ష్యం చేస్తున్నారు. ఆక్వా సాగు, రైతులు వెంటిలేషన్‌పై ఉన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే రైతులకు పూర్వ వైభవం తీసుకువస్తా. ఏపీలో ఎక్కడ చూసినా గంజాయి పంట. జగన్ తిక్క శంకరయ్య పంటల భీమా కావాలని రైతులు అడుగుతున్నారు. సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి మోగించాను. టీడీపీ అధికారంలోకి వస్తే కరెంట్ చార్జీలు పెంచను. సోలార్ వ్యవస్థను ప్రోత్సాహిస్తాం. మందుబాబులను జగన్ మోసం చేశారు.'' అని చంద్రబాబు మండిపడ్డారు.

# బ్యాంక్ ఆఫ్ ఇండియా జోనల్ మేనేజర్‌తో బీసీ కర్రి వేణుమాధవ్ భేటి



హైదరాబాద్ ఆగస్టు 17 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లో ఉన్న బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ జోనల్ ఆఫీస్ లో జోనల్ మేనేజర్ శుభకర్ తో ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి ఢిల్లీ ఇంచార్జ్ కర్రి వేణుమాధవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ స్వర్ణకారులకి విశాఖ జోనల్ పరిధి లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముద్ర కిషోర్ యోజన ద్వారా క్లస్టర్ టు గోల్డ్ స్మిత్ ఏర్పాటుచేసి ఐదు లక్షల వరకు మరియు నెలవారి వాయిదాల 60 నెలలు ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. విశాఖ నుండి బదిలీ హైదరాబాదు వచ్చిన సందర్భం గా వేణుమాధవ్ కలిసి విశాఖ జోన్లో తొంబై ఆరున్నర శాతం నెలవారి వాయిదాలు సక్రమంగా చెల్లిస్తున్నామని మిగతా మూడున్నర శాతం కూడా స్థానిక సంఘాల ద్వారా వసూలు చేయించి కట్టించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని ఈ పథకాన్ని జాతీయ స్థాయిలో బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా స్వర్ణకార కుటుంబాల అభివృద్ధిలోకి రావడానికి త్వరలో జరగనున్న అఖిల భారతీయ స్వర్ణకార సంఘ సమావేశంలో బ్యాంక్ ఆఫ్ ఇండియా వారిచ్చిన అవకాశాన్ని దేశవ్యాప్తంగా తెలియజేస్తామని కర్రి వేణుమాధవ్ తెలిపారు ఈ సమావేశంలో బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్కెటింగ్ మేనేజర్ శ్రీనివాసరావు గారు పాల్గొన్నారు

# తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేపర్ లీకేజీ కేసులో మరో ముగ్గురు అరెస్ట్

హైదరాబాద్ ఆగష్టు 17 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేపర్ లీకేజీ కేసులో మరో ముగ్గురు అరెస్టయ్యారు. ఈ కేసులో ప్రధాన నిందితుడైన ప్రవీణ్ బంధువులైన ముగ్గురిని సిట్ అరెస్టు చేసింది. తాజా అరెస్టులతో కలిసి పేపర్ లీకేజీ వ్యవహారంలో మొత్తం అరెస్టు అయిన వారి సంఖ్య 99కి పెరిగింది. అరెస్టయిన ముగ్గురు నిందితులు ప్రశ్నపత్రాల లీకేజీకి ప్రవీణ్‌కు సహకరించినట్లు దర్యాప్తులో తేలింది. మరో వైపు ఈ కేసులో ఏ2 రాజశేఖర్‌రెడ్డి బెయిల్ పిటిషన్‌ను నాంపల్లి కోర్టు తిరస్కరించింది. ఇప్పటికే రాజశేఖర్‌రెడ్డి బెయిల్ పిటిషన్ మూడుసార్లు తిరస్కరణకు గురైంది.

# ఐసీసీ తాజ్ మహల్ ముందు ఉన్న వరల్డ్ కప్ ఫోటో

న్యూ ఢిల్లీ ఆగష్టు 17 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);మరో 50 రోజుల్లో సొంత గడ్డపై వన్డే వరల్డ్ కప్ సమరం మొదలవ్వనుంది. ఈ నేపథ్యంలో అక్టోబర్ 5న ప్రారంభం కానున్న వన్డే ప్రపంచకప్ కోసం అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) ప్రమోషన్స్ షురూ చేసింది. ఇప్పటికే దీనికి సంబంధించిన ప్రపంచకప్ క్యాంపెయిన్ ఫిల్మ్‌ను విడుదల చేసిన




ఐసీసీ తాజ్ మహల్ ముందు ఉన్న వరల్డ్ కప్ ఫోటోను తాజాగా పంచుకుంది. ప్రస్తుతం ఈ ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా.. తాజ్ మహల్ ముందు ఉన్న ఈ ట్రోఫీ చూడడానికి ఫ్యాన్స్ ఎగబడుతున్నారు.వరల్డ్ టూర్‌లో భాగంగా ప్రస్తుతం ప్రపంచకప్ ట్రోఫీ భారత్‌లో ఉంది. జూన్ 27న భారత్‌లో మొదలైన ఈ ట్రోఫీ టూర్ అనేక దేశాలు తిరిగి ఇప్పుడు ఆగ్రాకు చేరుకుంది. ఇక టోర్నమెంట్‌లో పాల్గొనే అన్ని దేశాల్లో ఈ ట్రోఫీ సందర్శన ఉంటుండగా.. భారత్ పర్యటన అనంతరం ఈ ట్రోఫీ ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, వెస్టిండీస్, పాకిస్థాన్, ఫ్రాన్స్ సహా 18 దేశాలను చుట్టనుంది. సెప్టెంబర్ 4న తిరిగి మళ్ళీ భారత్‌కు రానుంది.భారత్‌లో జరుగనున్న మెగాటోర్నీకి అక్టోబర్ 5న తెరలేవనుండగా.. నవంబర్ 19న జరుగనున్న ఫైనల్‌తో వరల్డ్‌కప్ ముగియనుంది. డిఫెండింగ్ చాంపియన్ ఇంగ్లండ్, రన్నరప్ న్యూజిలాండ్ మధ్య జరుగనున్న తొలి పోరుకు ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ మైదానమైన అహ్మదాబాద్ వేదిక కానుంది.

# జగన్ ప్రభుత్వానికి జనసేన అధినేత పవన్ కల్యాణ్ అల్టిమేటం

విశాఖపట్నం ఆగష్టు 17 (ఎక్స్ ప్రెస్ న్యూ స్): జగన్ ప్రభుత్వానికి జనసేన అధినేత పవన్ కల్యాణ్ అల్టిమేటం జారీ చేశారు. విశాఖ భీమిలిలో ప్రభుత్వం ధ్వంసం చేసిన ఎర్రమట్టి దిబ్బలను పవన్ కల్యాణ్ పరిశీలించారు."ఎర్ర మట్టి దిబ్బలు వారసత్వ సంపద. వాటిని కాపాడాలి. ప్రభుత్వం స్పందించకపోతే ఎన్జీటీకి వెళ్తాం. ఎర్రమట్టి దిబ్బలు అరుదైన వారసత్వ సంపద. దాదాపు 1200 ఎకరాల్లో ఉండే ఎర్రమట్టి దిబ్బలు.. ఇప్పుడు 292 ఎకరాలే మిగిలాయి. జాతీయ సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. ఎర్రమట్టి దిబ్బలు ఉన్న ప్రాంతాల్లో బఫర్ జోన్ ఏర్పాటు చేయాలి. దీనిపై వైసీపీ ప్రభు త్వం 48 గంటల్లో చర్యలు ప్రారంభిం చాలి. వేల సంవత్సరా లుగా ఎర్రమ ట్టిదిబ్బలు సహజసిద్ధంగా ఏర్పాడ్డాయి. వైసీపీ నేతలకు చిన్నపాటి కనికరం లేదు. రియల్ ఎస్టేట్ వెంచర్లు, ఎర్రమట్టిదిబ్బల్లో నిర్మాణాలు చేస్తున్నా రు. ఉత్తరాంధ్రా లో దోపిడీ ఆగాలి. ఎర్రమట్టి దిబ్బలపై పర్యా వరణ ప్రేమికులు దృష్టిపెట్టాలి. ఎర్రమట్టి దిబ్బల సమీపంలో మట్టి తవ్వ డానికి వీఎంఆర్డీఏకు ఏం అవసరం?. కలెక్టరేట్ దీనిపై దృష్టి సారించాలి. 1200 ఎకరాలను మొదట నేవీకి ఇస్తే చివరకు 292 ఎకరాలు మిగిలింది. వైసీపీ ప్రభుత్వం వచ్చాక అవి కూడా అన్యాక్రాంతం అవుతున్నాయ్." అని పవన్ కల్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# భారతదేశానికి మరియు ఆస్ట్రేలియాకు మధ్య సాధికార ఆర్థిక సంస్థల పరస్పర గుర్తింపు ప్రణాళిక కు ఆమోదంతెలిపిన మంత్రిమండలి

న్యూఢిల్లీ, ఆగష్టు 17:భారతదేశం ప్రభుత్వం లో పరోక్ష పన్నులు మరియు కస్టమ్స్ సంబంధి కేంద్రీయ మండలి (సిబిఐసి)కి, రెవెన్యూ విభాగానికి మరియు ఆస్ట్రేలియా ప్రభుత్వం లో ఆస్ట్రేలియా బార్డర్ ఫోర్స్ ఒక భాగం గా ఉన్నటువంటి డిపార్ట్ మెంట్ హోం ఎఫైర్స్ కు మధ్య పరస్పర గుర్తింపు ప్రణాళిక (మ్యూచువల్ రికగ్నిశన్ అరేంజ్ మెంట్ ..ఎమ్ఆర్ఎ) పై సంతకాల కు మరియు అనుమోదం ప్రక్రియ కు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన మంత్రిమండలి సమావేశం ఆమోదాన్ని తెలియ జేసింది.

దిగుమతిదారు దేశానికి సంబంధించిన కస్టమ్స్ అధికార వర్గాల ద్వారా వస్తువుల క్లియరెన్స్ కు సంతకందారుడు గా ఉన్న గుర్తింపు కలిగిన మరియు విశ్వసనీయమైన ఎగుమతిదారు సంస్థల కు పరస్పరం ప్రయోజనాల ను అందించాలనేది ఈ అరేంజ్ మెంట్ యొక్క లక్ష్యం గా ఉంది. వరల్డ్ కస్టమ్స్ ఆర్గనైజేశన్ అమలు పరుస్తున్న సేఫ్ ఫ్రేమ్ వర్క్ ఆఫ్ స్టాండర్డ్ స్ తాలూకు ఒక కీలకమైన అంశమే ఈ మ్యూచువల్ రికగ్నిశన్ ఆఫ్ ఆథరైజ్ డ్ ఇకానామిక్ ఆపరేటర్స్. ప్రపంచ స్థాయి లో వ్యాపారానికి ఉన్నత స్థాయి లో వెసులుబాటు ను అందిస్తూనే, సప్లయ్ చైన్ ల సంబంధి భద్రత ను ఆది నుండి అంతం వరకు పటిష్టపరచడం ద్వారా ప్రపంచ వ్యాపారాని కి భద్రత ను సమకూర్చాలి అనేదే దీని ధ్యేయంగా ఉంది. ఈ అరేంజ్ మెంట్ ఆస్ట్రేలియా లో మన ఎగుమతిదారుసంస్థల కు చాలా లాభం చేకూరుతుంది. అంతే కాక దీని తో ఉభయ దేశాల మధ్య వ్యాపార సంబంధాలకు ప్రోత్సాహం అందుతుంది. మ్యూచువల్ రికగ్నిశన్ ఆఫ్ ద ఆస్ట్రేలియన్ ట్రస్టెడ్ ట్రేడర్ ప్రోగ్రామ్ మరియు భారతదేశం లో ఆథరైజ్ డ్ ఇకానామిక్ ఆపరేటర్ ప్రోగ్రామ్ లు రెండు దేశాల కు చెందిన సాధికార ప్రతినిధులు సంతకాలు చేసే తేదీ నుండి అమలు లోకి వస్తాయి. ఇరు దేశాల యొక్క కస్టమ్స్ యంత్రాంగాల సమ్మతి తో ప్రతిపాదిత మ్యూచువల్ రికగ్నిశన్ అరేంజ్ మెంట్ సంబంధి పాఠాని కి తుది రూపు ను ఇవ్వడం జరిగింది.

# తల్లిదండ్రులు మందలించడంతో.. యువతి ఆత్మహత్య

అమరావతి, ఆగష్టు 17: మండల పరిధిలోని పెద్ద మల్లేపల్లి గ్రామంలో యువతి ఇవాళ తన నివాసంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొన్న సంఘటన చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు ఆరా తీశారు. బంధువులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు పెద్దమల్లేపల్లి గ్రామానికి చెందిన పి.రామాంజనేయులు, సావిత్రి దంపతులకు ముగ్గురు పిల్లలు. ఇద్దరు అమ్మాయిలు, ఒక అబ్బాయి. ఇందులో పెద్ద అమ్మాయికి, అబ్బాయికి వివాహం జరిపించాడు.

రామాంజనేయులు మూడవ కూతురు పి.అశ్విని(19)కి వేములపల్లి గ్రామానికి చెందిన తన మేనమామ (సావిత్రి అన్న కొడుకు)తో వివాహం జరపాలని ఇరుకుటుంబ సభ్యులు మాట మంతి జరుపుకున్నారు. విషయం అమ్మాయికి తెలిసి మేనమామ కొడుకుతో సాన్నిహిత్యంగా ఫోన్ సంభాషణ చేస్తున్న విషయం తల్లిదండ్రులు గమనించారు. దీంతో తల్లిదండ్రులు వివాహం నిశ్చయం కాక మునుపే అతనితో మాట్లాడకూడదని మందలించారు. దాంతో అమ్మాయి మనస్థాపానికి లోనై ఇంటిలో ఎవరూ లేని సమయం చూసి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పంచనామా నిమిత్తం తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. దీనిపై ఎస్ఐ రామక్రిష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# భక్తులకు కర్రలు పంపిణీ- ట్రోల్స్‌పై టీటీడీ చైర్మన్ ఆగ్రహం



తిరుపతి, ఆగష్టు 17:తిరుమల అలిపిరి నడక మార్గంలో భక్తులకు కర్రలు పంపిణీ చేయాలన్న టీటీడీ నిర్ణయంపై తీవ్ర విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే. సోషల్ మీడియాలో విపరీతంగా ట్రోల్ చేశారు. ఈ వ్యవహారంపై టీటీడీ (తిరుమల తిరుపతి దేవస్థానం) చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి స్పందించారు. ట్రోల్స్‌ను ఖండించిన ఆయన టవీ శాఖ అధికారుల సూచన మేరకే కర్రలు ఇవ్వాలని నిర్ణయించామని చెప్పారు. కర్రలు ఇచ్చి, బాధ్యతల నుంచి టీటీడీ తప్పుకుంటున్నదని ట్రోల్స్ చేయడం సమంజసం కాదని ఆయన అన్నారు. భక్తులకు ప్రాధాన్యత ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మరో చిరుత బోనులో చిక్కిన ప్రదేశాన్ని భూమన కరుణాకర్‌రెడ్డి, ఈవో ధర్మారెడ్డి పరిశీలించారు. బోనులో చిక్కిన మగ చిరుతకు దాదాపు ఐదేళ్ల వయస్సు ఉంటుందని తెలిపారు.

ఈవో ధర్మారెడ్డి మాట్లాడుతూ.. "ఎస్వీ జూ పార్కు నుంచి చిరుతలు తెచ్చి వదులుతున్నామంటున్నారు. సామాజిక మాధ్యమాల్లో వస్తున్న ఈ తప్పుడు ప్రచారాలను ఖండిస్తున్నాం" అన్నారు

# ఔషధాల నియంత్రణ రంగంలో భారత్, సురినామ్ మధ్య కుదిరిన అవగాహన ఒప్పందానికి మంత్రివర్గం ఆమోదం

న్యూఢిల్లీ, ఆగష్టు 17:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం లో సురినామ్ లో భారత ఫార్మాకోపియా (ఐపి)ను గుర్తించడం కోసం భారత ఆరోగ్య , కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ , సురినామ్ ప్రభుత్వ ఆరోగ్య మంత్రిత్వ శాఖల మధ్య 2023 జూన్ 4న కుదిరిన అవగాహన ఒప్పందం (ఎంఒయు) గురించి చర్చించారు. సురినామ్ లో భారత రాష్ట్రపతి పర్యటన సందర్భంగా ఈ ఒప్పందం కుదిరింది.

ఆయా చట్టాలు , నిబంధనలకు అనుగుణంగా ఔషధాల నియంత్రణ రంగంలో సన్నిహిత సహకారాన్ని పెంపొందించుకోవడం , సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవడం ప్రాముఖ్యతను పార్టీలు గుర్తిస్తాయి. ఈ క్రింది అవగాహనలను చేరుకుంటాయి

సురినామ్ లో తయారు అవుతున్న/లేదా దిగుమతి చేసుకుంటున్న ఔషధాల నాణ్యతను ధృవీకరించడం కోసం సురినామ్ లో ఔషధాల ప్రమాణాల పుస్తకంగా ఇండియన్ ఫార్మాకోపియా (ఐపి)ని ఆమోదించడం

ప్రతి ఐపికి భారతీయ తయారీదారులు జారీ చేసే సర్టిఫికేట్ ఆఫ్ అనాలిసిస్ ను ఆమోదించడం ; సురినామ్ లో ఔషధాల డూప్లికేట్ టెస్టింగ్ ఆవశ్యకతను తొలగించడం;

నాణ్యత నియంత్రణ విశ్లేషణ సమయంలో ఉపయోగించడానికి ఐ పి సి నుండి ఐ పి ఆర్ ఎస్ ను, అపరిశుద్ధ ప్రమాణాలను సహేతుకమైన తక్కువ ఖర్చుతో పొందడం;

జనరిక్ ఔషధాల అభివృద్ధికి మంచి అవకాశం కల్పించడం , సురినామ్ లో సరసమైన ధరలో ఔషధాల లభ్యతకు దోహదపడటం;

రెగ్యులేటరీ ఫ్రేమ్ వర్క్, అవసరాలు, ప్రక్రియలలో ఫార్మాకోపియా అవగాహనను ప్రోత్సహించడం;

ఐ పి మోనోగ్రాఫ్ ల అభివృద్ధికి సంబంధించిన సమాచారం , డాక్యుమెంటేషన్ మార్పిడిని సులభతరం చేయడం

ప్రజారోగ్యానికి సంబంధించిన లేదా దానికి సంబంధించి తమ సేవలను అందించడంలో నియంత్రణ అధికారుల సామర్థ్యాన్ని పెంపొందించడం, ఆయా జనాభా అవసరాలను తీర్చడం

మోనోగ్రాఫ్ లు , భవిష్యత్తు సాంకేతిక పరిజ్ఞానాల అభివృద్ధిలో పరస్పర ప్రయోజనకరమైన రంగాల లో సాంకేతిక సహకారానికి అవకాశాలను అన్వేషించడం. విదేశీ మారకద్రవ్యం ఆదాయానికి దారితీసే వైద్య ఉత్పత్తుల ఎగుమతికి ఈ అవగాహన ఒప్పందం దోహదపడుతుంది. ఇది ఆత్మనిర్భర్ భారత్ దిశగా ఒక ముందడుగు.

భారతీయ ఫార్మాకోపియాకు అంతర్జాతీయ గుర్తింపు, ప్రమాణాల వల్ల భారత ఫార్మాస్యూటికల్ రంగానికి అనేక ప్రయోజనాలు ఉన్నాయి. వీటిలో ఇవి ఉన్నాయి

ఇది ఈ దేశాలకు భారతీయ ఔషధ ఉత్పత్తుల ఎగుమతిని పెంచుతుంది, ఎందుకంటే ఇది డబుల్ రెగ్యులేషన్, టెస్టింగ్ ,పోస్ట్ ఇంపోర్టేషన్ తనిఖీలను తొలగిస్తుంది. తద్వారా భారత ఔషధ ఎగుమతిదారులు పోటీతత్వాన్ని పొంది, వాణిజ్యం మరింత లాభదాయకంగా మారుతుంది.

అంతేకాకుండా దిగుమతి చేసుకునే దేశాలకు సరసమైన ధరల్లో నాణ్యమైన భారతీయ వైద్య ఉత్పత్తులు అందుబాటులోకి వస్తాయి.

దిగుమతి చేసుకునే దేశాల్లోని తయారీదారులు తమ పౌరులకు తక్కువ ధరలో ఔషధాల లభ్యతకు దోహదపడే జెనరిక్ ఔషధాల అభివృద్ధికి మెరుగైన అవకాశాలను కలిగి ఉంటారు.

వివిధ రిఫరెన్స్ ప్రమాణాలు , మలిన ప్రమాణాలు ఈ తయారీదారులకు సహేతుకమైన ఖర్చుతో లభిస్తాయి. రెగ్యులేటరీ విధానాల్లో సమన్వయం భారతదేశం నుండి ఔషధాల ఎగుమతిని పెంచడానికి సహాయపడుతుంది. ఫార్మాస్యూటికల్ రంగంలో విద్యావంతులైన నిపుణులకు మెరుగైన ఉపాధి అవకాశాలకు దోహదపడుతుంది.

ఇండియన్ ఫార్మాకోపియా (ఐపి) అధికారికంగా ఐదు (5) దేశాల– ఆఫ్ఘనిస్తాన్, ఘనా, నేపాల్, మారిషస్ , రిపబ్లిక్ ఆఫ్ సురినామ్ – గుర్తింపు పొందింది.. ఐపిని గుర్తించే దేశాలను ఇంకా విస్తరించాలని మంత్రిత్వ శాఖ భావిస్తోంది.

# శాంతి భద్రతలను కాపాడి.. సమాజాన్ని రక్షించండి.. ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

హైదరాబాద్, ఆగష్టు 17:పోలీసులు శాంతి భద్రతలను పరిరక్షించి సమాజాన్ని కాపాడాల్సిన బాధ్యత పోలీసులపై ఎంతో ఉంటుందని షాద్ నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. ఇటీవల పోలీస్ రిక్రూట్ మెంట్ సెలక్షన్ లో సబ్ ఇన్ స్పెక్టర్ గా ఎంపికైన పట్లోళ్ల స్వాతిని సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ? అమాయకులను ఇబ్బందులకు గురికానివ్వకుండా చూసే బాధ్యత పోలీసులదేనని అన్నారు.

మీరు కొత్తగా పోలీస్ డిపార్ట్ మెంట్ లో చేరుతున్నారని, ప్రజలకు మేలు చేసే విధంగా ప్రవర్తించాలని, మన నియోజకవర్గానికి, మన ఊరికి మంచి పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొండూటి నరేందర్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఇట గణేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎంఎస్ నటరాజన్, చక్కటి వెంకటేష్ క్కో, గుంజల్ పహాడ్ సర్పంచ్ జ్యోతి హన్మంత్ రెడ్డి, స్వాతి ప్రవీణ్ రెడ్డి, సద్గుణ, బాబాయ్ లు లక్ష్మి వెంకట్ రెడ్డి లు పాల్గొన్నారు

# పొంగులేటి ముఖ్య అనుచరుడు తెల్లం వెంకట్రావ్ కాంగ్రెస్ పార్టీకి షాక్

## – ప్రభుత్వ విప్ రేగా కాంతారావు సమక్షంలో బిఆర్ఎస్ లో చేరిక



హైదరాబాద్ /ఖమ్మం ఆగష్టు 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); కాంగ్రెస్ నేత మాజీ ఎంపీ, పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ముఖ్య అనుచరుడు అయిన తెల్లం వెంకట్రావ్ కాంగ్రెస్ పార్టీకి షాకిచ్చారు. నిన్న మొన్నటి వరకు పొంగులేటితో నడుస్తూ కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన ఆయన.. అంతర్గత విబేధాలతో కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరారు. మంత్రులు కేటీఆర్, పువ్వాడ అజయ్ కుమార్, బీఆర్ఎస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు సమక్షంలో హైదరాబాద్‌లో తన అనుచరులతో కలిసి ఆయన గులాబీ కండువా కప్పుకున్నారు. భద్రాచలం, పినపాక, ఇల్లందు, అశ్వరావుపేట, కొత్తగూడెం నియోజకవర్గాల నుంచి కూడా పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్‌ను నమ్ముకుంటే కుక్కతోక పట్టుకుని గోదారి ఈదినట్లేనని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ స్వభావం తెలుసుకోవడానికి తెల్లం వెంకట్రావుకు నెలకంటే ఎక్కువ సమయం పట్టలేదని అన్నారు.తెల్లం వెంకట్రావు 2014లో మహబూబాబాద్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీచేసి ఓడిపోయారు. ఆయన అనంతరం బీఆర్ఎస్‌లో చేరారు. అప్పటి నుంచి బీఆర్ఎస్ భద్రాచలం భద్రాచలం నియోజకవర్గ ఇన్‌చార్జిగా బాధ్యతలు నిర్వర్తించారు. 2018 సాధారణ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. కొన్నినెలల నుంచి పొంగులేటితో కలిసి తన రాజకీయ ప్రయాణాన్ని కొనసాగించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన నాటి నుంచి అక్కడి నేతల వ్యవహారశైలితో తెల్లం ఇబ్బందిపడ్డారని తెలుస్తున్నది. తన రాజకీయ భవిష్యత్తుపై పొంగులేటి ఎలాంటి స్పష్టత ఇవ్వలేదని, పార్టీ వ్యవహారాల్లో తనకు స్థానం కల్పించకపోవడం, పార్టీ ఒంటెద్దుపోకడలు అనుసరించడం వంటి కారణాలతో తెల్లం వెంకట్రావు పార్టీని వీడుతున్నట్లు సమాచారం. కాంగ్రెస్‌లో చేరిన కొద్దిరోజుల్లోనే పొంగులేటి ముఖ్యఅనుచరుడు పార్టీని వీడడం ప్రస్తుతం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో చర్చనీయాంశమైంది. తెల్లం వెంకట్రావ్ కాంగ్రెస్ పార్టీని వీడడం పొంగులేటికి అప్రధ అని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

# భామిని మండలంలో పులి సంచారం - ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు

శ్రీకాకుళం, ఆగష్టు 17:మన్యం పార్వతీపురం జిల్లా భామిని మండల పరిధిలో ఉన్న కొరమ, చిన్నదిమిలి (కాట్రగాఢ) పరిసరాల్లో పెద్ద పులి సంచరిస్తున్నట్లు అటవీశాఖ అధికారులు బుధవారం గుర్తించారు .ఆయా గ్రామాలకు చెందిన కొందరు రైతులు, స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు పెద్ద పులి పాదముద్రలు ఉన్నట్లు కొరమ, చిన్నదిమిలి (కాట్రగాడ)ప్రాంతాల్లో అటవీ శాఖ అధికారులు పరిశీలించి గుర్తించారు. అటవీ శాఖ అధికారులు గుర్తించిన పాద ముద్రికలు పెద్ద పులికి సంభందించవేనని అటవీ శాఖ అధికారులు ఒక నిర్ధారణకు వచ్చారు.కొరమ, చిన్నదిమిలి(కాట్రగడ), పెద్దదిమిలి, కొత్తూరు మండలంలోని కర్లెమ్మ, బడిగాం, సీతంపేట మండలంలోని చిన్నబగ్గా, తదితర ఏజెన్సీ ప్రాంతాల ప్రజలు, రైతులు, గిరిజనులు అప్రమత్తంగా ఉండాలని ఆయా గ్రామాల గ్రామ రెవెన్యూ అధికారులకు తెలియజేసి గ్రామాల్లో దండోరా వేయించి అప్రమత్తం చేసే చర్యలు చేపట్టినట్లు కొత్తూరు అటవీ శాఖ సెక్షన్ అధికారులు, ఫారెస్ట్ గార్డ్ అధికారులు తెలిపారు

సీతంపేట ఏజెన్సీ ప్రాంతమైన దోనుబాయ్ అటవీ ప్రాంతంలో కూడా పెద్ద పులులు సంచరిస్తున్నాయని ఆ ప్రాంతం నుండి ఇటువైపు గా దారితప్పి పెద్ద పులి వచ్చి ఉండవచ్చునని అటవీ శాఖ అధికారి ఒకరు తన అభిప్రాయం తెలిపారు.దీంతో స్థానిక ప్రజలను వి ఆర్వో వినోద్, ఫారెస్ట్, పోలీసు సిబ్బంది అలర్ట్ చేశారు. ముఖ్యంగా రైతులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అధికారులు పులి జాడ కోసం అన్వేషిస్తున్నారు.

# గుజరాత్‌లోని గాంధీనగర్‌లో సాంప్రదాయ వైద్యంపై అంతర్జాతీయ సదస్సు నిర్వహించనున్న ప్రపంచ ఆరోగ్య సంస్థ

న్యూఢిల్లీ, ఆగష్టు 17: గుజరాత్‌లోని గాంధీనగర్‌లో 2023 ఆగస్టు 17, 18 తేదీల్లో సాంప్రదాయ వైద్య విధానంపై ఆయుష్ మంత్రిత్వ శాఖ, ప్రపంచ ఆరోగ్య సంస్థ రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు నిర్వహిస్తున్నాయి. నిర్వహిస్తున్నాయి. సదస్సు వివరాలను ఆయుష్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి వైద్య శ్రీ రాజేశ్ కోటేచా ఈరోజు గుజరాత్‌లోని గాంధీనగర్‌లో మీడియాకు వివరించారు. మీడియా సమావేశంలో ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి శ్రీ లవ్ అగర్వాల్ కూడా పాల్గొన్నారు.

అభివృద్ధి చెందుతున్న దేశాల్లో తొలిసారిగా ప్రపంచ ఆరోగ్య సంస్థ గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో డబ్ల్యూహెచ్ఓ ఏర్పాటు చేసిన గ్లోబల్ సెంటర్ ఆన్ ట్రెడిషనల్ మెడిసిన్స్ ను నెలకొల్పిందని ఆయుష్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి తెలిపారు. 2023 ఆగస్టు 17, 18 తేదీల్లో గాంధీనగర్‌లో ఆయుష్ మంత్రిత్వ శాఖతో కలిసి సాంప్రదాయ వైద్య విధానంపై ప్రపంచ ఆరోగ్య సంస్థ అంతర్జాతీయ సదస్సు నిర్వహిస్తుందన్నారు. ఆరోగ్య రంగంలో ఎదురవుతున్నసవాళ్లను ఎదుర్కోవడంలో సాంప్రదాయ, పరిపూరకరమైన, సమగ్ర వైద్యం అనుసరించాల్సిన వ్యూహాన్ని సదస్సులో చర్చించి ఖరారు చేస్తామన్నారు.

సంపూర్ణ ఆరోగ్య సంరక్షణ కోసం ఆయుష్ మంత్రిత్వ శాఖ సాంప్రదాయ వైద్య వ్యవస్థలను బహుముఖంగా అభివృద్ధి చేయడానికి కార్యక్రమాలు అమలు చేస్తున్నదని శ్రీ రాజేశ్ కోటేచా తెలిపారు. ప్రధానఆరోగ్య సంరక్షణతో పాటు క్యాన్సర్, టీబీ, అంటువ్యాధులు, స్త్రీ, శిశు ఆరోగ్యం వంటి వ్యాధులపై శాస్త్రీయ దృక్పథంతో ఆయుష్ రంగంలో ఆధారాలతో కూడిన పరిశోధనలు జరుగుతున్నాయన్నారు.

సాంప్రదాయ వైద్య రంగంలో భారతదేశ సామర్థ్యాన్ని ప్రదర్శించడానికి జీ-20 రూపంలో ఒక ప్రత్యేక అవకాశం లభించిందని శ్రీ రాజేశ్ కోటేచా అన్నారు. గత 9 సంవత్సరాల కాలంలో భారతదేశం సాంప్రదాయ వైద్య రంగంలో ఎనిమిది రెట్లు అభివృద్ధి సాధించిందని తెలిపిన శ్రీ రాజేశ్ కోటేచా సంవత్సరం చివరి నాటికి దేశవ్యాప్తంగా 12,500 పైగా ఆయుష్ ఆధారిత హెల్త్ వెల్నెస్ సెంటర్లు పనిచేయడం ప్రారంభిస్తాయన్నారు. ఇప్పటికే 8,500 కేంద్రాలు పనిచేస్తున్నాయని వివరించారు.

ఆయుష్ వీసా భారతీయ సాంప్రదాయ ఔషధ వ్యవస్థలను ప్రపంచ వ్యాప్తంగా అందుబాటులోకి తీసుకు వచ్చి సమగ్ర ఆరోగ్య సంరక్షణ రంగంలో నూతన శకానికి నాంది పలుకుతుందని కోటేచా తెలిపారు. సదస్సులో ఏర్పాటు చేస్తున్న ఆయుష్ ఎగ్జిబిషన్ ప్రత్యేక ఆకర్షణగా ఉంటుందన్నారు. వినూతన రీతిలో నిర్వహిస్తున్న ఎగ్జిబిషన్లో ఇంటరాక్టివ్ కియోస్కలను ఏర్పాటుచేసి ఆయుష్ ప్రాధాన్యత వివరిస్తామన్నారు.

ఆయుష్ సాంప్రదాయ వైద్యంపై అతిపెద్ద అంతర్జాతీయ సదస్సును భారత ప్రభుత్వం, ప్రపంచ ఆరోగ్య సంస్థ కలిసి నిర్వహిస్తున్నాయని శ్రీ కోటేచా. తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏర్పాటు చేసిన గ్లోబల్ సెంటర్ ఫర్ ట్రెడిషనల్ మెడిసిన్ ప్రాముఖ్యతను ఆయన వివరించారు. అభివృద్ధి చెందుతున్న దేశంలో ఇటువంటి కేంద్రం ఏర్పాటు కావడం ఇదే తొలిసారి అని ఆయన చెప్పారు.

రెండు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమానికి 30 దేశాల నుంచి ఆరోగ్య మంత్రులు హాజరుకానున్నారు. 90 కి పైగా దేశాలకు చెందిన ప్రతినిధులు, విద్యావేత్తలు, ప్రభుత్వ ప్రతినిధులు మరియు సాంప్రదాయ వైద్య రంగానికి చెందిన ప్రముఖ సంస్థలు ఆయుష్ రంగానికి చెందిన వివిధ అంశాలు చర్చిస్తారు.

భారతదేశ ఆరోగ్య సంరక్షణ రంగం, రంగం సాధించిన పురోగతి, ఎదుర్కొంటున్న సవాళ్లుతదితర అంశాలను శ్రీ లవ్ అగర్వాల్ వివరించారు. ఆరోగ్య రంగంలో భారతదేశం సాధించిన పురోగతి జీ–20 దేశాలకు ప్రయోజనం కలిగిస్తుందని అన్నారు. ప్రపంచ ఆరోగ్య సంరక్షణ రంగంలో జీ–20 దేశాలు కలిసి పనిచేసే అంశానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన కోరారు.

ప్రపంచ దేశాల ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాలకు భారతదేశం అందిస్తున్న సహకారాన్ని శ్రీ లవ్ అగర్వాల్ వివరించారు. . ప్రపంచంలోని మారుమూల ప్రాంతాల్లో ఏర్పాటైన యోగా కేంద్రాలు ప్రజలకు ఆరోగ్య సంరక్షణ అందిస్తున్నాయన్నారు. ఆధునిక, ఆయుష్ వైద్యం ద్వారా భారతదేశం ప్రజలకు సంపూర్ణ ఆరోగ్య సంరక్షణ అందిస్తోందని ఆయన తెలిపారు.

# వినాయక విగ్రహ నిర్మాణ ప్రారంభ పూజ చేసిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్



హైదరాబాద్, ఆగష్టు 17:కాచిగూడ యంగ్ మెన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాల కోసం వినాయక విగ్రహ నిర్మాణానికి ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ప్రారంభ పూజ చేశారు. కాచిగూడ యంగ్ మెన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే వినాయక నవరాత్రుల ఉత్సవాల కోసం ఏర్పాటు చేసే గణేష్ విగ్రహ నిర్మాణ పనుల ప్రారంభానికి, ఈరోజు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ ఉమ రమేష్ యాదవ్ తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పూజ చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని, 45 సంవత్సరాలుగా ఈ శుభ కార్యక్రమాన్ని ఎంతో శోభాయమానంగా నిర్వహిస్తున్న సాయిబాబాని, వారి బృందం సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'ఎన్నికల్లో సమాచార సమగ్రతను, ప్రజల విశ్వాసాన్ని పరిరక్షించడం' అనే అంశంపై అంతర్జాతీయ సదస్సు

న్యూఢిల్లీ, ఆగష్టు 17:"ఎన్నికల్లో సమాచార సమగ్రతను, ప్రజల విశ్వాసాన్ని పరిరక్షించడం" అనే అంశంపై జరిగిన అంతర్జాతీయ సదస్సులో భారత ఎన్నికల కమిషనర్, శ్రీ అరుణ్ గోయెల్ పాల్గొన్నారు. బ్రెజిల్ లోని బ్రసిలియాలో 2023 ఆగస్టు, 14, 15 తేదీల్లో జరిగిన సమావేశాన్ని "ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఫర్ ఎలక్టోరల్ సిస్టమ్స్ – ఐ.ఎఫ్.ఈ.ఎస్." సంస్థ, బ్రెజిల్ లోని ట్రిబ్యునల్ సుపీరియర్ ఎలక్టోరల్ సంయుక్తంగా నిర్వహించాయి.

''మ్యాపింగ్ ఈ.ఎం.బి. కోఆర్డినేషన్ అండ్ కమ్యూనికేషన్ విత్ టెక్నాలజీ అండ్ సోషల్ మీడియా కంపెనీస్" అనే అంశంపై శ్రీ అరుణ్ గోయెల్ ప్రసంగించారు.

2019 లోక్‌సభ ఎన్నికల నుండి అమలులో ఉన్న సామాజిక మాధ్యమ సంస్థలకు స్వచ్ఛంద నీతి నియమావళితో సహా సజావుగా, నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణ కోసం డిజిటల్ యుగంలో సమాచార సమగ్రతను కాపాడేందుకు ఈ.సీ.ఐ. ఆశయాలు, అమలు చేస్తున్న చర్యలు, అనుభవాలను శ్రీ గోయెల్ ఈ సందర్భంగా వివరించారు.

ఎన్నికల సందర్భంలో సమాచార సమగ్రతను కాపాడుకోవడం, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం వంటి క్లిష్టమైన అంశాల పై ఆలోచనాత్మక చర్చలు, ఆలోచనల మార్పిడికి వివిధ దేశాలకు చెందిన ఎన్నికల నిర్వహణ సంస్థలు, నిపుణులు, వాటాదారులు ఈ రెండు రోజుల సమావేశంలో పాల్గొనడం జరిగింది. సాంకేతికత, కమ్యూనికేషన్ ఛానెళ్ళు అభివృద్ధి చెందుతున్నప్పుడు, సమాచారం యొక్క ఖచ్చితత్వం, విశ్వసనీయతను నిర్ధారించడం ప్రజాస్వామ్య ప్రక్రియకు చాలా కీలకమైనది.

వినూత్న వ్యూహాలు, ఉత్తమ అభ్యాసాలు, వివిధ దేశాల నుండి నేర్చుకున్న పాఠాలను అన్వేషించడానికి పాల్గొనేవారికి ఈ సదస్సు ఒక వేదికను అందించింది. సమాచార సమగ్రత సవాళ్ళ కోసం సంస్థాగత వ్యూహాత్మక ప్రణాళిక; వ్యూహాత్మక కమ్యూనికేషన్, ఓటర్ విద్య; తప్పుడు సమాచార సవాళ్ల కోసం సంక్షోభ కమ్యూనికేషన్ ప్రణాళిక; పౌర సమాజంతో సమన్వయం, కమ్యూనికేషన్, విద్యా, మీడియా, రాజకీయ పార్టీలు, భవిష్యత్ సవాళ్ళను అంచనా వేయడం, సాంకేతికత, సామాజిక మాధ్యమాలకు చెందిన సంస్థలతో సమన్వయం చేయడం వంటి అంశాల చుట్టూ ఈ చర్చలు జరిగాయి. జ్ఞానం మరియు అనుభవాల మార్పిడి వంటి అంశాలు ప్రజాస్వామ్య ప్రక్రియలను రక్షించడంలో ప్రపంచ సహకారాన్ని బలోపేతం చేయడానికి దోహదం చేస్తాయి.

# 25వ కార్గిల్ విజయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని 'ఇండియన్ ఆర్మీ క్విజ్ 2023 - బాటిల్ ఆఫ్ మైండ్స్' ప్రారంభం

న్యూఢిల్లీ, ఆగష్టు 17:దేశ యువతలో విజ్ఞానం, ఆత్మవిశ్వాసం పెంచడం కోసం 'బ్యాటిల్ ఆఫ్ మైండ్స్ – ఇండియన్ ఆర్మీ క్విజ్ 2023'ను భారతీయ సైన్యం ఈ రోజు ఢిల్లీ కంటోన్మెంట్‌లోని మానెక్‌షా సెంటర్‌లో ప్రారంభించింది. ఆకర్షణీయమైన లోగోను కూడా ఆవిష్కరించింది. 25వ సంవత్సరం కార్గిల్ విజయ్ దివస్ వేడుకలను ఈ క్విజ్ ద్వారా సైన్యం ప్రారంభించింది. కార్గిల్ యుద్ధంలో భారత సాయుధ దళాలు సాధించిన విజయాన్ని ఈ క్విజ్ స్మరిస్తుంది. దేశానికి విజయాన్ని తెచ్చి పెట్టిన సైనికుల ధైర్యానికి హృదయపూర్వక నివాళి అర్పిస్తుంది. దేశ యువతలో మేధను పెంపొందించడంలో ఉ స్ఫూర్తిని రగిలించడంలో సైన్యం చూపే నిబద్ధతను కొత్తగా ఆవిష్కరించిన లోగో ప్రతిబింబిస్తుంది. గతాన్ని గుర్తు చేయడం, రేపటి నాయకులను రూపొందించడం ఈ కార్యక్రమం లక్ష్యం.

వైస్ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్, లెఫ్టినెంట్ జనరల్ ఎంవీ సుచీంద్ర కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. క్విజ్ పోటీల లోగోను ఏడబ్ల్యుడబ్ల్యుఏ అధ్యక్షురాలు శ్రీమతి అర్చన పాండే ఆవిష్కరించారు. పరమవీర చక్ర అవార్డు గ్రహీతలు సుబేదార్ మేజర్ (గౌరవ కెప్టెన్) యోగేంద్ర సింగ్ యాదవ్ (రిటైర్డ్), సుబేదార్ మేజర్ సంజయ్ కుమార్, దేశంలోని 36 రాష్ట్రాలు ఉ కేంద్రపాలిత ప్రాంతాల పాఠశాలల ప్రిన్సిపాళ్లు కూడా హాజరయ్యారు.

దేశంలోని అన్ని జిల్లాల ప్రాతినిధ్యంతో సుమారు 1.5 లక్షల పాఠశాలలకు ఈ క్విజ్ చేరువవుతుంది. కనీసం 15,000 పాఠశాలల నమోదు ఈ కార్యక్రమం లక్ష్యం. దేశం నలుమూలల నుంచి సుమారు 1.5 కోట్ల మంది విద్యార్థులు పాల్గొంటారని అంచనా. ప్రతి పాఠశాల నుంచి ముగ్గురు విద్యార్థులు, రిజర్వ్‌లో ఒకరితో కూడిన బృందం క్విజ్‌లో పాల్గొంటుంది. కో–ఎడ్యుకేషన్ పాఠశాలల బృందాల్లో కనీసం ఒక విద్యార్థినిని ఉండాలి. పాల్గొనేవారు 10 నుంచి 16 సంవత్సరాల వయస్సులో (ఆరు నుంచి పది తరగతుల వాళ్లు) ఉంటారు. ఈ పోటీని హైబ్రిడ్ పద్ధతిలో, అంటే ఆన్‌లైన్ ఉ ఆఫ్‌లైన్ మార్గాల్లో నిర్వహిస్తారు. ప్రాంతీయ కమాండ్ స్థాయిలో ప్రారంభమై ఇంటర్–కమాండ్‌కు చేరుకుంటుంది. చివరకు జాతీయ స్థాయిలో ముగుస్తుంది.

'బ్యాటిల్ ఆఫ్ మైండ్స్– ఇండియన్ ఆర్మీ క్విజ్ 2023' రెండు దశల్లో జరుగుతుంది. మొదటి దశ ఆన్‌లైన్‌లో జరుగుతుంది. ఇక్కడ విద్యార్థుల మేధస్సుకు పరీక్ష ఉంటుంది. ఆన్‌లైన్ రౌండ్‌లో విజయం సాధించిన పాఠశాలలు రెండో దశకు చేరుకుంటాయి. అంటే, ప్రాంతీయ కమాండ్ స్థాయి ఆఫ్‌లైన్ పోటీ గ్రాండ్ ఫినాలేతో ముగుస్తుంది. ఇక్కడ, జ్ఞానం, సామర్థ్యానికి సంబంధించిన పరీక్షలను విద్యార్థులు ఎదుర్కొంటారు, అత్యంత అర్హులైన విజేతలు తదుపరి దశకు వెళ్తారు.

ఆకర్షణీయమైన బహుమతులు – పాఠశాలలు, విద్యార్థులు, వారితో పాటు వచ్చే ఉపాధ్యాయులకు 4 కోట్ల రూపాయలకు పైగా బహుమతులు అందుతాయి. తొలి 12 పాఠశాలలకు బస్సులు, విద్యార్థులు ఉ ఉపాధ్యాయులకు 360కి పైగా ల్యాప్‌టాప్‌లు అందిస్తారు.

'టీచ్ ఇండియా' ద్వారా, బోధన ఆధారిత అభ్యాసానికి ప్రాధాన్యతనిచ్చే విస్తృత సందేశం ఈ క్విజ్ ద్వారా ప్రచారం అవుతుంది. దేశ నిర్మాణంలో భారత సైన్యం పాత్ర, కార్గిల్ విజయం, భారత సైన్యంలో వచ్చిన మార్పుల గురించి కూడా ఈ క్విజ్ సమాజానికి చాటి చెబుతుంది.

విద్యార్థుల సాధారణ అవగాహనను పరీక్షించడం అనే విషయానికి మించి ఈ క్విజ్ జరుగుతుంది. సంస్కృతి, శాస్త్రం ఉ సాంకేతికత, ఆవిష్కరణల జ్ఞానాన్ని పరీక్షించుకోవడానికి క్షేత్రస్థాయిలో ఒక శక్తివంతమైన వేదికను దేశ యువతకు ఈ క్విజ్ అందిస్తుంది. భవిష్యత్తులో, దేశ నిర్మాణంలో తాము పోషించాల్సిన పాత్రపైనా విద్యార్థులకు అవగాహన కల్పిస్తుంది.

'ఇండియన్ ఆర్మీ క్విజ్ 2023' లోగో, పేరు, ట్యాగ్‌లైన్ భారతీయ సైన్యం ఘన వారసత్వాన్ని, ప్రాముఖ్యతను సూచిస్తాయి. లోగో ఆకారం ఐక్యత, క్రమశిక్షణను గుర్తు చేస్తాయి. లోగో రంగులు బలం, స్థితిస్థాపకతను ప్రతిబింబిస్తాయి.

# అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ కట్టించి వెంటనే ఇవ్వాలి.. లేగ రామ్మోహన్ రెడ్డి.




మహబూబాబాద్, ఆగష్టు 17:(నేటినిజం ప్రతినిధి): బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి పిలుపు మేరకు పెద్ద వంగర మండలంలో బిజెపి ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టి అనంతరం తహశీల్దార్ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఇండ్లు లేని నిరుపేదల కోసం డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిం చామని ఎంతో గొప్పగా ఆర్భాటంగా చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం.... 9 సంవత్సరాలు గడుస్తున్న పేదలకు ఇంకా డబుల్ బెడ్ రూమ్ ఇల్లును ఇవ్వలేక పోతుందని ,కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద పేదలకు ఇల్లు కట్టించి ఇవ్వమని రాష్ట్ర ప్రభుత్వానికి తన వాటాగా కోట్ల రూపాయలు విడుదల చేసిన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఎందుకు ఇంకా ఇవ్వట్లేదు అని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ కట్టించి వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీరితో పాటు జాయింట్ కన్వీనర్ సుంకర్నేని కోటేశ్వర రావు, మానుకోట జిల్లా ఉపాధ్యక్షులు రంగు రాములు, మండల అధ్యక్షుడు బొమ్మరబోయిన సుధాకర్,సోమన్న, సాయిని ఝాన్సీ రవి,జలగం ఆనంద్, కాసాని సత్తన్న యాదవ్ పాల్గొన్నారు.

# పెలిప్పర్ హోల్డ్‌కో ఎస్ఏఆర్ఎల్ ద్వారా ఐబీఎస్ సాఫ్ట్‌వేర్ పీటీఈ లిమిటెడ్ యొక్క నిర్దిష్ట వాటాను కొనుగోలుకు సీసీఐ ఆమోదం

న్యూఢిల్లీ, ఆగష్టు 17:పెలిప్పర్ హోల్డ్‌కో సంస్థ ఎస్ఏఆర్ఎల్ ఐబీఎస్ సాఫ్ట్‌వేర్ పీటీఈ లిమిటెడ్ యొక్క నిర్దిష్ట వాటాను కొనుగోలు చేయడాన్ని కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ఆమోదించింది. ప్రతిపాదిత కలయిక టెక్‌వేర్ సింగపూర్ హోల్డింగ్స్ పీటీఈ నుండి ఐబీఎస్ సాఫ్ట్‌వేర్ పీటీఈ లిమిటెడ్ (టార్గెట్) యొక్క పూర్తి డైల్యూటెడ్ ప్రాతిపదికన జారీ చేయబడిన షేర్ క్యాపిటల్‌లో దాదాపు 30% కొనుగోలుకు సంబంధించినది. ఇందులో పెలిప్పర్ హోల్డ్‌కో ఎస్ఏఆర్ఎల్ సంస్థ (అక్వైరర్) ద్వారా బ్లాక్‌స్టోన్ ఇంక్ (విక్రేత) యొక్క పోర్ట్‌ఫోలియో కంపెనీ.

అక్వైరర్ అనేది అపాక్స్ పార్టనర్స్ ఎల్ఎల్పీ (ఏపీ)చే సలహా ఇవ్వబడిన పెట్టుబడి నిధుల ద్వారా పరోక్షంగా పూర్తిగా స్వంతం చేసుకున్న ప్రత్యేక-ప్రయోజన-వాహనం. ఏపీ అనేది యునైటెడ్ కింగ్‌డమ్ చట్టాల క్రింద పొందుపరచబడిన పరిమిత బాధ్యత భాగస్వామ్యం మరియు అనేక పరిశ్రమల రంగాలలో పెట్టుబడులు పెట్టే ప్రైవేట్ ఈక్విటీ ఫండ్‌లకు పెట్టుబడి సలహా సేవలను అందించే అనేక సంస్థల మాతృ సంస్థ. అక్వైరర్ భారతదేశంలో చురుకుగా లేదు భారతదేశంలో ఎటువంటి ప్రణాళి కాబద్ధమైన వ్యాపార కార్యకలాపాలను కలిగి ఉండలేదు. టార్గెట్ అనేది ఐబీఎస్ గ్రూప్ ఆఫ్ కంపెనీల (టార్గెట్ గ్రూప్) యొక్క మాతృ సంస్థ. ఇది ప్రధానంగా విమానయాన పరిశ్రమ మరియు ప్రయాణ పరిశ్రమ కోసం ప్రధానంగా సాఫ్ట్‌వేర్ విక్రేతగా చురుకుగా ఉంటుంది.

టార్గెట్ దాని స్వంత ప్రస్తుత కస్టమర్లకు, ప్రధానంగా విమానయానం, టూర్ ఌ క్రూయిజ్, హాస్పిటాలిటీ మరియు ఇంధన వనరుల పరిశ్రమల కు కూడా ఐడీ సేవలను అందిస్తుంది. టార్గెట్ గ్రూప్ ప్రధానంగా ప్రపంచ వ్యాప్తంగా ట్రావెల్ పరిశ్రమకు సాఫ్ట్‌వేర్ సొల్యూషన్ల ప్రొవైడర్‌గా క్రియాశీలకంగా ఉంది. విమానయానం, టూర్ ఌ క్రూయిజ్, హాస్పిటాలిటీ మరియు ఎనర్జీ రిసోర్స్ పరిశ్రమలలోని కస్టమర్ల కోసం మిషన్-క్లిష్టమైన కార్యకలాపాలను నిర్వహిస్తుంది. విమానయాన పరిశ్రమ కవర్ ఫ్లీట్ మరియు సిబ్బంది కార్యకలాపాలు, ఎయిర్‌క్రాఫ్ట్ నిర్వహణ, ప్రయాణీకుల సేవలు, లాయల్టీ ప్రోగ్రామ్‌లు, సిబ్బంది ప్రయాణం ఌ ఎయిర్-కార్గో నిర్వహణ కోసం టార్గెట్ గ్రూప్ యొక్క పరిష్కారాలను అందిస్తోంది. టార్గెట్ గ్రూప్ హాస్పిటాలిటీ కంపెనీలు మరియు ఛానెల్ గ్లోబల్ నెట్‌వర్క్‌కు హోటల్ రూమ్ ఇన్వెంటరీ, రేట్లు మరియు లభ్యతను అందించే రియల్ టైమ్ బీ2బీ మరియు బీ2బీ డిస్ట్రిబ్యూషన్ ప్లాట్‌ఫారమ్‌ను కూడా నడుపుతుంది. టూర్ మరియు క్రూయిజ్ పరిశ్రమ కోసం, టార్గెట్ గ్రూప్ సమగ్ర కస్టమర్-సెంట్రిక్, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ను అందిస్తుంది, ఇది ఆన్‌షోర్, ఆన్‌లైన్ మరియు ఆన్-బోర్డ్ సొల్యూషన్‌లను కవర్ చేస్తోంది. అదనంగా, టార్గెట్ గ్రూప్ దాని ప్రస్తుత బాహ్య కస్టమర్ బేస్‌కు ఎక్కువగా ఐడీ సేవలను అందిస్తుంది, కన్సల్టింగ్, డేటా మైగ్రేషన్, టెస్టింగ్‌కు మద్దతు, కొత్త యాప్‌లను రూపొందించడం వంటివి అందిస్తుంది. టార్గెట్ గ్రూప్ యొక్క కన్సల్టింగ్ మరియు డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ వ్యాపారం దాని వినియోగదారుల యొక్క డిజిటల్ పరివర్తన కార్యక్రమాలను నడపడంపై దృష్టి పెడుతుంది, దాని డొమైన్ పరిజ్ఞానం, డిజిటల్ సాంకేతికతలు మరియు ఇంజనీరింగ్ నైపుణ్యం కలిగి ఉంది. ఈ కొనుగోలుకు సంబంధించి సీసీఐ యొక్క వివరణాత్మక ఆర్డర్ వెలువడాల్సి ఉంది.

# శరీర అవయవ దానంపై ప్రజల్లో మరింత అవగాహన పెరగాలి

## -అఖిల భారత శరీర అవయవ దాతల సంఘం వ్యవస్థాపకురాలు డాక్టర్ కాట్రగడ్డ భారతి



హైదరాబాద్ ఆగష్టు 17 (ఎక్స్ ప్రెస్ న్యూ స్ఈతెలంగాణ వంజరి సంఘం ఆధ్వర్యంలో తార్నాక సంఘ కార్యాలయంలో జరిగిన 77వ స్వతంత్ర వేడుక దినోత్సవంలో భాగంగా శరీర అవయవ దానం పై అవగాహన సదస్సును నిర్వహించారు. అఖిలభారత శరీర అవయవదాతల సంఘం తెలంగాణ విభాగం మరియు తెలంగాణ వంజరి సంఘం సంయుక్త నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో శరీర అవయవ దానంపై ప్రజల్లో మరింత అవగాహన పెరగాల్సిన అవసరం ఉందని వీటిపై విస్తృత ప్రచారం జరగాల్సిన అవసరం ఉందని వక్తలు అభిప్రాయపడ్డారు. శరీర అవయవ దానం పట్ల వంజరి కులస్తులు అవగాహన పెంచుకొని వీటిని ప్రోత్సహించాలని మరొకరికి పునర్జన్మనూతన జీవిత అవకాశాలు మెరుగుపరిచే విధంగా ,మానవతాస్ఫూర్తితో మనుషులంతా ముందుకు రావాలనిసమావేశం అభిప్రాయం వ్యక్తం చేసింది. ఇటీవల ప్రపంచ అవయవధానం ఆగస్టు 6 నుండి 13 వరకు 20 వారోత్సవాలు నిర్వహించిన సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో విస్తృతంగా అవగాహన సదస్సులు నిర్వహించిన అఖిల భారత శరీర అవయవ దాతల సంఘం వ్యవస్థాపకురాలు డాక్టర్ కాట్రగడ్డ భారతి సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ గూడూరు సీతామహాలక్ష్మి లను సమావేశం అభినందించింది . అఖిలభారత శరీర అవయవదాతల సంఘం తెలంగాణ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులుపోత్నాక్( పిట్టల) అంజయ్య వంజరి ఈ కార్యక్రమంలో తెలంగాణ వంజరి సంఘం అధ్యక్షులు కాలేరు నరేష్ ప్రధాన కార్యదర్శి కందారి వెంకటేశం కోశాధికారి కాలేరు అమరేందర్ సలహాదారులు కాలేరు రామోజీ మాజీ అధ్యక్షులు కాలేరు విశ్వనాథం అఖిలభారత శరీర అవయవదాతల సంఘం తెలంగాణ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గురు ప్రకాష్ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు

# భారతీయ విద్యార్థులకు షాక్ ?.21 మందిని వెనక్కి పంపిన అమెరికా ఇమ్మిగ్రేషన్ అధికారులు

న్యూఢిల్లీ, ఆగష్టు 17: అమెరికాలో భారతీయ విద్యార్థులకు చుక్కెదురైంది. 21 మంది భారతీయ విద్యార్థులను అమెరికా ఇమ్మిగ్రేషన్ అధికారులు వెనక్కి పంపించారు. పలు వర్సిటీల్లో ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లిన విద్యార్థులను సరైన పత్రాలు లేవనే కారణంతో అమెరికా ఇమ్మిగ్రేషన్ అధికారులు వెనక్కి పంపించారు.

విద్యార్థుల మెయిల్స్, సోషల్ మీడియా అకౌంట్లు చూసి తిప్పి పంపించినట్లు తెలుస్తోంది.

అట్లాంటా, శాన్‌ఫ్రాన్సిస్కో, షికాగో నుంచి మొత్తంగా 21 మంది విద్యార్థులను ఎయిర్ ఇండియా విమానంలో తిప్పి భారత్‌కు పంపించారు.

వెనక్కి పంపిన వారిలో 16 మంది తెలుగు విద్యార్థులున్నారు.. అమెరికా నుంచి ఒక్కసారి డిపోర్ట్ అయితే మరో అయిదేళ్ల వరకూ అక్కడి వెళ్లలేరు..

అన్ని పత్రాలు సక్రమంగా ఉన్నా తిప్పి ఎందుకు పంపుతున్నారో అంటూ విద్యార్థుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..

భారతీయ విదేశాంగ శాఖ అధికారులు జోక్యం చేసుకుని న్యాయం చేయాలని వేడుకుంటున్నారు..

# దేశీయ యుద్ధ నౌక వింధ్యగిరికి మొత్తం 4000 టన్నుల ప్రత్యేక ఉక్కును సరఫరా చేసిన సెయిల్; రక్షణ రంగంలో ఆత్మనిర్భరతకు ప్రతీక

న్యూఢిల్లీ, ఆగష్టు 17:దేశ రక్షణ పట్ల తన నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ, స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా (సెయిల్) భారతదేశపు ఆరవ స్వదేశీ యుద్ధనౌక వింధ్యగిరి నిర్మాణం కోసం మొత్తం 4000 టన్నుల ప్రత్యేక ఉక్కును సరఫరా చేసింది. ఈ యుద్ధ నౌక పి 17ఎ చొరవలో భాగం, దీనిని భారత నావికాదళం చేపట్టగా, ఎం/ఎ స్ గార్డెన్ రీచ్ షిప్‌బిల్డర్స్ అండ్ ఇంజినీర్స్ లిమిటెడ్ (జిఆర్ఎస్ఇ) దీనిని నిర్మిస్తోంది. ఈ యుద్ధనౌకను 17, 2023న గౌరవ భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపదీ ముర్ము ప్రారంభించనున్నారు.

వింధ్యగిరి కోసం సెయిల్ సరఫరా చేసిన ఉక్కు డిఎంఆర్ 249 ఎ గ్రేడ్ హెచ్ఆర్ షీట్లు, ప్లేట్లను కలిగి ఉంది.

ప్రాజెక్టు పి 17ఎ కింద ఏడు నౌకలను ప్రారంభించాలన్న కీలక కృషి, ఉద్దేశ్యం ఉన్నాయి. వింధ్యగిరిని ప్రారంభించడం అన్నది ఆరవ నౌకను విజయవంతంగా నిర్మించడాన్ని సూచిస్తుంది. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులో సెయిల్ భాగస్వామ్యం అన్నది భారత రక్షణ రంగంలో దేశీయ వృద్ధిని, ఆవిష్కరణలను పెంపొందించాలన్న స్థిరమైన అంకిత భావానికి ఉదాహరణగా నిలుస్తుంది.

దేశానికి గర్వకారణమైన ఐఎన్ఎస్ విక్రాంత ప్రారంభానికి సెయిల్ విశేషమైన సహకారాన్ని అందించడంలో దోహదం చేసిన వెంటనే ఈ ముఖ్యమైన మైలురాయి రావడం ఒక విశేషం. ఈ విమాన వాహక నౌక నిర్మాణం కోసం సెయిల్ మొత్తం 30వేల టన్నుల ప్రత్యేక ఉక్కును అందించింది.

# వంతెనలు, ఇతర నిర్మాణాల రూపకల్పన & నిర్మాణాన్ని సమీక్షించేందుకు డిజైన్ విభాగాన్ని ఏర్పాటు చేసిన ఎన్‌హెచ్ఎఐ

న్యూఢిల్లీ, ఆగష్టు 17:దేశవ్యాప్తంగా జాతీయ రహదారులు, ఆర్ఇ గోడల, సొరంగాలు, కట్టడాలు, వంతెనల ప్రణాళిక, రూపకల్పన, నిర్మాణం, నిర్వహణ కోసం విధానాన్ని, మార్గదర్శనాలను రూపొందించి, వంతెనల, ప్రత్యేక కట్టడాలు లేదా నిర్మాణాల, సొరంగాల నమూనా, నిర్మాణాలను సమర్ధవంతంగా సమీక్షించేందుకు ఎన్‌హెచ్ఎఐ డిజైన్ డివిజన్‌ను ఏర్పాటు చేసింది.

ఈ విభాగం ప్రాజెక్టు సంసిద్ధత, నూతన వంతెనల నిర్మాణం, పాత/దెబ్బతిన్న వంతెనలు, కీలక వంతెనల, నిర్మాణాల, సొరంగాలు, ఆర్ఇ గోడల ఆరోగ్యాన్ని పరీక్షించేందుకు సాధనాలను సమీక్షిస్తుంది. జూన్ 2023 తరువాత డిపిఆర్‌లు ప్రారంభించి, డిపిఆర్ దశలో ఉన్న స్వతంత్ర బ్రిడ్జిలను, ప్రత్యేక నిర్మాణాలను కూడా ఇది సమీక్షిస్తుంది.

ఇందుకు అదనంగా, నిర్మాణ పద్ధతులు, తాత్కాలిక నిర్మాణాలు, లిఫ్టింగ్ అండ్ లాంచ్ పద్ధతులు, 200 మీటర్ల కంటే ఎక్కువ విస్తీర్ణంలో ఎంపిక చేసిన వంతెనలు, నిర్మాణాల ప్రీస్ట్రెస్సింగ్ పద్ధతులు ద్వారా యాదృచ్ఛిక ప్రాతిపదికన ఈ విభాగం సమీక్షిస్తుంది.

ఇదికాక, సాగుతున్న ప్రాజెక్టులలో 200 మీటర్ల కన్నా ఎక్కువ ఎత్తు ఉన్న సాగుతున్న అన్ని వంతెనలు/ నిర్మాణాల నమూనాల సమీక్షను చేపడతారు. వీటితోపాటుగా, 60 మీటర్ల కంటే ఎక్కువ విస్తీర్ణంలో గల ఇతర వంతెనలు, 200 మీటర్ల కంటే ఎక్కువ విస్తీర్ణంలోని నిర్మాణాలు ఌ సొరంగాలు, 10 మీటర్ల కంటే ఎక్కువ ఎత్తు గల ఆర్ఇ గోడలు, ఇతర ప్రత్యేక నిర్మాణాల నమూనాలను యాధృచ్ఛిక ప్రాతిపదికన సమీక్షించడం జరుగుతుంది.

## భాగస్వాములను చేసుకుంటుంది.

ఇందుకు అదనంగా, ఇండియన్ అకాడమీ ఆఫ్ హైవే ఇంజనీర్స్ (ఐఎహెచ్ఇ) ద్వారా వంతెనలు, సొరంగాలు, ఆర్ ఇ గోడల రూపకల్పన, నిర్మాణం, పర్యవేక్షణ ఌ నిర్వహణ వంటి వివిధ అంశాలపై ఎంఒఆర్టిహెచ్, ఎన్‌హెచ్ఎఐ, ఎన్‌హెచ్ఐడిసిఎల్ అధికారులకు, కాంట్రాక్టర్లు/ కన్సల్టెంట్ల సిబ్బందికి సర్టిఫికేషన్ కోర్సులను నోయిడాలోని ఇండియన్ అకాడెమి ఆఫ్ హైవే ఇంజినీర్లు (ఐఎహెచ్ఇ), పూణెలోని ఇండియన్ రైల్వేస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సివిల్ ఇంజినీరింగ్ (ఐఆర్ఐసిఇఎల్)కు సర్టిఫికేషన్ కోర్సులను విభాగం నిర్వహిస్తుంది. వంతెనల ఇన్వెంటరీ (పట్టిక), డ్రాయింగ్‌లు, దెబ్బతిన్న వంతెనల గుర్తింపు కోసం, వాటి మరమత్తు, నిర్మాణం కోసం వార్షిక ప్రణాళికను రూపొందించే నిమిత్తం డిజైన్ విభాగం ఐటి ఆధారిత పర్యవేక్షణ వ్యవస్థను అభివృద్ధి చేస్తుంది.

# రాష్ట్రంలో పురాతన కట్టడాలు, చారిత్రిక సంపద పరిరక్షణకు ప్రభుత్వం పెద్దపీట




హైదరాబాద్, ఆగష్టు 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: చారిత్రక కట్టడాలు, చారిత్రక సంపద పరిరక్షణకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా పురావస్తు శాఖ రాష్ట్రంలోని చారిత్రక ప్రాంతాలలో తవ్వకాలు జరిపి అరుదైన కళాఖండాలను, చారిత్రక సంపదను గుర్తించి వాటిని పరిరక్షిస్తోంది. గుర్తించిన ఈ సంపదను సంరక్షిండమే కాకుండా వాటిని దేశ విదేశాలలో ప్రదర్శించి తెలంగాణ చారిత్రక వైభవాన్ని ప్రపంచ దేశాలకు తెలియపరుస్తోంది. రాష్ట్రంలోని మ్యూజియంల నిర్వహణ పై కూడా ప్రత్యేక శ్రద్ధవహిస్తోంది. పురాతన మ్యూజియంల పునరుద్దరణ, నూతన మ్యూజియంల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించి అమలుచేస్తోంది. అందులో కొన్ని నిర్మాణదశలో ఉన్నాయి. మన చారిత్రక వైభవాలను వెలికితీసేందుకు కొత్తతవ్వకాలను జరిపేందుకు వ్యూహం రచించింది. యాదాద్రి భువనగిరి జిల్లాలోని మూటకొండూరు మండలం చాడ గ్రామంలో చారిత్రక సంపద ఉన్నట్లు గుర్తించి అక్కడ తవ్వకాలు జరిపేందుకు కేంద్ర ప్రభుత్వ అనుమతిని కోరింది. అదేవిధంగా, సూర్యాపేట జిల్లాలోని ప్రముఖ బౌద్ధ కేంద్రం ఫణిగిరి లో కూడా తవ్వకాలను చేపట్టాలని నిర్ణయించింది.

## కళాఖండాల ప్రదర్శన,మ్యూజియంల నిర్వహణ

రాష్ట్రంలోని ఫణిగిరి, ధూళికట్ట, నేలకొండపల్లి ప్రాంతాలలో లభించిన క్రీ.శ. 2వ శతాబ్దానికి చెందిన అరుదైన బౌద్ధ ఆరామాలకు చెందిన శిల్పకళా సంపదను న్యూయార్క్ పట్టణంలోని మెట్రోపాలిటన్ మ్యూజియంలో 2023 జూలై 17 నుండి నవంబర్ 23 వరకు ప్రదర్శించడం ద్వారా అక్కడి చరిత్రకారులను మరోసారి ఆకట్టుకోనుంది. ఈ శిల్పకళా సంపదనే కొరియాలోని నేషనల్ మ్యూజియంలో 2022 డిసెంబర్ 23 నుండి 14 ఏప్రిల్ 2024 వరకు నిర్వహించే ప్రదర్శనలో కూడా ఏర్పాటుచేయనుంది.

కరీంనగర్ జిల్లాలోని గాంధి సెంచరి మ్యూజియం పునర్వ్యవస్థీకరణకు 9.80 కోట్ల రూపాయలతో రూపొందించిన అంచనాలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ బుద్ధవనం లోని బుద్దిస్ట్ మ్యూజియంలో చారిత్రక అంశాల వివరణ, కళాఖండాల ప్రదర్శనకు సిద్ధంచేస్తోంది. వరంగల్ లో మరో మ్యూజియం ఆధునికరించేందుకు 3కోట్ల రూపాయలకు పరిపాలనా ఆమోదముద్ర వేశారు.

## చారిత్రక తవ్వకాలలో లభించిన సంపద

మహబూబ్ నగర్ జిల్లాలో పురావస్తు శాఖ జరిపిన తవ్వకాలలో 229 కాపర్ నాణాలు లభించాయి. వీటిని 2022మే 16న స్వాధీన పరచుకుని పరిశీలనలు జరిపింది. ఇవి 1626 నుండి 1672 మధ్యకాలానికి చెందిన కూలీకుతుబ్ షాకు, 1672 నుండి 1686 మధ్యకాలానికి చెందిన అబ్దుల్ హసన్ షా కు చెందినవిగా గుర్తించింది. ఈస్ట్ ఇండియా కంపెనీకి చెందిన 5 పెద్ద కాపర్ నాణాలు, 16వ శతాబ్దానికి చెందినవిగా గుర్తించిన కుతుబ్ షాకి చెందిన 95 చిన్న కాపర్ నాణాలను వరంగల్ జిల్లా మట్వాడ పోలీస్ స్టేషన్ నుండి 2022 ఆగష్టు 19న స్వాధీన పరచుకుని భద్రపరిచింది. రంగారెడ్డిజిల్లా తలకొండపల్లి తహసిల్దార్ కార్యాలయం నుండి ఆధునిక కాలానికి చెందిన మరో కాపర్ నాణెమును 2022 డిసెంబర్ 29న స్వాధీనపరచుకుంది. జయశంకర్ భూపాలపల్లిలో 2023 జనవరి 6 వ తేదిన 17, 18 శతాబ్దాలకు చెందిన మరికొంత అరుదైన చారిత్రక సంపదను పురావస్తు శాఖ స్వాధీన పరచుకుంది. అందులో 41 వెండి నాణాలు, 2 రాగి నాణాలు, 4 ఇత్తడి ఉంగరాలు, 1 ఇత్తడి రేకు ఉన్నాయి. ఇవి మొఘల్ కాలానికి చెందినవిగా గుర్తించారు.

## చారిత్రక ఆనావళ్ల పునర్ వ్యవస్థీకరణ

రాష్ట్రంలోని చారిత్రక ప్రదేశాలలో మరిన్ని తవ్వకాలు జరిపి చారిత్రక ఆనవాళ్లను, చారిత్రక సంపదను వెలికితీసేందుకు, వాటిని పరిరక్షించేందుకు పురావస్తు శాఖ వివిధ సంస్థలతో ఒప్పందం కుదుర్చుకుంది. అందులో భాగంగా గోల్కొండలోని కూలికుతుబ్ షా టూంబ్స్ లో, సంతోష్ నగర్ లోని పైగా టూంబ్స్ లో పరిశోధనలు నిర్వహించేందుకు ఆగాఖాన్ ట్రస్టుతో ఒప్పందం కుదుర్చుకుంది. స్వదేశీ దర్శన్ గ్రాంట్ పథకం కింద రూ.2780 లక్షల నిధులు ఖర్చుచేస్తోంది. చార్మినార్ లోని మక్కామసీద్ లో పరిశోధనలు నిర్వహించి, ఆ ప్రాంతంలోని చారిత్రక కట్టడాలకు మరమ్మత్తులు చేసేందుకు,



మౌళిక వసతులు కల్పించేందుకు రూ. 8.48 కోట్లను వ్యయం చేస్తోంది. ఈ నిధులను మైనారిటీ వెల్ఫేర్ శాఖ అందిస్తోంది. ఖిలాషాపూర్ లో శిథిలమైన ఉత్తర దక్షిణ ప్రహరీ కోట గోడల పునరుద్దరణను రూ. 1 . 26 కోట్లతో చేపట్టింది. యాదాద్రి భువనగిరి జిల్లాలలోని కొలనుపాక గ్రామంలో ఉన్న పురాతన ఆలయాల అభివృద్ధికి రూ.200 లక్షలను ఖర్చుచేసింది. ఈ నిధులను యాదాద్రి టూరిజం డెవల్మెంట్ అథారిటీకి విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్ర టూరిజం అభివృద్ధి శాఖ సహకారంతో రూ. 135 లక్షలను వెచ్చించి ఖమ్మం జిల్లాలోని నేలకొండపల్లి వద్ద గల బుద్దిస్ట్ స్తూపం వద్ద యాత్రికుల సౌకర్యార్థం మౌళిక వసతులను కల్పించింది. ఆదిలాబాద్ జిల్లాలోని ఉట్నూర్ కోట అభివృద్ధి కోసం రూ.230 లక్షల అంచనా వ్యయంతో ప్రణాళిక రూపొందించింది. ములుగు జిల్లా రామప్ప దేవాలయ పరిసర ప్రాంతాల్లోని చిన్న చిన్న గుళ్ల అభివృద్ధి కోసం రూ. 1200 లక్షల అంచనా వ్యయంతో తయారుచేసిన ప్రాజెక్టు అగ్రిమెంట్ దశలో ఉంది. వనపర్తి జిల్లాలోని ఘణ్ పూర్ వద్ద గల జామియా మసీద్ అభివృద్ధి పనులు చివరిదశకు చేరుకున్నాయి. ఇందుకు గాను పురావస్తుశాఖ రూ. 85 లక్షలు ఖర్చు చేసింది. గన్ ఫౌండ్రి లోని పురావస్తుశాఖ డైరెక్టర్ కార్యాలయంలో ఫోటోగ్రఫీ విభాగానికి ఉపయోగిస్తున్న పురాతన భవన అభివృద్ధి కోసం రూ. 20 లక్షలు ఖర్చు చేసింది. జనగాం జిల్లా బమ్మెర పోతన గ్రామంలో గల బమ్మెర పోతన సమాధి పరిరక్షణ కోసం రూ. 75 లక్షలు ఖర్చు చేసింది. వరంగల్ జిల్లా మ్యూజియం అభివృద్ధి కోసం రూ. 50 లక్షలు ఖర్చుచేసింది.

హైదరాబాద్ సెయిలింగ్ క్లబ్ సమీపంలోని సైదాని మా బావి, టూంబ్స్ పరిరక్షణ, చార్మినార్ లోని బాద్- షాహి అషూర్ ఖానా అభివృద్ధి కోసం షేక్ పేట్ లోని షేక్ పేట్ సరాయి అభివృద్ధి కోసం ఆగాఖాన్ పౌండేషన్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్ మెంట్ శాఖలతో పురావస్తు శాఖ రాత పూర్వకంగా ఒప్పందం కుదుర్చుకుంది.

# నిర్మల్ మాస్టర్ ప్లాన్ పై అవగాహన రహిత ఆరోపణలు సరికాదు.. గంద్రత్ ఈశ్వర్




ఆదిలాబాద్, ఆగష్టు 17: నిర్మల్ మాస్టర్ ప్లాన్ పై అవగాహన రహిత ఆరోపణలు చేయడం సరికాదని మున్సిపల్ చైర్మన్ గంద్రత్ ఈశ్వర్ అన్నారు. గురువారం పురపాలక సంఘం కార్యాలయం చైర్మన్ ఛాంబర్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ? 220 జీవో ప్రకారం మాస్టర్ ప్లాన్ ఆమోదించారని చేస్తున్న ఆరోపణలు ఆధారాలతో రుజువు చేస్తే తన పదవికి రాజీనామా చేయటానికి సిద్ధంగా ఉన్నానన్నారు. ఆధారాలతో రుజువు చేయనియెడల వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ నుండి తప్పుకుంటావా అని సవాల్ విసిరారు. నిర్మల్ మాస్టర్ ప్లాన్ రద్దు చేయాలని మహేశ్వర్ రెడ్డి ఆమరణ నిరాహారదీక్ష చేయటం ఇది ఎన్నికల స్టంట్ మాత్రమే అని అన్నారు.

మాస్టర్ ప్లాన్ ప్రకీయ పూర్తయిపోయిందని రైతులకు, ప్రజానీకానికి నష్టం జరుగుతుందని ప్రజలందరినీ అసత్య ప్రచారాలతో మభ్యపెడుతున్నారని పేర్కొన్నారు.

నిర్మల్ మాస్టర్ ప్లాన్ డ్రాఫ్ట్ ప్రకీయ ఇంకా పూర్తి కాలేదని, రైతులు, ప్రజల నుండి వచ్చిన ప్రతిపాదనలు అన్ని పరిగణనలోకి తీసుకొని ముందుకెళ్తున్నామన్నారు. ఇలాంటి మోసపూరిత మాటలు ప్రజలెవరూ నమ్మే పరిస్థితిలో లేరన్నారు. మాస్టర్ ప్లాన్ ప్రక్రియ మొత్తం పూర్తి అయ్యిందని ఆరోపణలు చేయడం కాదు, పక్కా ఆధారాలతో నిరూపించు.. ప్రజల మధ్యలో తాను తన పదవికి రాజీనామా చేయటానికి సిద్ధంగా ఉన్నానన్నారు. ఒకవేళ ఆధారాలతో నిరూపించని యెడల మీరు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ నుండి తప్పుకోవాలని మున్సిపల్ చైర్మన్ గంద్రత్ ఈశ్వర్ సవాల్ విసిరారు. మంజులపూర్, తల్వద ప్రాతం ఇండ్రస్టియల్ జోన్ లో పడింది, రైతులకు, ప్రజానీకానికి నష్టం కలగకుండా కమర్షియల్, రెసిడెన్షియల్ లో మారుస్తున్నామన్నారు.

అదేవిధంగా తలెవెద, విశ్వనాథ్ పేట్ 200 ఫిట్ రోడ్, బంగల్ పేట్ 100 ఫిట్ రోడ్డు ను మార్పు చేస్తున్నామన్నారు. మహేశ్వర్ రెడ్డి ఎన్నికల సమయంలో ప్రజలను తప్పుదోవ పట్టించి తను రాజకీయంగా లబ్ది కోసం ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. నిర్మల్ ఎమ్మెల్యే గా నువ్ ఉన్న పీరియడ్ లో మాస్టర్ ప్లాన్ మార్చే అవకాశం ఉన్నా గాలికి వదిలేసి, ప్రస్తుతం నిర్మల్ ప్రజల మేలు కోసం రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే రాబోయే రోజుల్లో నీకు ఓటమి తప్పదని భావించి చీటికి మాటికి మంత్రి ప్రజలని మోసం చేసారని, అవినీతికి పాల్పడ్డారని విమర్శించటం సరికాదన్నారు. మంత్రిపై అబండాలు మోపి ఉనికిని చాటుకొనే ప్రయత్నం చేస్తున్నారన్నారు.

నిర్మల్ జిల్లా సాధకుడు, సమీకృత కలెక్టరేట్, మెడికల్ కళాశాల, జిల్లా ప్రధాన ఆసుపత్రి, ఇలా చెప్పుకుంటూ వెళ్తే నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం ఎన్నెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ ప్రజల్లో ఉన్న ప్రజా నాయకులు ఇంద్రకరణ్ రెడ్డి అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చూసి ఓర్వలేక రాబోయేది ఎన్నికల సమయం కావటంతో దిగజారుడు తనంతో మాట్లాడటం సరికాదని హెచ్చరించారు. దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలోనే అమలు అవుతున్నాయని, ప్రజలందరి ఆశీస్సులతో ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్, నిర్మల్ ఎమ్మెల్యే గా మళ్ళీ ఇంద్రకరణ్ రెడ్డి గెలిచి, మంత్రిగా కొనసాగుతారన్నారు. సమావేశంలో కౌన్సిలర్స్ లక్కాకుల నరహరి, గంద్రత్ రమణ, అబ్దుల్ మతిన్, బిట్లింగ్ నవీన్, తదితరులు ఉన్నారు.

# పద్మ అవార్డులు-2024 నామినేషన్లకు సెప్టెంబర్ 15, వరకు గడువు

న్యూఢిల్లీ, ఆగష్టు 17:గణతంత్ర దినోత్సవం-2024 సందర్భంగా ప్రకటించబడే పద్మ అవార్డుల కోసం ఆన్‌లైన్ నామినేషన్లు/ సిఫారసు దరఖాస్తులు మే 1, 2023 న ప్రారంభించబడ్డాయి. పద్మ అవార్డుల నామినేషన్లకు చివరి తేదీ సెప్టెంబర్ 15, 2023. జాతీయ స్థాయిలో అందించే ఈ పద్మ అవార్డుల కోసం నామినేషన్లు/ సిఫారసు దరఖాస్తులు ఆన్‌లైన్‌లో రాష్ట్రీయ పురస్కార్ పోర్టల్ (హ్టబిబిజూబ:// జీలిజీతీటబ.ఐనీల.తిని). ద్వారా మాత్రమే స్వీకరించబడతాయి.

పద్మ అవార్డులు - పద్మ విభూషణ్, పద్మ భూషణ్, పద్మశ్రీ లు మన దేశంలోని పౌరులకు అందించే అత్యున్నత పౌర పురస్కారాలలో ఒకటి. 1954లో ఏర్పాటైన ఈ అవార్డులను ప్రతి ఏటా గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రకటిస్తారు. ఈ అవార్డు 'వర్క్ ఆఫ్ డిస్టింక్షన్' ను గుర్తించటానికి ప్రతీకగా నిలుస్తున్నాయి. వివిధ కళలు, సాహిత్యం మరియు విద్య, క్రీడలు, వైద్యం, సామాజిక సేవ, సైన్స్ అండ్ ఇంజినీరింగ్, ప్రజాసంబంధాలు, సేవ, సివిల్ సర్వీస్, వాణిజ్యం, పరిశ్రమ, మొదలైన రంగాలలోను.. విభాగాలలో విశిష్టమైన, అసాధారణమైన విజయాలు/ సేవలకు గాను ఈ పురస్కారాలు ఇవ్వడం జరుగుతుంది. జాతి, వృత్తి, స్థానం లేదా లింగ భేదం లేకుండా వ్యక్తులందరూ ఈ అవార్డులకు అర్హులు. వైద్యులు, శాస్త్రవేత్తలు మినహా పీఎస్‌యులలో పనిచేసే వారితో సహా ప్రభుత్వ ఉద్యోగులు పద్మ అవార్డులకు అనర్హులు.

పద్మ అవార్డులను ''ప్రజల పద్మ''గా మార్చడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. అందువల్ల పౌరులందరూ స్వీయ నామినేషన్ తో సహా నామినేషన్లు / సిఫార్సులు చేయాలని అభ్యర్థించబడింది. మహిళలు, బడుగు బలహీన వర్గాలు,ఎస్సీ,ఎస్టీలు, దివ్యాంగులు, సమాజానికి నిస్వార్థంగా సేవలందిస్తున్న ప్రతిభావంతులను గుర్తించేందుకు పౌరులు కృషి చేయాలి.

నామినేషన్ లు/సిఫార్సులు పైన పేర్కొన్న పోర్టల్ పై లభ్యం అయ్యే నిర్దిష్ట ఫార్మాట్‌లలో పేర్కొనబడ్డ అన్ని సంబంధిత వివరాలు కలిగి ఉండాలి, సిఫార్సు చేయబడిన ఆమె/ అతని సంబంధిత రంగం/వృత్తి లో వారి వారి విశిష్టమైన,అసాధారణ ప్రతిభ/ విజయాలు/సర్వీసులకు సంబంధించిన వివరాలను స్పష్టంగా కథన రూపంలో గరిష్టంగా 800 పదాలలో తెలియజేయాలి.

పద్మ అవార్డులకు సంబంధించిన మరిన్ని వివరాలు హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ (https://mha.gov.in) వెబ్ సైట్ లో 'అవార్డులు,పతకాలు' శీర్షిక కింద, పద్మ అవార్డుల పోర్టల్‌లో (https://padmaawards.gov.in ) లభిస్తాయి. ఈ అవార్డులకు సంబంధించిన నియమ నిబంధనలు https://padmaawards.gov.in/AboutAwards.aspx లింక్ తో వెబ్ సైట్ లో అందుబాటులో ఉన్నాయి.

# కళ్యాణదుర్గంలో ఎలుగుబంటి సంచారం

అమరావతి, ఆగష్టు 17:అనంతపురం జిల్లాలోని కళ్యాణదుర్గం మండలంలో ఎలుగుబంటి సంచారం కలకలం రేపింది. దురద కుంటలో కూండ్ల రమేష్ వ్యవసాయ పొలంలోని మొక్కజొన్న తోటలో ఎలుగుబంటి సంచరిస్తోంది. ఇవాళ ఉదయం పొలంలోకి వెళ్లిన కూలీలకు ఎలుగుబంటి కంటబడింది. ఎలుగుబంటిని చూసిన మహిళలు భయాందోళనలతో పరుగులు తీశారు. అయితే రైతులు చాకచక్యంతో ఎలుగుబంటిని సమీప కొండల్లోకి తరిమారు.

# భాషా అవరోధం వల్ల యువత ఉద్యోగావకాశాలు కోల్పోకుండా ఉండేందుకు ప్రభుత్వ ఉద్యోగాల పరీక్షలను 15 భారతీయ భాషల్లో నిర్వహించాలి: డాక్టర్ జితేంద్ర సింగ్




న్యూఢిల్లీ, ఆగష్టు 17:భాషా అవరోధం వల్ల ఏ ఒక్క యువత లో ఏ ఒక్కరూ ఉద్యోగావకాశాలను కోల్పోకుండా ప్రభుత్వ ఉద్యోగ పరీక్షను 15 భారతీయ భాషల్లో నిర్వహించాలని ఇటీవల నిర్ణయించినట్టు కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర హోదా), పి ఎం ఒ పర్సనల్, పబ్లిక్ గ్రీవెన్స్, పెన్షన్స్, అటామిక్ ఎనర్జీ, స్పేస్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. ఈ రోజు ఢిల్లీలో సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పింఛన్ల మంత్రిత్వ శాఖకు చెందిన 14వ హిందీ సలహా సంప్రదింపుల (కన్సల్టేటివ్) కమిటీ సమావేశంలో జితేంద్ర సింగ్ ప్రసంగించారు.

అధికార భాష హిందీతో పాటు భారతీయ ప్రాంతీయ భాషలను ప్రోత్సహించేందుకు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో గత తొమ్మిదేళ్లలో గణనీయమైన పురోగతి సాధించామని ఆయన అన్నారు. ఈ చారిత్రాత్మక నిర్ణయం స్థానిక యువత భాగస్వామ్యానికి ఊతమిస్తుందని, ప్రాంతీయ భాషలను ప్రోత్సహిస్తుందని మంత్రి అన్నారు.

హిందీ, ఇంగ్లిష్ తో పాటు అస్సామీ, బెంగాలీ, గుజరాతీ, మరాఠీ, మలయాళం, కన్నడ, తమిళం, తెలుగు, ఒడియా, ఉర్దూ, పంజాబీ, మణిపురి (ఎం ఇ ఐ టి ఐ ), కొంకణి వంటి 13 ప్రాంతీయ భాషల్లో ప్రశ్నపత్రం ఉంటుందని చెప్పారు.

ఈ నిర్ణయం వల్ల లక్షలాది మంది అభ్యర్థులు తమ మాతృభాష / ప్రాంతీయ భాషలో పరీక్షల్లో పాల్గొని తమ ఎంపిక అవకాశాలను మెరుగు పరుచుకుంటారని పేర్కొన్నారు.

అధికార భాష హిందీతో పాటు భారతీయ ప్రాంతీయ భాషలను ప్రోత్సహించడానికి ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో గత తొమ్మిదేళ్లలో గణనీయమైన పురోగతి సాధించామని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు.

ఇంగ్లీష్, హిందీ కాకుండా ఇతర భాషల్లో ఎస్ఎస్ సి పరీక్షలు నిర్వహించాలని వివిధ రాష్ట్రాల నుంచి నిరంతరం డిమాండ్ లు వస్తున్నాయని డి ఒ పి టి మంత్రి తెలిపారు. ఇతర అంశాలతో (కమిషన్ నిర్వహించే పరీక్షల పథకం, సిలబస్ సమీక్ష) పాటు ఈ అంశాన్ని కూడా పరిశీలించడానికి ప్రభుత్వం నిపుణుల కమిటీని నియమించిందని చెప్పారు.

'1976 అధికార భాషా నిబంధనలతో ఈ విధానాన్ని ప్రారంభించినప్పటికీ గత ఐదారేళ్లలో మాత్రమే గణనీయమైన పురోగతి సాధించామని' చెప్పారు.

స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ఇటీవల 15 భాషల్లో పరీక్ష రాసేందుకు ఫార్మాట్ ను ఆవిష్కరించిందని, మొత్తం 22 షెడ్యూల్డ్ లాంగ్వేజెస్ లో రాతపరీక్షలు నిర్వహించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. జె ఇ ఇ, నీట్, యూజీసీ పరీక్షలను కూడా మన దేశంలోని 12 భాషల్లో నిర్వహిస్తున్నారు.

"యు పి ఎస్ సి లో ఇంకా ఉన్నత చదువుల సబ్జెక్టు పుస్తకాల కొరత ఉంది. అయితే భారతీయ భాషల్లో ప్రత్యేక పుస్తకాలను తెచ్చేందుకు హెచ్ఆర్ డి మంత్రిత్వ శాఖ సమన్వయంతో ప్రయత్నాలు జరుగుతున్నాయి. దేశంలో హిందీలో తొలి ఎంబీబీఎస్ కోర్సును మధ్యప్రదేశ్ లోని భోపాల్ లో గతేడాది అక్టోబర్ లో ప్రారంభించారు. ఇప్పుడు హిందీలో ఎంబీబీఎస్ ప్రారంభించిన రెండో రాష్ట్రంగా ఉత్తరాఖండ్ నిలిచింది" అని ఆయన తెలిపారు.

ఇంగ్లీష్, ఇతర భాషల నుంచి సాధారణ పదజాలాన్ని తీసుకోవాలని పిలుపునిచ్చిన డాక్టర్ జితేంద్ర సింగ్, అనువాదాన్ని తయారు చేయడానికి వండడానికి సమయం, వనరులను వృథా చేయకుండా న్యూక్లియస్, అమీబా వంటి పదాలను తీసుకోవడం ద్వారా హిందీలో వైద్య విద్యను ప్రవేశపెట్టడంలో మధ్యప్రదేశ్ ముందడుగు వేయగలదని అన్నారు.

ప్రాథమిక, సాంకేతిక, వైద్య విద్యలో విద్యార్థుల మాతృభాషకు ప్రాధాన్యమివ్వడం ద్వారా నూతన జాతీయ విద్యా విధానం (ఎన్ ఈపీ)లో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకున్నారని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు.

"హిందీ, తమిళం, తెలుగు, మలయాళం, గుజరాతీ, బెంగాలీ వంటి ప్రాంతీయ భాషల్లో మెడికల్, ఇంజినీరింగ్ విద్యను అందించాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. వైద్య విద్య హిందీలో ప్రారంభమైంది. త్వరలోనే హిందీలో కూడా ఇంజనీరింగ్ చదువులు ప్రారంభమవుతాయి. , దేశవ్యాప్తంగా ఎనిమిది భాషల్లో ఇంజనీరింగ్ పుస్తకాల అనువాదం ప్రారంభమైంది. త్వరలోనే దేశవ్యాప్తంగా విద్యార్థులు తమ మాతృభాషలో సాంకేతిక, వైద్య విద్యను అభ్యసించగలుగుతారు" అని తెలిపారు.

రెండు శతాబ్దాల నాటి క్రిమినల్ జస్టిస్ వ్యవస్థ స్థానంలో ఇటీవల ముగిసిన వర్షాకాల సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం మూడు విప్లవాత్మక బిల్లులను ప్రవేశపెట్టిందని జితేంద్ర సింగ్ తెలిపారు. "ఇండియన్ పీనల్ కోడ్ 1860 స్థానంలో భారతీయ న్యాయ సంహిత బిల్లు 2023, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 1898 స్థానంలో భారతీయ నగరిక్ సురక్షా సంహిత బిల్లు 2023, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ 1872 స్థానంలో భారతీయ సాక్ష్య సక్షా బిల్లు 2023ను తీసుకు వచ్చినట్టు" తెలిపారు.

ఇంటిగ్రేటెడ్ గవర్నమెంట్ ఆన్ లైన్ ట్రైనింగ్ (ఐ జి ఒ. టి) పోర్టల్ కింద మిషన్ కర్మయోగి ప్రారంభ్ కు చెందిన 650 శిక్షణ మాడ్యూళ్లలో 56 హిందీలో అందుబాటులో ఉంచినట్లు డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. ఇతర భారతీయ భాషలను చేర్చడానికి దీని పరిధిని విస్తరించవచ్చని ఆయన అన్నారు.

ప్రభుత్వ శాఖల్లో హిందీ సమీక్షా కమిటీలు తరచూ సమావేశం కావాలని పిలుపునిచ్చిన డాక్టర్ జితేంద్ర సింగ్, మనం హిందీని ప్రోత్సహిస్తున్నందున, ఇతర భారతీయ భాషలు కూడా లాభపడతా యని, అభివృద్ధి చెందుతాయనిఅన్నారు. 'మనస్తత్వం మారినప్పుడు నిజమైన ప్రభావం ఉంటుందని, ఫలితంగా సామాజిక మార్పు వస్తుందని' ఆయన అన్నారు.

ఈ సందర్భంగా డాక్టర్ జితేంద్ర సింగ్ అవార్డులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. స్వాతంత్ర్య సమరయోధుడు వీర్ సావర్కర్ పై హిందీ కన్సల్టేటివ్ కమిటీ సభ్యుడు, మంత్రిత్వ శాఖ ప్రచురణల అధికారి డాక్టర్ కె సి అజయ్ కుమార్ రాసిన పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు.

కన్సల్టేటివ్ కమిటీ సభ్యులు, పార్లమెంటు సభ్యులు శ్రీ సతీష్ కుమార్ గౌతమ్, శ్రీ శ్యామ్ సింగ్ యాదవ్ ( లోక్ సభ), శ్రీ రువాంగ్రా నర్జారీ (రాజ్యసభ) లతో పాటు హిందీ పండితులు ఈ చర్చల్లో పాల్గొన్నారు. ఈ సమావేశంలో పరిపాలనా సంస్కరణలు, ప్రజా ఫిర్యాదుల శాఖ కార్యదర్శి, పెన్షన్, పెన్షనర్ల సంక్షేమ శాఖ కార్యదర్శి వి.శ్రీనివాస్, ఎస్టాబ్లిష్మెంట్ ఆఫీసర్, డి ఒ పి టి అడిషనల్ సెక్రటరీ శ్రీమతి దీప్తి ఉమాశంకర్, మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులు సమావేశానికి హాజరయ్యారు.

# 20 వేలు లంచం తీసుకుంటూ దొరికిపోయాడు.. ఏసీబీకి చిక్కిన పంచాయతీ కార్యదర్శి

రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 17:(నేటినిజం ప్రతినిధి): జన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం సుద్దాల పంచాయతీ కార్యదర్శి ఏసీబీ వలకు చిక్కిన ఘటన గురువారం చోటుచేసుకుంది. అదిలాబాద్ ఏసీబీ డిఎస్పి, కరీంనగర్ ఇన్చార్జి డిఎస్పి రమణ మూర్తి తెలిపిన వివరాల ప్రకారం.. బండారి ఏవోలు అనే వ్యక్తి గత ఫిబ్రవరి నెలలో సుద్దాల గ్రామంలో ఇంటి నిర్మాణ అనుమతుల నిమిత్తం దరఖాస్తు చేసుకున్నాడు. దరఖాస్తుకు సంబంధించిన ప్లాను, నాలా కన్వర్షన్, ఇతర దస్తావేజులు గ్రామపంచాయతీలో సమర్పించాడు. దస్తావేజులు సక్రమంగా లేవని పంచాయతీ సెక్రటరీ పెందోట జగదీశ్వర్, ఇంటి నిర్మాణ అనుమతులు కోసం దరఖాస్తు చేసుకున్న వ్యక్తిని ఇబ్బందులకు గురి చేశాడు.

పని పూర్తి కావాలంటే 30 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈనెల 14న పదివేల రూపాయలను బండారి ఏవోలు ద్వారా సెక్రటరీ పెందోట జగదీశ్వర్ తీసుకున్నాడు. మిగతా 20వెలు గురువారం రోజున సెక్రటరీకి అందజేస్తున్న క్రమంలో ఏసీబీ అధికారులు వలపన్ని పట్టుకున్నారు. పంచాయతీ కార్యదర్శి జగదీశ్వర్ ను ఏసీబీ అధికారులు సుమారు 6 గంటల పాటు విచారించారు. విచారణలో పంచాయతీ కార్యదర్శి జగదీశ్వర్ లంచం తీసుకున్నట్లు తేలిందని అధికారులు వెల్లడించారు. దీంతో పంచాయతీ కార్యదర్శి జగదీశ్వర్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

అవినీతి, అక్రమాలకు పాల్పడే ఎంతటి వారైనా తమకు సమాచారం అందించాలని ఏసీబీ డీఎస్పీ ప్రజలను కోరారు. వెంటనే చర్యలు తీసుకుంటామని సమాచారం ఇచ్చిన వారి వ్యక్తిగత వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. బాధితుడు బండారి ఏవోలు మాట్లాడుతూ తన ఇంటి నిర్మాణం కోసం నానా ఇబ్బందులకు గురి చేశారని వాపోయాడు. పంచాయతీ కార్యదర్శి భాదలు, ఇబ్బందులు తట్టుకోలేక ఏసీబీని ఆశ్రయించానని తెలిపారు.సుద్దాల గ్రామంలో నిబంధనల ప్రకారం ఇంటి నిర్మాణం చేసుకునే వారికి ఇబ్బందులు ఎదురవుతున్నాయనీ ,అసైన్డ్ భూముల్లో కొంతమంది యదేచ్చగా గృహ నిర్మాణాలు చేపడుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. ఉన్నోడికి ఓ న్యాయం.. లేనోడికి ఓ న్యాయం అన్నట్లు అధికారులు వ్యవహరిస్తున్నారని దుయపట్టాడు. ఏసీబీ దాడుల్లో ఏసీబీ సీఐ జాన్ రెడ్డి, ఏఎస్ఐలు రవీందర్, తిరుపతి, రాము, సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ సుపరిపాలనకు అన్ని వర్గాలు మద్దతు : మంత్రి కొప్పుల ఈశ్వర్



జగిత్యాల, ఆగష్టు 17: తెలంగాణలో సీఎం కేసీఆర్ అందిస్తున్న సుపరిపాలనకు అన్ని వర్గాల ప్రజలు మద్దతు తెలుపుతున్నారని సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం దొంతాపూర్ గ్రామం కాంగ్రెస్, బీజేపీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ప్రతిపక్షాలు తుడిచిపెట్టుకు పోతున్నాయని, బీఆర్ఎస్ తిరుగులేని రాజకీయ శక్తి ఎదిగిందని తెలిపారు. ప్రజల ఆకాంక్ష మేరకు స్వరాష్ట్రాన్ని సాధించి తెలంగాణను అన్ని రంగాలలో ప్రగతిపథాన నడిపిస్తున్న కేసీఆర్ (అఓ అఖిఖీ) మహోన్నత నాయకులని కొనియాడారు.

బీఆర్ఎస్ అంటే తిరుగులేని రాజకీయ శక్తి అని పేర్కొన్నారు. నిరుపేద కుటుంబానికి ఎల్ఓసీ అందజేత జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం వెల్గొండ గ్రామానికి చెందిన చీర్నేని రామచంద్ర కుమార్తె చీర్నేని భూమిక నరాలవ్యాధితో బాధపడుతుంది. చికిత్స కోసం అవసరమైన వైద్య సహాయాన్ని అందించాలని మంత్రిని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా రూ. 3 లక్షల ఎల్ఓసీ చెక్కును కుటుంబ సభ్యులకు అందించారు.

# హైదరాబాద్లో తమ మొదటి ఫ్లాగ్షిప్ స్టోర్ను ప్రారంభించిన బే విండో




హైదరాబాద్, ఆగష్టు 17: భారతీయ ఫర్నిచర్, గృహాలంకరణ రంగంలో సరికొత్త సంస్థ ప్రవేశించింది. ఇది గృహ పరిశ్రమను మార్చడానికి సిద్ధంగా ఉంది. హైదరాబాద్కు చెందిన వ్యాపారవేత్తలు సిద్ధాంత్ అండ్ శివాని ఆనంద్ లు ''బే విండో''ను ప్రారంభించారు. ఇది గృహాలంకరణ విభాగంలోని అంతరాలను తగ్గించే ఉద్దేశ్యంతో మీ ఇంటికి సరైన మిడ్ -లగ్జరీ జీవనశైలిని తీర్చి దిద్దడానికి అంకితం చేయబడింది. పరివర్తనాత్మక గృహాలంకరణ పరిష్కారాలను అందించడానికి అంకితమైన నిపుణుల బృందంతో, బ్రాండ్ వినూత్న ఉ సాంప్రదాయేతర స్థలాలకు ఉత్ప్రేరకంగా మారాలని కోరుకుంటుంది. బే విండో తన మొదటి ఫ్లాగ్షిప్ స్టోర్ను 30,000 చదరపు అడుగుల విస్తీర్ణంతో పాటు ఇ-కామర్స్ ప్లాట్ఫారమ్తో ప్రారంభించనుంది.

ఈసందర్భంగా సిద్ధాంత్ ఆనంద్ మాట్లాడుతూ? రాబోయే 3 సంవత్సరాలలో 10 నగరాల్లో వేగంగా విస్తరించటం ద్వారా , మెరుపు-వేగవంతమైన డెలివరీతో సరసమైన ధరలకు ఆకర్షణీయమైన ఫర్నిచర్ అందించడంతో పాటుగా సాటిలేని ఓమ్నిచానెల్ షాపింగ్ అనుభవాన్ని అందించడం ద్వారా సౌకర్యం పునర్నిర్వచించడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో ఒకటిగా హైదరాబాద్ తమ మొదటి ఫ్లాగ్షిప్ కేంద్రం ఏర్పాటుకు అత్యున్నత అనువైన ప్రదేశంగా నిలుస్తుందని అన్నారు. తమ ఇంటి ప్రాంగణాల్లో సరికొత్త అర్థాన్ని వెదుక్కొనే వారికి, తమతో మెరుగ్గా సంబంధం కలిగి ఉండటంలో సహాయపడుతూ, ప్రతి వస్తువు వెనుక ఒక వినూత్న ఆలోచన ఉండాలనుకునే వారికి అనువైనది బే విండో. ఇది బాహ్య ఉ అంతర్గత ప్రపంచాల సమ్మేళనం గా ఉంటూ మిమ్మల్ని ప్రతిబింబించే ప్రాంగణాలతో మీకు సేవ చేస్తుందన్నారు.

# గాంధీనగర్లో నేటి నుండి జీ 20 ఆరోగ్య మంత్రుల సమావేశం

న్యూఢిల్లీ, ఆగష్టు 17:జీ 20 ఇండియా ప్రెసిడెన్సీలో జీ 20 ఆరోగ్య మంత్రుల సమావేశం 2023 ఆగస్టు 17 - 19 మధ్య గుజరాత్లోని గాంధీనగర్లో జరుగుతుంది. 1 డిసెంబర్ 2022న జీ 20 అధ్యక్ష పదవిని భారతదేశం చేపట్టింది మరియు ప్రస్తుతం ఇండోనేషియా, భారతదేశం మరియు బ్రెజిల్లతో కూడిన త్రైపాక్షిక జీ 20 లో భాగంగా ఉంది. భారతదేశం యొక్క జీ 20 ప్రెసిడెన్సీ మొదటి సారిగా మూడు అభివృద్ధి చెందుతున్న దేశాలు మరియు అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలు కలిసి ఉమ్మడి గా నిర్వహిస్తున్నాయి.

జీ 20 ఆరోగ్య మంత్రుల సమావేశం యొక్క దృష్టి జీ 20 ఆరోగ్య అంశం సదస్సు మూడు కీలక ప్రాధాన్యతలపై ఉంటుంది, ఇందులో ఆరోగ్య అత్యవసర పరిస్థితుల నివారణ, సంసిద్ధత మరియు ప్రతిస్పందనతో పాటు యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ మరియు సమిష్టి ఆరోగ్యం ఫ్రేమ్వర్క్; సురక్షితమైన, సమర్థవంతమైన, నాణ్యమైన మరియు సరసమైన వైద్యవరమైన వ్యాక్సిన్లు, థెరప్యూటిక్స్ మరియు డయాగ్నోస్టిక్స్ అందుబాటు మరియు లభ్యతపై దృష్టి సారించి ఔషధ రంగంలో సహకారాన్ని బలోపేతం చేయడం; మరియు డిజిటల్ హెల్త్ ఆవిష్కరణలు మరియు సార్వత్రిక ఆరోగ్య కవరేజీకి మరియు ఆరోగ్య సంరక్షణ సేవలను మెరుగుపరచడానికి పరిష్కారాలు వంటి అంశాలు ఉంటాయి.

17 ఆగస్టు, 2023న జీ 20 డిప్యూటీల సమావేశం మరియు 18-19 ఆగస్టు, 2023లో జీ 20 ఆరోగ్య మంత్రుల సమావేశం కాకుండా, ఒకే ప్రపంచం ఒకే ఆరోగ్యం ప్రయోజనం పై వన్ ఎర్త్ వన్ హెల్త్ అడ్వాంటేజ్ హెల్త్ కేర్ - ఇండియా 2023తో సహా నాలుగు సైడ్ ఈవెంట్లు ఉంటాయి. డబ్ల్యూ హెచ్ ఓ సంప్రదాయ వైద్యం పై ప్రపంచ సదస్సు; ఇండియా మెడ్టెక్ ఎక్స్పో 2023; మరియు ' ఆగ్నేయ ఆసియా లో టీ బీ ని నివారించడానికి నిలకడైన, వేగవంతమైన వైద్యం పై ప్రాంతీయ సదస్సు' లు జరుగుతాయి.

జీ 20 ఆరోగ్య మంత్రుల సమావేశం ప్రధాన ఈవెంట్గా 19 ఆగస్టు 2023న ఉమ్మడి ఆర్థిక - ఆరోగ్య మంత్రుల సమావేశం కూడా నిర్వహించబడుతుంది. జీ 20 ఆరోగ్య మంత్రుల సమావేశం సందర్భంగా జీ 20 మరియు సైడ్ ఈవెంట్ల సంయుక్త సెషన్లు కూడా ఉంటాయి. గాంధీనగర్లో రేపటి నుండి ప్రారంభమయ్యే మూడు రోజుల ఈవెంట్కు ముందు మీడియాతో మాట్లాడుతూ ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి శ్రీ లవ్ అగర్వాల్ ఈ విషయాన్ని తెలిపారు. ఆయుష్ సెక్రటరీ శ్రీ రాజేష్ కొటేచా మాట్లాడుతూ, "సాంప్రదాయ వైద్య రంగంలో భారతదేశ నాయకత్వాన్ని ప్రదర్శించడానికి జీ 20 ఒక ప్రత్యేకమైన అవకాశం. గత 9 సంవత్సరాలలో, భారతదేశం సాంప్రదాయ వైద్య రంగంలో 8 రెట్లు అభివృద్ధి చెందింది. సంవత్సరం చివరి నాటికి, దేశవ్యాప్తంగా 12,500 కంటే ఎక్కువ ఆయుష్ ఆధారిత హెల్త్ ఉ వెల్నెస్ సెంటర్లు పనిచేస్తాయి, వాటిలో 8,500 ఇప్పటికే ఉన్నాయి. గుజరాత్లోని జామ్నగర్లో డబ్ల్యూహెచ్ఓ ఏర్పాటు చేసిన సంప్రదాయ వైద్యం కేంద్రం అభివృద్ధి చెందుతున్న దేశంలోనే మొదటిదని కేంద్ర ఆయుష్ సెక్రటరీ హైలైట్ చేశారు. 2023 ఆగస్టు 17 మరియు 18 తేదీల్లో గాంధీనగర్లో ఆయుష్ మంత్రిత్వ శాఖ డబ్ల్యూ హెచ్ ఓ సహ-నిర్వహణ లో సాంప్రదాయ ఔషధ ప్రపంచ సదస్సును ఏర్పాటు చేస్తుందని, ఇది ఆరోగ్య సవాళ్లను ఎదుర్కోవడంలో సాంప్రదాయ, పరిపూరకరమైన మరియు సమగ్ర వైద్యం యొక్క పాత్రను అన్వేషిస్తుంది. ప్రపంచ ఆరోగ్యం మరియు సుస్థిరమైన అభివృద్ధిలో పురోగతిని ముందుకు నడిపిస్తుంది. మెడికల్ వాల్యూ ట్రావెల్, జీ 20 సహ-బ్రాండెడ్ అడ్వాంటేజ్ హెల్త్ కేర్ ఇండియా 2023 ఈవెంట్ లో సైడ్ ఈవెంట్. ఇది తట్టుకునే ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలను నిర్మించడం కోసం ప్రపంచ సహకారాలు మరియు భాగస్వామ్యాలపై దృష్టి సారిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా మెడికల్ వాల్యూ ట్రావెల్ కోసం ప్రభుత్వం నిధులు సమకూర్చే అతిపెద్ద ఈవెంట్ ఇది. భారతదేశం మెడ్టెక్ ఎక్స్పో 2023ని ఫార్మాస్యూటికల్స్ విభాగం, రసాయనాలు ఉ ఎరువుల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం నిర్వహిస్తుంది. భారతదేశాన్ని మెడ్టెక్ యొక్క ప్రపంచ వేదిక గా మార్చడానికి మరియు ఈ దిశలో మేధో మథనం చేయడానికి వైద్య పరికరాల రంగం యొక్క గణనీయమైన సామర్థ్యాన్ని ఉపయోగించుకుంటుంది.

జీ 20 చొరవ కింద 'ఆగ్నేయాసియా ప్రాంతంలో టీ బీ ని నివారించే అంశంపై మంత్రివర్గ సమావేశం టీ బీ కి వ్యతిరేకంగా పోరాటాన్ని వేగవంతం చేయడం మరియు దాని నిర్మూలనను నిర్ధారించడం లక్ష్యంగా పెట్టుకుంది.

గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ జీ 20 భారతదేశ అధ్యక్షత అందరినీ కలుపుకొని, కార్యాచరణ ఆధారితంగా మరియు నిర్ణయాత్మకంగా ఉంటుందని పేర్కొన్నారు. గౌరవ ప్రధాన మంత్రి ఆవిష్కరించిన ఇతివృత్తం: 'వసుధైవ కుటుంబం' అనే భారతదేశ తత్వశాస్త్రం ఆధారంగా 'ఒకే భూమి, ఒక కుటుంబం, ప్రపంచ భవిష్యత్తు' అనేది మహమ్మారి అనంతరం పునర్ నిర్మాణానికి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రజలు ఆరోగ్యవంతమైన భవిష్యత్తు కోసం సమిష్టిగా కృషి చేయడానికి మార్గదర్శక సూత్రం.

ఇండియా జీ 20 ప్రెసిడెన్సీ కింద గుర్తించబడిన మూడు కీలక ఆరోగ్య ప్రాధాన్యతలపై శ్రీ లవ్ అగర్వాల్ విశదీకరించారు. స్థోమత, ప్రాప్యత మరియు వినియోగంపై భారతదేశం దృష్టి కేంద్రీకరించడం ఆరోగ్య రంగంలో ప్రపంచ స్థాయిని సాధించడంలో మాకు సహాయపడే ప్రధాన అంశాలు అని ఆయన పేర్కొన్నారు, దక్షిణాది ప్రపంచం యొక్క ఆందోళనలను వినిపించడానికి భారతదేశం తన జీ 20 ప్రెసిడెన్సీని ఉపయోగించడం కొనసాగిస్తుందని ఆయన తెలియజేశారు.

సమ్మిళిత విధానం ద్వారా తయారీ, పరిశోధన మరియు అభివృద్ధి కోణాలను విస్తరించడంపై దృష్టి సారిస్తామని శ్రీ లవ్ అగర్వాల్ పేర్కొన్నారు. భారతదేశం యొక్క జీ 20 ప్రెసిడెన్సీ క్రింద, 19 ఆగస్టు, 2023న ప్రారంభించనున్న డిజిటల్ ఆరోగ్యం కోసం ప్రపంచ పూనిక ప్రపంచంలోని డిజిటల్ ఆరోగ్యం కోసం ప్రయత్నాలను ఏకీకృతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు కూడా ఆయన తెలియజేశారు.

గాంధీనగర్లో జరిగే 4వ హెచ్డబ్ల్యూజి సమావేశంలో 19 జీ20 సభ్య దేశాలు, 10 ఆహ్వానించబడిన దేశాలు మరియు 22 అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు పాల్గొంటారు. 'అతిథి దేవో భవ' అనే భారతీయ సంప్రదాయం ఆధారంగా భారతదేశ వైవిధ్యం మరియు సంస్కృతిని ప్రదర్శించడానికి గుజరాతీ సంస్కృతి పరిమళాలు రుచులతో కూడిన అనేక సాంస్కృతిక కార్యక్రమాలు ఈ ఈవెంట్ కోసం ప్లాన్ చేయబడ్డాయి. ప్రతినిధులు గుజరాత్ యొక్క పాక సంస్కృతిని కూడా అనుభవించగలరు, దాని సుందరమైన అందం మరియు ఉదారమైన ఆతిథ్యాన్ని ఆస్వాదించగలరు.

జీ 20 ప్రెసిడెన్సీ అధ్యక్షుడిగా, భారతదేశం ఆరోగ్య ప్రాధాన్యతలను కొనసాగించడం మరియు ఏకీకృతం చేయడం మరియు మునుపటి అధ్యక్షుల నుండి కీలకమైన సందేశాలను బలోపేతం చేయడం అవసరమయ్యే క్లిష్టమైన అంశాలను హైలైట్ చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. భారతదేశం ఆరోగ్య సహకారంలో నిమగ్నమై ఉన్న వివిధ బహుపాక్షిక వేదికల మధ్య చర్చలలో కలయికను సాధించడం మరియు సమీకృత చర్య కోసం పని చేయడం కూడా లక్ష్యంగా పెట్టుకుంది.

ఢిల్లీలోని పీఐబీ ఏడీజీ డాక్టర్ మనీషా వర్మ, గాంధీనగర్ పీఐబీ ఏడీజీ శ్రీ ప్రకాష్ మగ్దూం కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు.

# మంటల్లో కాలిపోయిన బస్సు.. తృటిలో బయటపడిన ప్రయాణికులు

న్యూఢిల్లీ, ఆగష్టు 17:ఒక హైవేపై వెళ్తున్న బస్సుకు ఉన్నట్టుండి మంటలు వ్యాపించాయి అప్రమత్తమైన డ్రైవర్ దానిని రోడ్డు పక్కగా నిలిపాడు. దీంతో బస్సులోని ప్రయాణికులంతా బయటకు పరుగులుతీశారు. అనంతరం కొన్ని క్షణాల్లో ఆ బస్సు మంటల్లో కాలిపోయింది. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

అర్జెంటీనా రాజధాని బ్యూనస్ ఎయిర్స్లో ఈ సంఘటన జరిగింది. బుధవారం జనరల్ పాజ్ హైవే పలు వాహనాలతో రద్దీగా ఉన్నది. ఇంతలో ఒక డబుల్ బస్సు ఆ హైవేపై వెళుతున్నది.

కాగా, ఆకస్మాత్తుగా బస్సు వెనుక భాగంలో మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన డ్రైవర్ ఆ బస్సును రోడ్డు పక్కగా నిలిపాడు. దీంతో అందులోని ప్రయాణికులు వెంటనే బయటకు వచ్చారు. అనంతరం కొన్ని నిమిషాల్లో మంటలు బస్సు మొత్తం వ్యాపించాయి. దీంతో ఆ బస్సు పూర్తిగా కాలిపోయింది. అలాగే హైవేపై కూడా మంటలు వ్యాపించాయి. రెండు కార్లు ప్రమాదం నుంచి తృటిలో తప్పించుకున్నాయి. కొంత సేపటికి ఫైర్ సిబ్బంది అక్కడకు చేరుకున్నారు. మంటలను ఆర్పివేశారు.

# మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి : మంత్రి ఎర్రబెల్లి



జనగామ , ఆగష్టు 17:మహిళల్లో ఆర్థిక చైతన్యం పెరిగి, సామాజికంగా గౌరవం దక్కేలా పారిశ్రామికవేత్తలుగా ఎదగాల్సిన అవసరం ఉందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ మంచి నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. కొడకండ్ల మండలం రామవరం గ్రామంలో ఎర్రబెల్లి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు శిక్షణ, ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొని శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ డ్వాక్రామహిళా సంఘాలను ఏర్పాటు చేసిన ఘనత అప్పటి సీఎం ఎన్టీఆర్కు దక్కితే వాటిని బలోపేతం చేసిన ఘనత సీఎం కేసీఆర్ కు దక్కుతుందన్నారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు అన్ని అవకాశాలు కల్పించామని వెల్లడించారు. కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం లక్ష్యమని పేర్కొన్నారు. వంద కోట్లతో కొడకండ్లలో టెక్స్టైల్ పార్క్ ను ఏర్పాటు చేసి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని వివరించారు.తెలంగాణకు చెందిన డ్వాక్రా సంఘాల మహిళలు ఇతర రాష్ట్రాలకు వెళ్లి అక్కడ మహిళలను చైతన్య పరిచి డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేస్తుండడం అభినందనీయమని అన్నారు. 35 ఏళ్లుగా తనపై నమ్మకంతో గెలిపిస్తున్న ప్రజలకు రుణపడి ఉంటానని అన్నారు.

తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రాతినిధ్యం వహిస్తున్న ఉత్తరప్రదేశ్లో, సొంత రాష్ట్రం గుజరాత్లో కూడా జరగడం లేదని తెలిపారు. వరంగల్ లో రూ.1100 కోట్లతో నిర్మిస్తున్న సూపర్ స్పెషల్ ఆసుపత్రిలో మహిళలకు ప్రత్యేక వైద్య సౌకర్యాలు కల్పిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. రాబోయే ఎన్నికల్లో సీఎం కేసీఆర్కు అండగా నిలవాలని కోరారు.

# సోనియా, రాహుల్ మద్దతుతోనే పార్టీ అధ్యక్ష పదవి చేపట్టా : మల్లికార్జున్ ఖర్గే

న్యూఢిల్లీ, ఆగష్టు 17:కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీల మద్దతుతో తాను పార్టీ జాతీయ అధ్యక్ష బాధ్యతలు చేపట్టానని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే అన్నారు. ఢిల్లీలోని తల్కటోరా స్టేడియంలో గురువారం జరిగిన మహిళా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యుల సమావేశంలో ఖర్గే మాట్లాడారు.

ఈ భేటీలో కాంగ్రెస్ చీఫ్ తన ప్రస్థానాన్ని గుర్తుచేసుకుంటూ పార్టీలో తాము చేసిన సేవలకు గుర్తింపు లభిస్తే ఆయా నేతలు సంతృప్తి చెందుతారని అన్నారు. 1969లో తాను బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిని అయ్యానని, ఆపై రెండేండ్లలో ఎమ్మెల్యేలగా ఎన్నికయ్యానని చెప్పుకొచ్చారు. అప్పటినుంచి తాను తలపడిన ఏ ఎన్నికల్లోనూ ఓటమి చెందలేదని చెప్పారు. పార్టీలో కొన్ని ఆటుపోట్లు ఎదురైనా సోనియా గాంధీ తనపై విశ్వాసం ఉంచి రాజ్యసభ సభ్యుడిగా ఎంపిక చేశారని తెలిపారు.

తనపై విశ్వాసం కనబరిచిన సోనియాకు తాను ఎన్నడూ రుణపడి ఉంటానని అన్నారు. సోనియా, రాహుల్ మద్దతు లేకుంటే తాను కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎదిగేవాడిని కాదని స్పష్టం చేశారు. మోదీ సారథ్యంలోని బీజేపీ సర్కార్పై ఖర్గే విమర్శలు గుప్పిస్తూ కేంద్ర ప్రభుత్వాన్ని ఎవరైనా ప్రశ్నిస్తే వారిని జైలుకు పంపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

మోదీ పాలనపై విమర్శలు చేసిన వారిపై కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. నేతలను జైళ్లకు పంపి, వారిపై తప్పుడు కేసులు నమోదు చేయడం కాషాయ నేతలకు అలవాటుగా మారిందని అన్నారు. నిజాలు మాట్లాడినందుకు ఎందరినో జైళ్లకు పంపుతున్నారని ఖర్గే ఆవేదన వ్యక్తం చేశారు.

# ఇచ్చిన హామీలు నెరవేర్చని బీఆర్ఎస్ కు తగిన బుద్ధి చెప్పాలి

**-జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్**

**-పలు వార్డులలో కాంగ్రెస్ ముఖ్యకర్తల సమావేశం**



రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 17:(నేటినిజం ప్రతినిధి): ఇచ్చిన హామీలు నెరవేర్చని బీఆర్ఎస్ కు తగిన బుద్ధి చెప్పాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణం సుభాష్ నగర్, పోచమ్మ వాడకట్టలో 8, 9, 22,28 వార్డులలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఇచ్చిన హామీలనీ నెరవేరుస్తామని ప్రజలకు తెలిపారు.

500 రూపాయలకే సిలిండర్, 2500 వందలకు వడ్లు కొనుగోలు చేస్తామని తెలిపారు. ఆసరా పెన్షన్ 4000 రూపాయలు యువతకు నిరుద్యోగభివృద్ధి 4000, యువతీకి ఎలక్ట్రానికల్ స్కూటర్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు.వేములవాడ రాజన్న అలయానికి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏటా 100 కోట్లు ఇస్తామని చెప్పిన సీఎం కేసీఆర్ హామీని నిలబెట్టుకోలేదన్నారు. అభివృద్ధి జరగని జాడలేని బీఆర్ఎస్ ప్రభుత్వ తీరును ప్రజలు గమనించాలని కోరారు.

బద్ది పోచమ్మ ఆలయ అభివృద్ధికి 20 కోట్ల రూపాయలు రాజన్న ఆలయం నుండి అప్పుగా తీసుకున్నారు.. తిరిగి ఎవరు కడతారో ఎప్పటి వరకు కడతారో చెప్పలేని ఈ ప్రభుత్వం. రాజన్న నిధులతో వీటీడీఏ పెత్తనం ఏమిటని ప్రశ్నించారు. రాజన్న నిధులతో బద్ది పోచమ్మ ఆలయాన్ని అభివృద్ధి చేసే సమర్థవంతమైన అసిస్టెంట్ ఇంజనీర్, డిప్యూటీ ఇంజనీర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఆలయం లో ఉన్నారని, వారంతా దేవాలయాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లడంలో కీలకపాత్ర పోషిస్తున్నారని గుర్తుచేశారు. తొమ్మిదేళ్లు గడుస్తున్నా ఇప్పటివరకు కూడా పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇవ్వలేదని నిలదేశారు. దళిత బంధు పతకమని చెప్పి, దళితులకు మూడు ఎకరాల భూమి ఇవ్వలేదని గుర్తు చేశారు. వేములవాడలో బాలికల జూనియర్ కాలేజ్, డిగ్రీ కాలేజ్ లేని స్థితిలో ప్రభుత్వం ఉందని తెలిపారు.

ప్రజా ఆరోగ్య విషయంలో స్థానిక పాలకుడు రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. ప్రైవేటు ఆసుపత్రి పేరిట పల్లె పల్లె ప్రజా ఆరోగ్యం సర్వే జరుపుతున్నారని, బస్సులలో ప్రవేటు దావఖానాలోకి తీసుకెళ్లి చికిత్స అందిస్తానని ప్రచారం చేస్తున్నారని, దీనిబట్టి చూస్తే ప్రభుత్వ ఆసుపత్రి సేవలు ప్రజలకు అందడంలేదని ప్రజలు ఆలోచించాలని సూచించారు. రానున్న ఎనికలలో బీఆర్ఎస్ కు తగిన బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవాన్ని తేవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి నాయకులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ చిలకా రమేష్ కూరగాయల కొమరయ్య కనికరపు రాకేష్ దూలం భూమేష్ గౌడ్ షేక్ రియాజ్ వనపర్తి శంకర్ మర్రిపల్లి రాజు, గంగిశెట్టి మహేష్, ఎడ్ల శ్రీనివాస్, జనగామ మహేష్, చింతల తాడెం లింగయ్య తాటికొండ విశ్వనాథం, పబ్బ మల్లేశం, తోగరి రాజు తోటలహరి వస్తాది కృష్ణా గౌడ్ తాజుద్దీన్ తదితరులు ఉన్నారు.

# ఓటు ప్రాధాన్యతపై అవగాహన కల్పించాలి

**-మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్**

19న అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో '5కే రన్'

హైదరాబాద్, ఆగష్టు 17: ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రచారం నిర్వహిస్తామని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ తెలిపారు. హైదరాబాద్ నుంచి రాష్ట్ర జాయింట్ ఎన్నికల ప్రధాన అధికారి సర్ఫరాజ్ అహ్మద్ రాష్ట్రస్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికలపై జిల్లా ఎన్నికల అధికారులతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. నూతన ఓటర్ల నమోదు, ఓటర్ల జాబితాలో లింగ నిష్పత్తి, జనాభా ఓటర్ల నిష్పత్తి తదితర అంశాలపై సర్ఫరాజ్ అహ్మద్ జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ అమోయ్ కుమార్ మాట్లాడుతూ.. అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని ఓటర్లందరూ ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రజల్లోకి ఎన్నికల కమిషన్ సందేశం, ఓటరు ప్రాముఖ్యతపై విస్తృత ప్రచారం చేయాలని అధికారులకు సూచించారు. పట్టణ ప్రాంతాల్లో సామాజిక మాధ్యామాల్లో, గ్రామీణ ప్రాంతాల్లో స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ప్రచారం నిర్వహించాలని చెప్పారు.

**ప్రత్యేక ఎలక్టోరల్ క్లబ్‌లు ఏర్పాటు**

జిల్లాలో ఉన్న విద్యా సంస్థల్లో ప్రత్యేక ఎలక్టోరల్ క్లబ్‌లు ఏర్పాటు చేయాలని, ఓటరు ప్రాముఖ్యతపై ప్రచారం కల్పించాలని, 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించి, ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. 2వ విడత ఓటరు జాబితా సవరణలో భాగంగా డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదల కంటే ముందే రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలని, రెండో ఓటరు సవరణ షెడ్యూల్‌పై సమాచారం అందించాలని, ఆగస్టు 21న విడుదల చేస్తామని, సెప్టెంబర్ 19వ తేదీలోపు అభ్యంతరాలు, నూతన ఓటరు నమోదు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. ఈసమావేశంలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, ఎన్నికల సూపరింటెండెంట్లు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**19న '5కే రన్'**

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో ఈనెల 19వ తేదీన ఉదయం ఓటరు ప్రాముఖ్యతను వివరిస్తూ 'ఐ ఓట్ ఫర్ ష్యూర్' అనే నినాదం ప్రచారం కల్పిస్తూ '5 కే రన్' నిర్వహించాలని, దీని కోసం ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ అన్నారు. సమీప ప్రాంతాల యువత ఈరన్ లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# రక్షక బృందాలు నేరాలు జరగకుండా కాపలా ఉండాలి

**-వేములవాడ డీఎస్పీ నాగేంద్ర చారి**

**-మర్రిమడ్ల, హుస్సేన్ పల్లి గ్రామస్తులకు అవగాహన**



రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 17:(నేటనిజం ప్రతినిధి): రక్షక బృందాలు నేరాలు జరగకుండా కాపలా ఉండాలని వేములవాడ డీఎస్పీ నాగేంద్ర చారీ సూచించారు. కొనరావుపేట మండలం మర్రిమడ్ల, అహ్మద్ హుస్సేన్‌పల్లి గ్రామాలలో బుధవారం రాత్రి వేములవాడ డీఎస్పీ నాగేంద్ర చారీ ఆధ్వర్యంలో ఆస్తి నేరాలు జరగకుండా గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామంలోని స్థానిక యువకులతో గ్రామ రక్షకుల బృందాలను ఏర్పాటు చేశారు. ఒక్కో గ్రూపులో 4 మంది చొప్పున ఎంపిక చేసి, 4 బృందాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రక్షక దళ బృంద సభ్యులకు నేరాలు కరగకుండా కార్య నిర్వహణ బాధ్యతలను అప్పగించారు. రక్షక బృందం సభ్యులు చేయాల్సిన, చేయకూడని పనుల మార్గనిర్దేశం చేశారు. బృందాల మెరుగైన పనికి గ్రామస్తులందరి సహకారం ఉండాలని సూచించారు. ప్రతి బృందం రాత్రి సమయంలో 1.30 గంటల పాటు గ్రామానికి కాపలాగా ఉండాలని సూచించారు. పోలీస్ పెట్రోలింగ్ బృందాలు తరచుగా సందర్శించి, గ్రామ రక్షక బృందాల పనితీరును పర్యవేక్షిస్తాయని తెలిపారు. ఈ సమావేశంలో వేములవాడ సిఐ కరుణాకర్, రూరల్ ఎస్సై మారుతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన వంగడాల కోసం యువ శాస్త్రవేత్తలు కృషి చేయాలి.. వినోద్ కుమార్



హైదరాబాద్, ఆగష్టు 17:తెలంగాణ వాతావరణ పరిస్థితులకను గుణమైన నూతన వంగడాల రూపకల్పనకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని యువ శాస్త్రవేత్తలు కృషి చేయాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బి.వినోద్ కుమార్ అన్నారు. రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాలలో గురువారం నిర్వహించిన తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. సాగునీటి వసతి పెరగడంతో రాష్ట్రంలో వరి పంట విస్తీర్ణం గణనీయంగా పెరిగిందని, అలాగే పప్పు దినుసులు, నూనగింజల వంటి పంటల సాగు విస్తీర్ణం కూడా పెంచడానికి శాస్త్రవేత్తలు తగిన సూచనలు చేయాలన్నారు.

తెలంగాణ రాష్ట్ర సాధన మలిదశ ఉద్యమంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది చాలా చురుకైన క్రియాశీలకమైన పాత్ర వహించారని వినోద్ కుమార్ కొనియాడారు. విద్యార్థులు, అధ్యాపకులు, ఇతర ఉద్యోగుల ఆకాంక్షలకనుగుణంగా విశ్వవిద్యాలయం పాలన వ్యవహారాలు జరిగే విధంగా తన వంతు కృషి చేస్తానన్నారు. తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసిన ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు లభించే విధంగా సహకరిస్తానన్నారు. ఇందుకు సంబంధించి ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర రావు తో పాటు వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డితోనూ చర్చిస్తానన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమ నేపథ్యం, రాష్ట్రం ఏర్పాటులో ఎదుర్కొన్న అనేక ఆటుపోట్లను ఈ సందర్భంగా వినోద్ కుమార్ వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సాగునీటి వసతి కల్పించడంతోపాటు, విద్యుత్ ఉత్పత్తి, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి కార్యక్రమాలపై అధికంగా నిధులు వెచ్చించామన్నారు.

ఫలితంగా భూగర్భ జలాల పెంపుతో పాటు వ్యవసాయ రంగం అభివృద్ధిలో దేశానికి తెలంగాణ రోల్ మోడల్ గా నిలిచిందన్నారు. నూతన వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధితో పాటు, నూతన వంగడాల రూపకల్పనలో వ్యవసాయ శాస్త్రవేత్తలు, ప్రైడ్ ఆఫ్ తెలంగాణాగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన తెలంగాణ అగ్రికల్చర్ సైంటిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు బి. విద్యాసాగర్ మాట్లాడుతూ.. కెరీర్ అడ్వాన్స్మెంట్ స్కీం పదోన్నతులు, ఏరియర్స్ విడుదల, టైం స్కేల్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ, పాలకమండలి నియామకం, హెల్త్ కార్డుల పంపిణీ, ఖాళీగా ఉన్న అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ, 2016 పి ఆర్ సి ఏరియర్స్ విడుదల వంటి తదితర అంశాలను వినోద్ కుమార్ దృష్టికి తీసుకొచ్చారు. అలాగే విశ్వవిద్యాలయంలో ఖాళీగా ఉన్న వ్యవసాయ ఉన్నతాధికారుల పోస్టులను శాశ్వత ప్రాతిపదికన నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, టిఎన్జీవో సంఘం హైదరాబాద్ శాఖ అధ్యక్షుడు ముజీబ్ తో పాటు పలువురు విద్యార్థులు ప్రసంగించారు. అలాగే వెటర్నరీ, ఉద్యాన విశ్వవిద్యాలయాల బోధన, బోధనేతర సిబ్బంది కూడా వారి వారి సమస్యలపై వినోద్ కుమార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బోధన, బోధనేతర ఉద్యోగ సంఘాల నాయకులు డాక్టర్ రజిని కాంత్, శ్రీనివాస్ యాదవ్, అమృత రెడ్డి, డాక్టర్ చీనా నాయక్, డాక్టర్ సాయికుమార్, డాక్టర్ సంపత్ తో పాటు పెద్ద సంఖ్యలో ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## నేను తప్పక ఓటు వేస్తాను అనే నినాదంతో 5 ఐ రన్ - జిల్లా కలెక్టర్ రాజర్షి షా

మెదక్, ఆగష్టు 17:(నేటినిజం ప్రతినిధి):గురువారం వీడియో కాన్ఫిరెన్స్ సమావేశమందిరంలో ఎన్నికల అధికారులతో 5 కే రన్ విజయవంతం చేయడానికి సమీక్ష నిర్వహించారు . రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాలమేరకు ఈ నెల 19 న ఉదయం 6 గంటలకు జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని నమోదు చేయించే టందుకు, ఓటింగ్ శాతం పెంచడానికి , ఈ 5 ఐ రన్ ( పరుగు ) ఏర్పాటు చేసిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. మెడికల్ క్యాంపును ఏర్పాటు చేయాలనీ వైద్యాధికారి ని ఆదేశించారు. మెదక్ ఆర్ డి ఓ మెదక్ నియోజకవర్గనికి నోడల్ అధికారిగా , నర్సాపూర్ ఆర్ డి ఓ ,నర్స్ పూర్ నియోజక వర్గానికి నోడల్ అధికా రిగా వ్యవహరిస్తారని తెలిపారు . జిల్లా అదనపు కలెక్టర్లు పర్యవేక్షిం చాలని తెలియచేసారు . అన్ని శాఖల అధికారులు , సిబ్బంది , కళాశాలల ప్రిన్సిపాల్స్ , అధ్యాప కులు విద్యా ర్థులు పాల్గొనే విధంగా సంబంధిత ప్రిన్స్ పాల్ లను ,ఆఐజా లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. , వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొనే లా జిల్లా విద్యాశాఖాధికారిని ఆదే శించారు . యువ ఓటర్లు, వాకింగ్ అసోసియేట్ సభ్యులు, ప్రజలు ఈ 5 కే రన్ లో పాల్గొనాలని తెలియజేసారు.రాబోయే సాధారణ ఎన్నికలలో జిల్లా ఓటింగ్ శాతం పెరిగేలా అవగా హన సదస్సులు చేపట్టాలని ఎన్నికల అధికారులను ఆదేశించారు. 18 సంవత్సరలు నిండిన ప్రతి ఒక్కరిని నమోదు చేసేవిధంగా అన్ని స్థాయి ల లో స్వీప్ కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. ఈ నెల ఆగష్టు 21 న సీనియర్ సిటిజన్ల దినోత్సవము సందర్భముగా, జిల్లాలో ఓటర్ నమోదు అవగాహన సదస్సులను ఏర్పాటు చేయాలనీ ఆదేశించారు . నియోజక వర్గాలలో యువజన సంఘాలు , రాజకీయప్రతినిధులు , గ్రామా పెద్దల సమన్వయంతో 18 సంవత్సరలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటర్ నమోదు కార్యక్రమాఖ్లు చేపట్టాలని తెలిపారు. డి ఓ లు , స్వీప్ అధికారి రాజిరెడ్డి , పోలీస్ అధికారులు , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో ఘనంగా 'శ్రావణోత్సవ్"

**- శ్రీ అష్టలక్ష్మీ మాతకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు**

**-ఆకట్టుకున్న విద్యార్థుల ఆధ్యాత్మిక ప్రదర్శనలు**



కరీంనగర్, ఆగష్టు 17: (నేటినిజం ప్రతినిధి): ఆగస్ట్ 17: కరీంనగర్ పట్టణ పరిధిలోని కొత్తపల్లి అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ లో గురువారం "శ్రావణోత్సవ్ 'కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ అష్టలక్ష్మీ మాతకు పూజా కార్యక్రమాలను వేదమంత్రోచ్ఛారణల మధ్య నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా మాసమని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా? వి నరేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రావణ మాసం అంటే సకల శుభాలను, అష్టైశ్వర్యాలను, ఆయురారోగ్యాలను పొందేటువంటి మాసమని తెలిపారు. ఈ మాసంలో మహిళలు ఎన్నో రకాల పూజా కార్యక్రమాలను చేపడుతారని అన్నారు. ప్రత్యేకంగా పారాయణాలు, సామూహికంగా చేపట్టి లోకకళ్యాణార్థముకై పాటుపడతారని చెప్పారు. శ్రావణమాసంలో ప్రత్యేకంగా శ్రావణ పౌర్ణిమ, వరలక్ష్మీ వ్రతలను శుక్రవారం గొప్పగా జరుపుకుంటారని అన్నారు. ప్రతిఒక్కరు మాసాలకు, కాలాలకు అతీతంగా నిత్యపూజా కార్యక్రమాలను నిర్వహించాలని, భగవంతుని యొక్క కృపకు పాత్రులు కావాలని సూచించారు.

శ్రావణ మాసం ఆరంభం నాటి నుండే వివిధ పూజా కార్యక్రమాలను చేపట్టి మహిళలు, వారి తోటి వారికి అత్యంత వుణ్యమైనటువంటి వాయినాన్ని ఇచ్చిపుచ్చుకుంటాం న్నారు. పసుపుబొట్టు ఇచ్చి, వారికి సుఖసంతోషాలతో పాటు దాంపత్యం ఎల్లకాలం ఎలాంటి కష్టాలు లేకుండా ఉండాలని కోరుకుంటారన్నారు. మహిళలు రెండవ శుక్రవారం వారి గృహాలను అందంగా వివిధ రకాల ముగ్గులతో, పుష్పాలతో, మాలలతో, పూజా సామాగ్రితో అలంకరించి పండుగ వాతావరణం ఉట్టిపడేలా చేస్తారని చెప్పారు. ఈ వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించి నటువంటి శ్రావణ మాసం అత్యంత ప్రీతికర మాసం", "వచ్చిందోయ్ వచ్చిందోయ్ శ్రావణమాసం వచ్చిందోయ్" నాటికలు ఆలోచింపజేశాయి. విద్యార్థినులు ఆలపించిన "సంపదలిచ్చే ధనలక్ష్మి, వరాలిచ్చే వరలక్ష్మీ" పాట చూపరులను ఆకట్టుకున్నది. సుమారు 80 మంది విద్యార్థులు అమ్మవారి రూపాలలో విచ్చేసి, పాఠశాలలో ఆధ్యాత్మికతను వ్యాపింపజేశారు.

కైలాసంలో శంకరుడు బోధించినటువంటి శ్రావణ నియమాలను విద్యార్థులు పాటల రూపంలో తోటి స్నేహితులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# నేరెళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకూ ఎన్ క్వాస్ సర్టిఫికెట్




**-జిల్లాగా రాజన్న సిరిసిల్ల కు ప్రత్యేక గుర్తింపు**

**-జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యాధికారి హర్షం**

రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 17:(నేటినిజం ప్రతినిధి): రాజన్న సిరిసిల్లతంగళ్ళ పల్లి మండలం నేరెల్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు ఎన్ క్వాస్ సర్టిఫికెట్ వచ్చింది.నేషనల్ హెల్త్ సిస్టమ్ రిసోర్స్ సెంటర్ (ఎన్‌హెచ్‌ఎస్ఆర్సీ) నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలను చేరుకుంటే ఎన్ క్వాస్ సర్టిఫికెట్ వస్తుంది. దీనికి మూడేళ్ల వ్యాలిడిటీ ఉంటుంది. ఆసుపత్రి అభివృద్ధికి కేంద్రం నుంచి ప్రతి సంవత్సరం రూ.3 లక్షల రూపాయల చొప్పున 9 లక్షలు రానున్నాయి.తద్వారా మరింత మెరుగైనసేవలు అందనున్నాయి. ఇదివరకే కోనరావుపేట, తంగళ్ళపల్లి, బోయినిపల్లి, కోదురుపాక, పి ఎస్ నగర్ అర్బన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఇటీవలే ఎన్‌క్వాస్ సర్టిఫికెట్ వచ్చినాయి. నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్స్ (ఎన్‌క్వాస్) సర్టిఫికెట్ పొందిన ఆరవ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంనేరెళ్ల . ఆమేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కు గురువారం ధ్రువపత్రనీ అందింది. తక్కువ సమయంలోఎక్కువ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఎన్ క్వాస్ సర్టిఫికెట్ చేజిక్కించుకున్న జిల్లాగా రాజన్న సిరిసిల్ల కు ప్రత్యేక గుర్తింపు ను సొంతం చేసుకుంది.మంత్రి కేటీఆర్ మార్గదర్శనం వల్లే ఎన్ క్వాస్

నేరెళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నేషనల్ క్వాలిటీ అష్యూరెన్స్ స్టాండర్డ్స్(ఎన్‌క్వాస్) గుర్తింపు రావడంపై కలెక్టర్ అనురాగ్ జయంతి హర్షం వ్యక్తం చేశారు. జిల్లా ప్రజలకు పీహెచ్‌సీ స్థాయి నుంచే మెరుగైన వైద్యం అందుతోందని చెప్పడానికి కేంద్రం ఇచ్చిన ఈ గుర్తింపు ఒక నిదర్శనమన్నారు. ఇందుకు కృషి చేసిన వైద్య సిబ్బందికి అభినందనలు తెలిపారు. మంత్రి కే తారక రామారావు ప్రత్యేక చొరవతో జిల్లాలోని ప్రభుత్వ దవాఖానాల్లో మౌలిక వసతులు పెరిగాయన్నారు. విలువైన వైద్య పరికరాలు అందుబాటులోకి వచ్చాయని, ఓపీ, ఐపీ, సర్జికల్ ఇలా అన్ని విభాగాల్లో నాణ్యత పెరిగిందని అన్నారు. మంత్రి , కలెక్టర్ సంపూర్ణ సహకారం వల్లేమంత్రి కే టి ఆర్, జిల్లా కలెక్టర్ సహకారం వల్లే ఇప్పటి వరకూ జిల్లాలోని 6 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఎన్‌క్వాస్ సర్టిఫికేట్ వచ్చింది.

మిగిలిన ఆసుపత్రులకు ఎన్‌క్వాస్ సర్టిఫికేట్ వచ్చేలా కృషి చేస్తున్నాం. ఎన్‌క్వాస్ సర్టిఫికేట్ వచ్చిన ఆసుపత్రులకు మూడేండ్ల లోప్రభుత్వం నుంచి తొమ్మిది లక్షల రూపాయలు అదనంగా ఈ ఆసుపత్రులకు రానున్నాయి. తద్వారా పేద ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందే సౌలభ్యం కలగనుంది.

# వ్యాపారంలో మహిళల పాత్ర కీలకం

**-ఆర్గనైజేషన్ డెవలప్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ వి.రామకృష్ణన్**

హైదరాబాద్, ఆగష్టు 17:కంపెనీల్లో బోర్డు పాత్ర పాలించడమే తప్ప ఆదేశాలివ్వడం కాదని, కంపెనీ పాలనా వ్యవహారాల్లో మహిళలు చాలా కీలకంగా వ్యవహరిస్తున్నారని ఆర్గనైజేషన్ డెవలప్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ వి.రామకృష్ణన్ అన్నారు. గురువారం ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో టీ హబ్‌లో ఫ్యామిలీ బోర్డులలో మహిళల పాత్రపై ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు వి.రామకృష్ణన్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూకుటుంబం నిర్వహించే వ్యాపారాల్లో మహిళలు సైతం కీలక స్థానంలో ఉండి కంపెనీలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని, ప్రస్తుతం కొంత మేరకే ఉన్నా..మరింతగా పెరగాల్సిన అవసరం ఉన్నదన్నారు. ముఖ్యంగా ఒక కంపెనీ నిర్వహణలో జవాబుదారీతనం, చిత్తశుద్ధి, సమర్థత చాలా ముఖ్యమైన అంశాలని పేర్కొన్నారు. కుటుంబ పరిధిలో ఉండే కంపెనీలు చాలా ఉన్నాయని, వ్యాపారాల నిర్వహణలో నిర్ణయం తీసు కోవడంలో కుటుంబ సభ్యులు మూల స్తంభాలుగా ఉన్నారని, ఇందులో మహిళలు సైతం ఉన్నారని, దీని వల్ల పురోగతి, సమానత్వం, మెరుగైన పాలన దిశగా ఒక అడుగు ముందుకు పడుతుందన్నా రు. ఈ సమావేశంలో పాల్కివాలా ఫౌండేషన్ ట్రస్టీ కస్తూరి బాలాజీ, ఎఫ్ఎల్ఓ నేషనల్ ప్రెసిడెంట్ సుధా శివకుమార్, చైర్ పర్సన్ రితూ షాలతో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.

# ఎస్ ఎస్ ఏ కాంట్రాక్ట్ ఉద్యోగుల నిరసన



రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 17:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ మండల విద్యాధికారి కార్యాలయం వద్ద మండలంలోని సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులు గురువారం మూతికి నల్ల గుడ్డ కట్టుకొని నిరసన తెలియజేశారు. తమ సమస్యల సాధనకై బుధవారం హైదరాబాద్ లోని ఎస్పిడి కార్యాలయం వద్ద శాంతియుత ర్యాలిని పోలీసులు అడ్డుకోవడాన్ని ఖండిస్తూ భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు ఎం ఐ ఎస్ నవీన్, సల్మాన్ సిఆర్పిలు ఎల్లేష్, నగేష్, చైతన్య, సి సి ఓ ధనుంజయ్, మెసెంజర్ కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిటీలో హీరో సన్నీ డియోల్ హుల్ చల్



హైదరాబాద్, ఆగష్టు 17 : ప్రముఖ బాలీవుడ్ నటుడు హీరో సన్నీ డియోల్ నగరం లోని నెక్సస్ హైదరాబాద్ మాల్లో అభిమానులతో కలసి సందడి చేశాడు. తాను నటించించి గదర్ 2 ప్రమోషన్ లో భాగంగా నగరానికి వచ్చిన సందర్భంగా సన్నీ డియోల్ మాట్లాడుతూ హైదరాబాద్ అంటే తనకు చాలా ఇష్టమని, చాలా సార్లు ఇక్కడ షూటింగ్స్ కోసం నగరానికి వచ్చాను అని అన్నారు. గదర్ 2 సినిమా చూసి ఆదరించినందు ప్రేక్షకులకు ధన్యావాదాలు తెలిపాడు. సన్నీ డియోల్ డాన్స్, సినిమా డైలాగ్స్ తో అభిమానులను అలరించారు.

# స్ఫూర్తిదాయకమైన వీడియో 'జయ హే'

హైదరాబాద్, ఆగష్టు 17:భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాలు, పెట్రోలియం, సహజ వాయువు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి వివిధ క్రీడా విభాగాలలో భారతదేశానికి కీర్తిని తెచ్చిపెట్టిన క్రీడాకారులతో కూడిన భారత జాతీయ గీతం 'జయ హే'ను విడుదల చేశారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ దీనికి మద్దతుగా నిలిచింది. 'నేషన్ ఫస్ట్ అండ్ ఫస్ట్ ఆల్వేస్' అనే సూత్రాన్ని ప్రతిఒక్కరూ ప్రతిరోజూ ఆచరించే యుగంలోకి మన దేశం ప్రవేశించడాన్ని సూచించే సృజనాత్మక వ్యక్తీకరణ 'జయ హే!' పేరుతో స్ఫూర్తిదాయకమైన మ్యూజిక్ వీడియోను కూడా కేంద్ర మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హర్దీప్ సింగ్ పూరి మాట్లాడుతూ భారతదేశంలో క్రీడలు ఒక భావోద్వేగం అన్నారు. భారతదేశ క్రీడా ప్రతిభను పెంపొందించడం అంటే.. దేశాన్ని ప్రపంచ వేదికపై ముందుకు తీసుకెళ్లడమేనన్నారు. క్రీడారంగంలో గెలుపు ఓటము కాదు, క్రీడాస్ఫూర్తి దేశానికి ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. ఇండియన్ ఆయిల్ ప్రారంభించిన క్రీడా గీతం క్రీడల పట్ల దేశం అభిరుచిని తిరిగి ఉత్తేజపరిచిందన్నారు. పారా-అథ్లెటిక్స్‌తో సహా అనేక రకాల క్రీడలకు ఇండియన్ ఆయిల్ అందించిన మద్దతు ప్రశంసనీయమన్నారు. 'నేషన్ ఫస్ట్, ఆల్వేస్ ఫస్ట్'ని ఉంచడానికి అనుగుణంగా ఉందన్నారు. జాతీయ గీతాలాపన, ఇండియన్ ఆయిల్ స్పోర్ట్స్ థీమ్ సాంగ్‌ను ఆవిష్కరించిన సందర్భంగా ఇండియన్ ఆయిల్ చైర్మన్ శ్రీకాంత్ మాధవ్ వైద్య మాట్లాడుతూ ఈ రోజు గౌరవనీయులైన భారత ప్రధాని మహిళా సాధికారత, పారా అథ్లెట్ల శిక్షణ, ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు కాబట్టి, దేశ క్రీడా రంగానికి ఇండియన్ ఆయిల్ అందించిన విశేషమైన సహకారాన్ని హైలైట్ చేయడానికి నేను సంతోషిస్తున్నానన్నారు. క్రీడలలో చేరిక వైవిధ్యాన్ని పెంపొందించడంలో ఇండియన్ ఆయిల్ కీలక పాత్ర పోషించిందన్నారు. మహిళల క్రీడలను ప్రోత్సహించడంలో వారి అచంచలమైన అంకితభావాన్ని నొక్కిచెబుతూ మార్గదర్శక కార్పొరేట్ మహిళల హాకీ టీమ్‌ను ఏర్పాటు చేయడం గుర్తించదగినదన్నారు. 'రోడ్ టు పారాలింపిక్స్ 2024' చొరవ ద్వారా పారా-అథ్లెట్ల కోసం ఇండియన్ ఆయిల్ ఇటీవలి మద్దతు నిజంగా అభినందనీయం అన్నారు. ప్రతి భారతీయం క్రీడాకారుడిని ప్రదర్శించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఉదాహరణలలో చెస్ గ్రాండ్ మాస్టర్ ఆర్ ప్రగ్నానంద, మాజీ ఒలింపియన్ పుల్లెల గోపీచంద్ వంటి అనేక ఇతర వ్యక్తులు ఉన్నారన్నారు.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.
'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com